Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 219 Issue No : 219 | మంగళవారం Tuesday | జూన్ 16, 2026 16 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం



» స్వాగతిస్తూ ఎక్స్ వేదికగా మోడీ ప్రకటన

న్యూఢిల్లీ : అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్వాగతించారు. ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ అంగీకారానికి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో దేశాల్లో ప్రాణనష్టం వాటిల్లింది.

వివరాలు 2లో..

# అహో వీరబ్రహ్మా.. ఏమిటీ ఖర్మ!







## ఆచలానంద ఆశ్రమంలో జరిగిందేమిటీ..

- చిన్నారి సాత్విక్ చావు ప్రమాదమా...లేక
- ప్రమాదంగా చిత్రీకరణ చేసారా..
- ఆ పసివాడి ప్రాణం పోయిందా తీశారా..
- ఆ తల్లిదండ్రుల కడుపు కోతకు కారకులెవరు...
- ధర్మం కోసమే పనిచేసే వారు ఆదర్శానికి పాల్పడ్డారా..
- విరజానంద స్వామి నిజమైన విశ్వాసం కలిగి ఉన్నాడా
- నందిని మాత నిజమే చెబుతుందా..
- పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారా..
- అమ్మగారి ఆ దుస్తులతో ఆ అబ్బాయికి పనేమిటి..
- ఆ సమయంలో ఆ గదిలోకి అలా ఎలా వెళ్ళాడు..
- ఆశ్రమంలో పద్ధతులు అంతగా ఉండవా..
- పచ్చ నోట్లతో పాపాలను పక్కాగా చేరిపి వేశారా..
- ఓ విరజానంద ఏమిటీ వింత..
- ఏది నిజం ఏది అబద్ధం..?

(రామమోహన్ రెడ్డి) :

ఆశ్రమం అనేది ఆధ్యాత్మిక సాధన, యోగం, జ్ఞాన సముపార్జన లేదా సేవా కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన పవిత్రమైన, ఏకాంత ప్రదేశం. ఇది గురువుల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో జీవించడానికి మరియు మానసిక ప్రశాంతతను పొందడానికి ఉపయోగపడుతుంది. సంస్కృతంలో 'శ్రమ' అంటే కష్టపడి పని చేయడం లేదా సాధన చేయడం. ఆశ్రమం అంటే ఆ సాధన వల్ల కలిగే శారీరక, మానసిక భారం నుండి విముక్తిని, ఉపశమనాన్ని పొందే ప్రదేశం.ఇక్కడ నివసించేవారు (సాధకులు) భౌతిక బంధాలకు, లౌకిక విషయాలకు దూరంగా ఉంటూ, భగవద్గీత, యోగం, ధ్యానం వంటి వాటిని అభ్యసిస్తారు.



సమానత్వ భావనను అలవర్చుకుంటారు.హిందూ సనాతన ధర్మంలో మానవ జీవితాన్ని నాలుగు ఆశ్రమాలుగా (దశలుగా) విభజించారు. :బ్రహ్మచార్యం (విద్యార్థి దశ)గృహస్థం (వివాహ జీవితం)వానప్రస్థం (సన్యాస జీవితానికి సన్నాహం)సన్యాసం (పూర్తిగా భగవంతుడికి అంకితం కావడం. బ్రహ్మచర్యం అనేది శారీరక, మానసిక వాంఛలను ముఖ్యంగా లైంగిక ఆసక్తులను నియంత్రిస్తూ, మనస్సును పవిత్రంగా ఉంచుకునే ఒక క్రమశిక్షణతో కూడిన జీవన విధానం. 'బ్రహ్మన్' అంటే అనంతమైన దైవతత్వం, 'చర్య' అంటే ఆచరణా మార్గం. గృహస్థాశ్రమం అంటే "ఇల్లు, కుటుంబంలో ఉంటూ ఆ ధర్మాలను నిర్వర్తించడం".






2 లో

## ఫిలిప్పీన్స్‌లో మరోసారి భూకంపం

రిక్టర్‌స్కేల్‌పై 6.2 తీవ్రత



మనీలా : ఫిలిప్పీన్స్‌లో కేవలం వారం రోజుల వ్యవధిలోనే మరో సారి భూకంపం సంభవిం చింది. సోమవారం దక్షిణ ఫిలిప్పీన్స్ తీరానికి సమీపంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంప తీవ్రత 6.2గా నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) వెల్లడించింది. ఇదే ప్రాంతంలో వారం రోజుల క్రితం మిండనావా దీవులకు సమీపంలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవించడం వల్ల 65 మంది మృతి చెందారు.

- మిగతా 2లో..

# భారత్ దూసుకెళ్తున్న ఆర్థిక శక్తి


**ఆర్టీఐహెచ్‌లో ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు వెంచర్ క్యాపిటల్ పెట్టుబడులు**

- ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీకి ఏపీ అనుకూలం
- సింగపూర్ పర్యటనలో వెంచర్ క్యాపిటలిస్టులతో సీఎం చంద్రబాబు సమావేశం
- భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతోనూ ముఖ్యమంత్రి భేటీ

సింగపూర్ : సంస్కరణలతో భారత్ దూసుకుపోతున్న ఆర్థిక శక్తిగా మారిందని, ఇందులో ఆంధ్రప్రదేశ్ కీలక చోదక శక్తిగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. చైనా లాంటి దేశాలు ఆర్థిక వృద్ధికి దశాబ్దాల కాలం పట్టిందని.. భారత్‌కు అంత సమయం అవసరం లేదని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆధునిక ఆలోచనలు, సంస్కరణలతో భారత్‌ను అద్భుతమైన వేగంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలిరోజు సోమవారం వెంచర్ క్యాపిటలిస్టులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మెడికల్ టెక్నాలజీ సహా ఆధునిక పరికరాల తయారీలో భారత్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉందన్నారు. వివిధ రకాల ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఇప్పుడు భారత్ నుంచి ఎగుమతి అవుతున్నాయని అన్నారు.

2





## నెతన్యాహు చాలా కఠినమైన వ్యక్తి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో దాదాపు మూడు నెలలుగా ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణలకు ముగింపు పలకడానికి ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే ఈ ఒప్పందానికి అత్యంత సన్నిహితుడైన ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అభ్యంతరం తెలిపారన్నారు. ఈ సందర్భంగా అతన్ని(నెతన్యాహు) చాలా కఠినమైన వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు.కాగా, ట్రంప్ న్యూయార్క్ టైమ్స్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇజ్రాయిల్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఎట్టకేలకు ఇరాన్‌తో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కుదర్చుకోవడానికి అమెరికా చేసిన ప్రయత్నానికి, మిత్ర దేశం ఇజ్రా యిల్ తన మద్దతు ప్రకటించాలి.

- మిగతా 2లో..

## మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు
- ఐఆర్‌ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన
- ఎన్‌ఓసీ ఇస్తే చాలన్న సీఎం
- బీజేపీ, బీఆర్‌ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు
- హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపణ



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి. కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన ఐఆర్‌ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుం టున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని, అంతా మేమే భరిస్తాం, కేవలం ఎన్‌ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం.

2



## ఒకే ఇంట్లో ముగ్గురు ఆత్మహత్య

సంగం (నెల్లూరు) : సంగం మండలం దువ్వూరు గ్రామంలో సోమవారం విషాదం నెలకొంది. ఒకే ఇంట్లో రిటైర్డ్ టీచర్ మధు కుటుంబం ముగ్గురు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులు చీరాల మధు (65) రిటైర్డ్ టీచర్, భార్య రత్నావళి (50), కుమారుడు సాయి సుకృత్ (26) లుగా గుర్తించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యలకు గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు.

## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం..

**ఢిల్లీలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు**

- తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యమెందుకని ప్రశ్న
- రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచిందన్న పవన్ కల్యాణ్
- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం జనసేన పనిచేస్తుందన్న పవన్

2 లో..



ఢిల్లీ : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమ అమరవీరులను సముచితంగా గుర్తించి గౌరవించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ ఉద్యమంలో సుమారు 1,200 మంది ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## డిజిటల్ గవర్నెన్స్‌లోనూ గూగుల్ భాగస్వామ్యం

- వివిధ రంగాల్లో గూగుల్‌తో కలిసి పని చేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- ఏపీలో లాజిస్టిక్స్ పార్కులు... సప్లై చైన్ సిటీ నిర్మాణానికి విస్తృత అవకాశాలు
- యూఎన్ హాబిటాట్ సెంటరాఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు ఆహ్వానం
- సింగపూర్‌లో వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు




సింగపూర్: వివిధ రంగాల్లో సంయుక్తంగా పనిచేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ నిర్ణయించాయి.

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం గూగుల్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావేశమయ్యారు. ఈ మేరకు జరిగిన చర్చల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనే అభిప్రాయానికి ఇరువురు వచ్చారు. అలాగే డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్ భాగస్వామి కావాలని కరణ్ బజ్వాను ముఖ్యమంత్రి కోరారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి



# సంపాదకీయం

## నేలవిడిచి సాము చేస్తున్న ప్రాంతీయ పార్టీలు !

కాంగ్రెస్ నుంచి విడివడి ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు అన్నీ మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని, అప్పడే బిజెపి వ్యతిరేక పోరాటం బలోపేతం అవుతుందని శివసేన ఎంపి సంజయ్ రౌత్ ఈ మధ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎందుకు అన్నారో కానీ, బిజెపిని దెబ్బతీయాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో అలా అని వుంటారు. రెండు పార్టీల వ్యవస్థ ఉండివుంటే ఇలాంటిదే జరుగుతుంది. ఇష్టమున్న పార్టీలు ఆ రెండు పార్టీల్లో చేరుతాయి. అది బిజెపి లేదా కాంగ్రెస్ కావచ్చు. కానీ భారత ప్రజాస్వామ్యంలో ప్రాంతాయ పార్టీల పాత్రను తక్కువగా అంచనావేయలేం. ఒకప్పడు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యంగా, నిరంకుశంగా చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు పుట్టుకురావడం చూశాం. కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడి, దేశంలో కమ్యూనిజం అంతం కావడంతో ఇప్పడు జాతీయ రాజకీయాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టలు తమ ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ నిరంకుశ పాలనపై ఎన్టీఆర్ తిరుగుబాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి ఇప్పటికీ బలంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులో ద్రవిడ పార్టీలపై యుద్ధం ప్రకటించిన టివికె పార్టీ ఏకంగా అధికారంలోకి వచ్చింది. ఇలా చెప్పకుంటూ పోతే అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పడు మనుగడ సాగిస్తున్నాయి. ఆయా పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అయితే జరిగేది కాంగ్రెస్ బలోపేతం మాత్రమే. కాంగ్రెస్ దేశంలో కుటుంబ పాలన సాగిస్తున్న పార్టీ. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకల పెత్తనం తప్ప ఇతరులకు అఇకారం ఉండదు. పేరుకే ఖర్గే జాతీయ పార్టీ అధ్యక్షుడు. ఆయన మాట కూడా చెట్టుబాటు కాదు. అలాంటి పార్టీలో ప్రాంతీయ పార్టీల విలీనం కావాలన్న ఆలోచన సరికాదు. దీంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదు. అందువల్ల సంజయ్ రౌత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం లేదు. ఇకపోతే కాంగ్రెస్ ముక్త భారత్ పిలుపునిచ్చిన మోడీ కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేక పోయారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూడా బిజెపి ఏమీ చేయలేకపోతున్నది. దేశంలో ప్రజల ఆదరణ ఉన్నంత వరకు ఏ పార్టీ అయినా ఉంటుంది. బెంగాల్‌ను తీసుకుంటే ప్రాంతీయ పార్టీగా తృణమూల్ విఫలం అయ్యింది. ఒక ఆడబిడ్డ చేతిలో దేశ భద్రతకు భంగం ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిరోజులకే చిన్నాభిన్నం అవుతోంది. ఇది స్వయంకృతంగా చూడాలి. అంతమాత్రాన కాంగ్రెస్‌లో విలీనం అయితే, భ్రష్టత్వం కాంగ్రెస్‌కు కూడా అంటుకుంటుంది. ఇకపోతే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు బలమైన వాణిని వినిపించడం లేదు. అందుకే ఎన్‌డిఎ వైఫల్యాలపై గట్టిగా పోరాడ లేకపోతున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు రాజకీయాలు నడుపుతున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచన చేయడం లేదు. దళితుల గురించి అన్ని పార్టీలు గొప్పలు చెబుతున్నా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ పూర్తికాలం ముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. బెంగాల్లో గతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ పరిపాలించినా అవకాశం దళితులకు దక్కలేదు. తమిళనాడులో డీఎంకే అధికారం కోల్పోయినప్పటికీ మరో ప్రాంతీయ పార్టీ అధికారం చేపట్టింది. కేరళలో అధికారం కోల్పోయాక ఇప్పడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు క్రమంగా కనుమరుగయ్యే స్థితి కనబడు తున్నది. బిహార్‌లో ఆర్జేడీది అదే పరిస్థితి. ఒడిశాలో కూడా నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ అదే బాటలో ఉంది. ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో బలంగా లేకపోవడం స్వార్థ చింతనతో పాలన చేయడం, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోక పోవడం వంటి కారణాలతో కనుమరుగు అవుతున్నాయి. ఉమ్మడి ఎపిలో, ఇప్పడు విభజిత ఎపిలోతెలుగుదేశం పార్టీ ఇంకా గట్టిగా నిలబడి ఉందంటే అందుకు ప్రజల మద్దతు కారణమని చెప్పాలి. వైఎస్ జగన్ ప్రాంతీయ పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే ఆయన దానిని నిలబెట్టుకోలేక పోయారు. టిడిపి, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఫక్తు కుటుంబ పార్టీలుగా మారాయి. అలాగే తెలంగాణలో బిఆర్ఎస్ కూడా కేవలం కుటుంబ పార్టీగా మారింది. ఇలాంటి పార్టీలను ప్రజలు దీర్ఘకాలం నమ్మరని గుర్తించాలి. ఈ స్థితిలో ప్రాంతీయపార్టీలు మారాలి. సమాజంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలి. ప్రజల ఎజెండాను తమ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం ఉండాలి. ఆయా రాష్ట్రాల్లో పాలనలో భిన్నత్వం కనిపించాలి. అభివృద్ధిని ఆలంబనగా చేసుకుని ముందుకు సగాలి. లేకుంటే ఆయా పార్టీలను ప్రజలు విసిరి అవత పారేస్తారు. బెంగాల్లో అదే జరిగింది. దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలకు భిన్నంగా పాలన సాగించాలి. ఆయా రాష్ట్రాలను అభివృద్ధిలో ముందు వరసలో నిలబెట్టాలి. జాతీయ పార్టీలకన్నా ప్రాంతీయ పార్టీలే నయమని నిరూపించాలి. ఈ ప్రయత్నంలో తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. దళితులు,గిరిజనలు, బిసిలను రాజకీయంగా ఎంచుకుని వారిని ముందుకు నడిపించారు. ఓ రకంగా ఆయన విప్లవం సాధించారనే చెప్పాలి. అలాగే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పోకుండా అభివృద్ధి రాజకీయాలను చేస్తే ప్రజలు తప్పకుండా ప్రాంతీచయ పార్టీలను ఆదరిస్తూనే ఉంటారు. ఎందుకంటే కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ ఉండదు. జాతీయ పార్టీ కనుక ఢిల్లీ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ ముందున్నది. చీమచిటుక్కుమన్నా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు చెప్పాల్సిందే. స్వతంత్ర నిర్ణయాలకు అక్కడ ఆస్కారం ఉండదు. ప్రాంతీయ పార్టీలు జాతీయ ప్రత్యామ్నాయంగా మారితేనే కాంగ్రెస్ , బిజెపిలకు కొంత చెక్ పడుతుంది.

## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా, ఇరాన్ అంగీకారం కుదుర్చుకోవడం స్వాగతించే విషయం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన అంశాల పైనా సానుకూల చర్చలు జరుగుతాయని విశ్వసిస్తున్నాం అని మోదీ రాసుకొచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది. దీనిపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న ఇరుదేశాలు సంతకాలు చేయనున్నాయి. హార్మూజ్‌లో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఈ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ చమురుపై ఆంక్షలు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

## నెతన్యాహు చాలా కఠినమైన వ్యక్తి

కృతజ్ఞతలు తెలపాలి' అని ఆయన అన్నారు.ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరిందని ప్రకటించే ముందు తాను ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాతో 28 నిమిషాలపాటు ఫోన్‌లో సంభాషించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. తాను నెతనాహ్యుతో జరిపిన సంభాషణలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్ని గురించి ప్రస్తావించినట్లు ట్రంప్ చెప్పారు. 'ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదర్చినందుకు నెతన్యాహు మాకు చాలా కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే ఒకవేళ ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండి ఉంటే, ఇజ్రాయెల్ రెండు గంటల పాటు కూడా మనుగడలో ఉండేది కాదు' అని ట్రంప్ న్యూయార్క్ టైమ్స్‌తో అన్నారు.ఆదివారం నాడు ఇరాన్‌తో ఒప్పందాన్ని అమెరికా ప్రకటించడానికి కొన్ని గంటల ముందు ఇజ్రాయిల్ బీరూట్‌పై దాడి చేసింది. దీనిపై ట్రంప్ స్పందించారు. నెతన్యాహుకు అసలు విచక్షణే లేదని ట్రంప్ విమర్శించారు. "బిబి ఆ దారుణమైన దాడి ఎందుకు చేయాల్సి వచ్చింది? నాకు చాలా కోపం వచ్చింది. ఆ విషయాన్ని నేను అతని (నెతన్యాహు)కి చెప్పాను. అతనికి ఏమాత్రం విచక్షణ లేదు. దీనివల్ల పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ఒప్పందంపై సంతకం చేయడం కొన్ని గంటల పాటు వాయిదా పడింది అని ట్రంప్ 'ఆక్సియోస్' మీడియాతో అన్నారు. ఆ తర్వాత మళ్లీ సవరించుకుని.. నెతన్యాహుపై నేను చూపింది కోపం అని చెప్పను. కానీ అతను నిరంతరం లెబనాన్‌తో గొడవ పడడం నన్ను కొంచెం కలవరపెట్టింది అని న్యూయార్క్ పోస్ట్ పాడ్ ఫోర్స్ వన్‌తో ట్రంప్ అన్నారు.

# అహో వీరబ్రహ్మా..ఏమిటీ ఖర్మ..!

ఇది హిందూ ఆశ్రమ వ్యవస్థలో వ్యక్తి జీవితంలోని రెండవ దశ. ఇది బ్రహ్మచర్యం తరువాతి దశ. ఇంటిని నిర్వహించడం, కుటుంబాన్ని పోషించడం, పిల్లలను చదివించడం, కుటుంబ, ధార్మిక సామాజిక జీవితాన్ని గడపడం వంటి విధులతో వైవాహిక జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. హిందూమతం లోని ప్రాచీన, మధ్యయుగ గ్రంథాలు గృహస్థ దశను సామాజిక శాస్త్ర సందర్భంలో అన్ని దశలలోకీ అత్యంత ముఖ్యమైనదిగా పరిగణిస్తాయి. ఈ దశలో మానవులు ధర్మబద్ధమైన జీవితాన్ని కొనసాగించడమే కాకుండా, మానవజాతిని కొనసాగించే సంతానాన్ని, జీవితంలోని ఇతర దశలలో ఉన్న ప్రజల కోసం ఆహారాన్ని, సంపదనూ ఉత్పత్తి చేస్తారు.భారతీయ తత్వశాస్త్రంలో గృహస్థ దశ, మానవుని జీవితంలో అత్యంత తీవ్రమైన శారీరక, లైంగిక, భావోద్వేగ, వృత్తిపరమైన, సామాజిక, భౌతిక అనుబంధాలున్న దశగా పరిగణించబడుతుంది

వానప్రస్థం అంటే "అడవికి ప్రయాణం" అని అర్థం. ఇది హిందూమతం లోని ఆశ్రమ వ్యవస్థలో మూడవ దశ. ఇది మానవ జీవితంలోని నాలుగు దశల్లో మూడవది. వానప్రస్థం అనేది వైదిక ఆశ్రమ వ్యవస్థలో భాగం. వ్యక్తి ఇంటి బాధ్యతలను తరువాతి తరానికి అప్పగించి, సలహాదారు పాత్రను స్వీకరించి, క్రమంగా ఐహిక బంధాల నుండి వైదొలిగడంతో ప్రారంభమవుతుంది. ఈ దశ సాధారణంగా గృహస్థాశ్రమాన్ని అనుసరిస్తుంది. కానీ బ్రహ్మచర్య దశ నుండి గృహస్థ దశను తప్పించి నేరుగా వానప్రస్థాన్ని స్వీకరించవచ్చు. ఇది సన్యాసాశ్రమానికి, ఆధ్యాత్మిక సాధనలకూ నాందిగా ఉంటుంది. వానప్రస్థ దశ అనేది అర్థ, కామాలకు అనగా సంపద, భద్రత, ఆనందం, లైంగిక కోరికలకు ప్రాధాన్యత ఉండే గృహస్థ జీవితం నుండి మోక్షానికి అనగా ఆధ్యాత్మిక విముక్తికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే దశగా పరిగణిస్తారు. సన్యాసాశ్రమం హిందూ వ్యవస్థలో జీవిత దశల్లో నాలుగవది. జీవితపు చివరి సంవత్సరాలలో పురుషులు, స్త్రీలు సన్యాస జీవితం గడుపుతారు. అయితే బ్రహ్మచారులు గృహస్థ, వానప్రస్థ దశలను గడపకుండా ప్రాపంచిక, భౌతిక సుఖాలను త్యజించి, ఆధ్యాత్మిక సాధనల కోసం తమ జీవితాలను అంకితం చేసేందుకు నేరుగా సన్యాసాశ్రమం స్వీకరించే అవకాశం ఉంది. సన్యాసం అనేది భౌతిక కోరికలను త్యజించి జీవించే దశ. భౌతిక జీవితం పట్ల నిరాసక్తత నిర్లిప్తతతో కూడుకుని ఉంటుంది. జీవితాన్ని శాంతియుతమైన, ఆధ్యాత్మిక సాధనలలో గడపాలనే ఉద్దేశంతో ఉంటుంది.సన్యాసంలో ఉన్న వ్యక్తిని హిందూమతంలో సన్యాసి లేదా సన్యాసిని అని పిలుస్తారు. ఇది అనేక విధాలుగా జైన సన్యాసం సాధు, సాధ్వి సంప్రదాయాలకు, బౌద్ధమతంలోని భిక్కులు, భిక్షుణులకు సమాంతరంగా ఉంటుంది.సన్యాసంలో న్యాస అంటే శుద్ధి, సన్యాసము అంటే "అంతటా శుద్ధి" అని అర్థం.సన్యాసానికి సాహిత్య అనువాదం అంటే "ప్రతిదీ, అన్నింటినీ అణిచివేయడం" అని అర్థం.ఇది హైన్దవ సమాజంలో మనిషి ఎంచుకునే మార్గాన్ని బట్టి ఉండవలసినవి మహర్షులు ఆచరణలో చూపినవి.మరి ఇక్కడ మనము చెప్పబోయే అంశాలలో విభిన్న పాత్రలు ఉన్నాయి.ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందయ్య అంటే అందుకు గల కారణాలు లేక పోలేదు.

అచలానంద ఆశ్రమము శాఖను కడప జిల్లా, బ్రహ్మంగారి మఠం మండలము, తోట్లపల్లె గ్రామములో 2010 జూన్ 2వ తేదిన శంఖుస్థాపన చేసి, సుమారు 25 అడుగుల ఎత్తైన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి విగ్రహమును నిర్మించి 5-5-2011రోజున ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ యోగి అచలానందస్వాములవారిచే ఆవిష్కరించడం జరిగింది. ఈ తోట్లపల్లెలో నెలకొన్న అచలానంద ఆశ్రమములో నిర్విరామముగా, నిరంతరము నిత్యన్నదానము జరుగుతుండటం ఒక ప్రత్యేకత.దీనితో పాటు కొంతమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ ఉంది ఈ ఆశ్రమం. అయితే విద్య మాత్రం స్థానిక ఒక ప్రవేటు పాఠశాల లో అందిస్తూ మిగిలిన అన్ని వసతులను శ్రీ ఆచాలానంద ఆశ్రమం అందిస్తూ ఉన్నట్లు ఆశ్రమ నిర్వాహకులు శ్రీ విరాజనంద స్వామి తెలియజేస్తున్నారు. ఇది ఆశ్రమం,ఆ ఆశ్రమంలో జరుగుతున్న నిత్య కృత్యాలు.అయితే ఇందులో ఒక దుర్ఘటన జరగడం మూలాన ఇప్పుడు ఆచాలానంద ఆశ్రమం వార్తల్లో నిలుస్తోంది. ఆ ఆశ్రమం లో ఉంటూ గత మూడు సంవత్సరాలు గా విద్యను అభ్యసిస్తున్న సాత్విక్ అనే పదమూడు సంవత్సరాల ముక్కు పచ్చలారని పసిపిల్లవాడి ప్రాణం గాలిలో కలిసి పోయింది. అయితే అది ప్రమాదమా లేక ప్రమాదం గా చిత్రీకరణ చేసారన్న నిజ నిర్ధారణ ఇంకా పూర్తిగా జరగక పోవడం అనేక రకాల అనుమానాల కు తావు తీస్తోంది. ఎందుకయ్యా అంటే తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నది కొంతమంది ద్వారా బహిర్గతం అవుతున్న విషయాలు చూస్తే ఒళ్ళు గగుర్పాటు కు గురి చేసే పరిస్థితి దాపురిస్తోంది. ఒంగోలు ప్రధాన కేంద్రంగా ఉన్న శ్రీ ఆచాలానంద ఆశ్రమం కాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి నిష్ట వహించిన ప్రాంతానికి అతి దగ్గరలో బ్రహ్మంగారి భారీ విగ్రహం ఏర్పాటు నిత్యన్నదానం ఇలా అనేక ధార్మిక కార్యక్రమలు స్వామి మఠం కంటే ఓహో అనిపించెంత స్థాయికి చేరుకొబడ్డాయి.ఇందులో అన్నదానం అనేది ఎంతో గొప్పగా చేయడమనేది నిత్య సత్యం.ఇలా మొదలైన ఆశ్రమం అసలు వ్యవస్థాపకులు శివైక్యం చెందాకా స్వామి విరా జానంద అక్కడ అన్ని తానై చూసుకుంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజల లో గొప్ప పేరు ప్రఖ్యాతులు గడించారు. అయితే విరజానంద సన్యాసశ్రమము లో ఉన్నారు. ఈయన ఈ రాష్ట్రం నలుమూలల హిందూ ధార్మిక కార్యక్రమాలలో ఆర్ ఎస్ ఎస్ కార్యక్రమాల్లో బాగా చురుగ్గా పాల్గొంటూ ఉంటారు.ఇదంతా గొప్పగా ఉన్నా కొంత కాలంగా ఈ ఆశ్రమంలో కి నందిని అనే బ్రహ్మచర్యం లో ఉన్న మాతాజీ రంగ ప్రవేశం చేసింది. ఇక స్వామి మతాజీ లు అనేక ధార్మిక కార్యక్రమాలలో చాలా విరివిగా పాల్గొంటూ ఉన్నారు.అయితే ఇక్కడ ఆ మాతాజీ మీదే ఇప్పుడు ఆ పసికూన ఊపిరి పోయిన ఘటన పరిభ్రమనం చెందుతూ ఉంది ఆ పసివాడు స్నానాల గదిలో కరెంట్ షాక్ తో మరణించినట్లు చెప్పుకొస్తుండగా పిల్లవాడి తల్లిదండ్రులు మాతాజీ లో దుస్తులతో కూడిన వ్యాఖ్యలు వ్యక్తపరుస్తూ తమ పిల్లవాడిది మరణం యాధృచ్ఛికంగా జరిగింది కాదని ప్రమాదమని చిత్రీకరణ చేసారని వాపోతున్నారు.

కరెంట్ షాక్ తగిలితే ఆ షాక్ తగిలిన శరీర భాగాలు గాయం అవుతాయని కానీ తమ పిల్లవాడి శరీరమంతా కొట్టిన గాయాలు ఉన్నాయని ఇది ఆ ఆశ్రమంలో జరిగే కొన్ని అనైతిక కార్యక్రమాలు తమ పిల్లవాడు అనుకోకుండా చూడటం మూలాన ఆశ్రమ ప్రతిష్ట దెబ్బతింటుందన్న రీతిలో ఆ పాసిపాప ప్రాణం తీసినట్లు ఆరోపణలు చేస్తున్నారు. ఇందులో ఏది వాస్తవం ఏది అవాస్తవమని నిజ నిర్ధారణ చేయాల్సినది పోలీసు శాఖ దే అయినా ఆ శాఖ తీరు ప్రస్తుతం అంత ఆశించిన స్థాయిలో పని చేయడం లేదన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పరిస్థితి అందరికి విదితమే.

ఇక్కడ ప్రదానంగా చర్చించాల్సిన ఆలోచించాల్సి న విషయం ఏమిటంటే ఆశ్రమం ద్వారా విద్య కోసం విద్యార్థులకు విద్య అందించే ఆ విద్యా సంస్థ అనేక అక్రమాలకు నిలయం.విద్య అన్న ఒక్క విషయం పక్కన పెడితే అక్కడ అన్ని మిద్యలే అన్నది ఆ మండలంలోని ప్రతి కుటుంబానికి తెలుసు.మళ్ళీ రాజకీయాలు. ఏ రాజకీయ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకొని అన్ని కార్యక్రమాలకు పెద్దమనుషులుగా చెలామణి అవ్వడం పరిపాటిగా వస్తుందన్నదే.ఇక అలాంటి గొప్ప నాయకత్వ పఠిమ తో పాటు భక్తి అనే ముసుగు వేసుకుని చేయని అన్యాయాలకు నిలయంగా ఉన్న కొంతమంది పెద్ద మనుషులు శ్రీ విరజానందుడు ఏ ఆధ్యాత్మిక కార్యక్రమ చేసిన వారే ముందుంటారు. ఇక ఇలాంటి పరిస్థితుల్లో కాగితాల కోసం ఏమైనా చేయడానికి వెనుకాడని ఖాకీలు తమ కర్తవ్యాన్ని క్రమ క్రమశిక్షణతో చేస్తారని అనుకోవడం నమ్మశక్యంగా ఉంటుందా అన్న మీమాంసకు విజ్ఞులైన వారు అనుమానం వ్యక్త పరుస్తున్నారు.

ఇక చివరగా ముఖ్యంగా యావత్ వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులలో ఉన్న ఆలోచనలు భిన్నంగా ఉన్నాయి.అసలు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గొప్ప రాజయోగి.ఆయన సంతానం బోలెడు.శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సిస్యుడైన సిద్దయ్య పెళ్లి వద్దని అన్నప్పుడు.. "సంసారమందునుంటూ సంసారం చేయుచూ సకలం సిద్ధి పొందు సిద్దా "అని జ్ఞానబోధ చేసి సిధ్ధయ్య ను వివాహుతుడును చేశారు. అంటే "తామర ఆకుకు నీరు అంటుకోనట్లే, సంసారంలో ఉంటూనే లౌకిక విషయాలకు అతీతంగా జీవించాలని ప్రతి పనినీ భగవదర్పణంగా భావించి, ఫలితం మీద ఆశ లేకుండా బాధ్యతలు నెరవేర్చడమే కర్మయోగమని"శ్రీ బ్రహ్మంగారు సిద్ధ గురుభోదనలో తెలిపియున్నారు. ఇదే గీతలో కూడా చెప్పబడియుంది అయితే ఇంతటి గృహస్థాశ్రమంలో ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి సేవకు సన్యాశ్రమ ధర్మాన్ని స్వీకరించి ఆచరిస్తున్న ఆశ్రమ వాసులు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు మాతాజీలకు కూడా ఆక్కడ ఆశ్రమ జీవనం ఏర్పాటు చేయడం గొప్ప కార్యక్రమమే అయిన పదమూడు సంవత్సరాల పసికూన ప్రాణం తీసిందెవరు అన్న అనేక రకాల ప్రశ్నలకు ఆ వీరబ్రహ్మేంద్ర స్వామినే అన్ని సమాదానాలు చూపిస్తారని ఆశించాలి.

## మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నానన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో పాటు అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు.

కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలుగా అడ్డ తగులుతున్నారని ఆరోపించారు.

## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం..

"ప్రజలు ప్రాణత్యాగాలు చేసేంత గొప్ప నేల అది. అందుకే నాకు ఆ నేల పట్ల, అక్కడి ప్రజల పట్ల ఎంతో గౌరవం ఉంది. ఒక లక్ష్యం కోసం ఇంతమంది ఆత్మబలిదానాలు చేసుకుంటారా అనిపించింది"

అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో అమరవీరులకు నివాళులర్పించేందుకు తాను వెళ్లాలని భావించగా, ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని ఈ సందర్భంగా ఆరోపించారు. యువతను బలిచేసి కొందరు నాయకులు తెలంగాణలో అధికార పీఠాన్ని అధిరోహించారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ అసలు ఆకాంక్షల సాధన కోసం జనసేన నిరంతరం శ్రమిస్తుందని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి భవిష్యత్తు ప్రయోజనాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఫిలిప్పీన్స్‌లో మరోసారి భూకంపం

ఇక ఈరోజు సంభవించిన భూకంపం మిండనావా ద్వీప తీరానికి దూరంగా 112 కిలోమీటర్ల లోతులో సాయంత్రం 5.18 గంటల సమయంలో భూప్రకంపనలు సంభవించాయని యుఎస్‌జిఎస్ తెలిపింది. ఈ నేపథ్యంలో సునామీ హెచ్చరికలేవీ జారీ చేయలేదు. అయితే ఈ భూకంపం వల్ల ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టానినికి సంబంధించిన సమాచారం అందుబాటులో లేదని దావావో ఓరియంటల్ ప్రాంతీయ విపత్తు నిర్వహణ కార్యాలయానికి చెందిన కైజర్ కాడిజ్ ఏఎఫ్‌పీ మీడియాకు వెల్లడించారు. 'నీళ్లు తగ్గుముఖం పట్టాయన్న సూచనలు (రాబోయే సునామీకి హెచ్చరిక) ఏమైనా ఉన్నాయేమో నిర్ధారించుకోవడానికి తీరప్రాంతాన్ని పర్యవేక్షించడమే ఇప్పుడు మా ప్రాధాన్యత' అని ఆమె అన్నారు, అయితే ఇప్పటివరకు అలాంటిదేమీ కనిపించలేదని కూడా ఆమె తెలిపారు.

# భారత్ దూసుకెళ్తున్న ఆర్థిక శక్తి

డెమోగ్రాఫిక్ డివిడెండ్‌తో అతిపెద్ద యువశక్తి ఉన్న మానవ వనరుల దేశంగా భారత్ నిలిచిందన్నారు. భారత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 5వ జనరేషన్ ఫైటర్ జెట్‌లు సహా వివిధ రక్షణ రంగ ఉత్పత్తులు తయారు చేసేలా ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్నాయని సీఎం వివరించారు. మెడికల్ టెక్నాలజీ, ఇతర ఆధునిక పరికరాల తయారీలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్‌లో వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానాన్ని అనుసరిస్తున్నామని సీఎం తెలియచేశారు. ఏపీకి అడ్వాన్స్ డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఆమ్‌కా), గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి పరిశ్రమలకు వేగంగా అనుమతులు, భూములు కేటాయించామని ముఖ్యమంత్రి వారికి వివరించారు. ఏపీలో వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఇదే సరైన సమయం అని.. పెట్టుబడిదారులు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. శ్రీసిటీ లాంటి ప్రత్యేక పారిశ్రామికవాడలు పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఏపీలో పౌరసేవలతో పాటు అన్ని అంశాలకూ టెక్నాలజీని అనుసంధానించాం అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందన్నారు. వెంచర్ క్యాపిటలిస్టులు ఆర్టీఐహెచ్ ప్రోత్సహించిన స్టార్టప్‌లకు పెట్టుబడులు అందించే అవకాశం ఉందన్నారు. అత్యుత్తమ ఆవిష్కరణల్ని పోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని కోరుతున్నానని సీఎం అన్నారు. ఈ సమావేశానికి ఆరిజన్ వెంచర్స్, ఆటోమోనిక్స్, ఏలెవ్ 8 వెంచర్స్, ఆప్టిమమ్ సొల్యూషన్స్, క్వోనా కాపిటల్, జంగిల్ వెంచర్స్ తదితర వెంచర్ క్యాపిటల్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

**షిప్ బిల్డింగ్ పరిశ్రమకు ఏపీ అనుకూలం :** తొలిరోజు పర్యటనలో ముందుగా... సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. భారత్‌లో సింగపూర్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని సీఎం స్పష్టం చేశారు. సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని సీఎం కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. ఏపీలో కొత్తగా అందుబాటులోకి పోర్టులు అందుబాటులోకి వస్తున్నందున షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్, మెయింటెనెన్సు, రిపేర్స్ ఓవర్ హాలింగ్ కేంద్రాలకు నెలకొల్పేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఏపీలో హార్టికల్చర్ ఉత్పత్తుల ట్రేసింగ్, సర్టిఫికేషన్‌కు వెళ్తున్నామని సీఎం వివరించారు. రోబోటిక్స్, మెడికల్ డివైజెస్, హార్డ్ వేర్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో సింగపూర్ సహకారం కోరుతున్నామని అన్నారు. సింగపూర్-ఏపీ విద్య సంస్థల మధ్య భాగస్వామ్యం ఏర్పాటుకు కృషి చేయాలని సీఎం కోరారు. ఈ సమావేశానికి మంత్రి పి.నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఈడీబీ సీఈఓ షన్మోహన్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## డిజిటల్ గవర్నెన్స్‌లోనూ గూగుల్ భాగస్వామ్యం

రెండు రోజుల సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గూగుల్ ఆసియా - పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో వివిధ కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై చర్చించారు. మరోవైపు ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని ముఖ్యమంత్రి కోరారు. ఆధునిక క్లౌడ్ సాంకేతికతలను వినియోగించుకుని రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలనేది తమ సీఎం వివరించారు. అలాగే ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని... దీనికి గూగుల్ నుంచి సహకారం కావాలన్నారు. ఇదే కాకుండా వైద్యసేవలు అందించే విషయంలో సాంకేతికను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ సంజీవని ప్రాజెక్టు అమలు చేస్తున్నట్ట ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టులో గూగుల్ సంస్థ భాగస్వామి కావాలని కోరారు. ఇక డేటా సెంటర్లకు, వివిధ పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ కోసం తాము గ్రీన్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నట్టు సీఎం వివరించారు. ఈ మేరకు గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ విజయాలను గూగుల్ ప్రతినిధి కరణ్ బజ్వాకు చంద్రబాబు చెప్పారు.

**లాజిస్టిక్స్ రంగంలో అపార అవకాశాలు :** సింగపూర్ వేదికగా సీఎం చంద్రబాబు జరిపిన వరుస సమావేశాల్లో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై వైసీహెచ్ గ్రూప్‌తో సీఎం చర్చించారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఏపీలో 1,053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని... లాజిస్టిక్స్ పరంగా పెట్టుబడులు పెట్టేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం వివరించారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని... లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పని చేస్తున్నామంటూ ఏపీలోని లాజిస్టిక్స్ వసతులు.. ఉన్న వనరులను వైసీహెచ్ గ్రూప్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు రాష్ట్రంలో ఉద్యానరంగంలో రూ.1 లక్ష కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. ఆక్వాకల్చర్‌లో ఏపీ నెంబర్ 1 స్థానంలో ఉందని... ఆహార ఉత్పత్తులకు మరింత విలువ జోడించడం ద్వారా ఎగుమతులు పెరిగాయని వివరించారు. ఏపీని సందర్శించాలని... రాష్ట్రం అమలు చేస్తున్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టాలని వైసీహెచ్ గ్రూప్‌ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ పర్యటనలో భాగంగా యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రోస్‌బాక్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని, దీనికి భూమి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. యూఎన్ హాబిటాట్‌తో సంపూర్ణ భాగస్వామ్యం కోరుకుంటున్నామని అనాక్లాడియాకు సీఎం తెలిపారు. దీనిపై యూఎన్ హాబిటాట్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. యూనివర్శిటీల మధ్య భాగస్వామ్యం, ప్రణాళిక దశలో ఎస్డీజీలను చేర్చడం, ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్ సహకారం పైనా యూఎన్ హాబిటాట్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పట్టణాల సుస్థిర అభివృద్ధికి యూఎన్ హాబిటాట్ సహకారాన్ని సీఎం కోరారు. పట్టణాల్లో మురికివాడల అభివృద్ధికి పార్టిసిపేటరీ స్లమ్ అప్‌గ్రేడింగ్ ప్రోగ్రాం(పీఎస్‌యూపీ) అమలుపై చర్చించారు. ఏపీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్యస్థాయి నగరాల్లో అర్బన్ రాస్తా ఫ్రేమ్ వర్క్‌ను సంయుక్తంగా అమలు చేయాలని సీఎం ప్రతిపాదించారు. మున్సిపల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం -- స్థానిక ఆదాయ వనరులను పెంచేందుకు వాల్యూ కాప్చర్ ఫైనాన్సింగ్ వంటి పద్ధతులను ప్రవేశపెట్టడం - అంతర్జాతీయ వాతావరణ నిధుల సమీకరణ తదితర అంశాలపైనా యూఎన్ హాబిటాట్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. ఈ సమావేశాల్లో మంత్రి నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బందరుకోటలో వైభవంగా శ్రీ కోదండరామస్వామి వారి వార్షికోత్సవాలు



## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, నీలిమ దంపతులు నేడు మహా సుదర్శన హోమం, పూర్ణాహుతి.. రాత్రికి స్వామివారి గ్రామోత్సవం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలోని బందరుకోటలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం వార్షికోత్సవ మహోత్సవాలు ఆఖరి రోజు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తన ధర్మపత్ని నీలిమతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నేటి ప్రత్యేక పూజా కార్యక్రమాల వివరాలువార్షికోత్సవ ముగింపు రోజైన నేడు ఆలయంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. ప్రసిద్ధ అర్చకులు వేదాంతం పార్థ సారథి శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో ఈ క్రింది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి:ఉదయం: విష్వక్సేన పూజ, పుణ్యావాచనం, అగ్ని ప్రతిష్టాపన.
ప్రత్యేక హోమాలు: సర్వశత్రు నిర్మూ లన మరియు కామ్యసిద్ధి పూర్వక మహా సుదర్శన ఆరాధన హోమం.
ముగింపు: వేడుకల పూర్తయిన అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమం.
భక్తులకు అన్న సమారాధన:పూజా కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన అనంతరం, ఆల యానికి విచ్చేసే అశేష భక్తజన కోసం భారీగా అన్న సమారాధన (మహా ప్రసాద వితరణ) ఏర్పాటు చేశారు.
రాత్రికి వైభవంగా గ్రామోత్సవం:వార్షికోత్సవాల్లో భాగంగా ఈరోజు రాత్రి 7 గంటల నుండి శ్రీ



కోదండరామస్వామి వారి గ్రామోత్సవ సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించ నున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది ఈ కార్యక్రమంలో మంత్రి వెంబడి మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ చెరువుల తవ్వకాలపై రెవెన్యూ అధికారుల ఉక్కుపాదం

ప్రజాభూమి పెడన

కృత్తివెన్ను మండలం చిన్నచందాల గ్రామ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ చెరువుల తవ్వకాలపై మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఇటీవల పలు గ్రామాల్లో వ్యవసాయ భూములను చెరువులుగా మార్చుతూ యథేచ్ఛగా తవ్వకాలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.తనిఖీలలో అనుమతులు లేకుండా జరుగుతున్న తవ్వకాలను గుర్తించిన అధికారులు వెంటనే పనులను నిలిపివేయించారు. తవ్వకాల కోసం ఉపయోగిస్తున్న ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్ల వివరాలను నమోదు చేసి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చెరువుల తవ్వకాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వైయస్సార్సీపి అధికారిక ఫేస్బుక్ పేజీ తొలగింపు ప్రజాస్వామ్యానికి ముప్పు

## జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, ప్రజాభూమి

వైఎస్ఆర్‌సీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ తొలగింపు ప్రజాస్వామ్యానికి ముప్పు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తన్నీరు మాట్లాడు తూభారతదేశంలో వైఎస్ఆర్‌సీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని అందుబాటులో లేకుండా చేయడం ప్రజాస్వా మ్య విలువలకు విరుద్ధమైన చర్య అని విమర్శించారు.ప్రతిపక్ష గొంతును అణచివేసే ప్రయత్నంప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ప్రతిపక్ష పార్టీ సోషల్ మీడియా వేదికలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీడియా పరంగా అండగా లేకపోయినా సోషల్ మీడియా వేదిక బలమైన సైన్యం ఉందని, ఈ సోషల్ మీడియాని అధికార పార్టీ తట్టుకోలేక ఇలా ఎకౌంట్లన్నీ రిమూవ్ చేసే కార్యక్రమం చేపడుతుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత నెల రోజులుగా డీఎస్సీ పైన,



అమరావతి రైతుల పైన, రాష్ట్రంలో వివిధ నాయకులు పైన జరుగుతున్న దాడులు పైన పక్కా ఆధారాలతో అధికార వెబ్సైట్ ద్వారా బయటపడటంతో ఇది చూసి తట్టుకోలేక ఫేస్బుక్ పేజీని తొలగించే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టింది అని ఆరోపించారు.ప్రశ్నించే హక్కును హరించడం తగదు అనిప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును కాలరాయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.చట్టపరంగా నోటీసులు ఇవ్వకుండా చర్యలు అన్యాయం సంబంధిత చట్టాలు, నిబంధనలు పాటించకుండా సోషల్ మీడియా ఖాతాపై చర్యలు తీసుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడిసోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజల అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛను హరించే ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.వైఎస్ఆర్‌సీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ తిరిగి అందుబాటులోకి వచ్చే వరకు న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ స్పందించాలిప్రజాస్వామ్య విలువలు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కాపాడేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్య దర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, పట్టణ ప్రధాన కార్య దర్శి పింగళి నరసింహారెడ్డి, వార్డు అధ్య క్షులు మన్నే అప్పారావు, పట్టణం ముస్లిం మైనా ర్టీ అధ్యక్షులు సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## మండల పార్టీ అధ్యక్షుడు వీరబాబుకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాభూమి పెడన

బంటుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు జన్మదిన వేడుకలు సోమవారం తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృ ష్ణ ప్రసాద్ పాల్గొని వీరబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేయించి, వీరబాబుకు శాలువా కప్పి సత్కరించారు. పార్టీ బలోపేతానికి, మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి వీరబాబు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# పబ్లిసిటీ కోసమే పవన్ కళ్యాణ్ , సామినేని ఉదయభాను లపై అనుచిత వ్యాఖ్యలు

## పవన్ కళ్యాణ్, పైన సామినేని ఉదయభాను పైన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాయకులు.

జగ్గయ్యపేట,ప్రజాభూమి

పబ్లిసిటీ కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పైన వైసిపి నేత అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జనసేన నేతలు అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ,ఇటీవల ఓ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను పై చేసిన అసభ్యకర,




వ్యక్తిగత వ్యాఖ్యలను జగ్గయ్యపేట జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు.రాజకీయంగా ప్రజల మద్దతు కోల్పోయిన కొందరు నాయకులు కేవలం పబ్లిసిటీ కోసం వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలతో రాజకీయ సంస్కృతిని దిగజార్చడం బాధాకర మన్నారు. ఇంటూరి రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలు జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు._ఇలాంటి వ్యాఖ్యలను జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) క్షమాపణలు చెప్పాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని జనసేన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు వీర మహిళలు పాల్గొన్నారు.



# మహిళల స్వయం ఉపాధికి జూట్ బ్యాగుల తయారీ, శిక్షణ ఎంతో ఉపయోగకరం



## గుమ్మడి దూరు లో జూట్ బ్యాగుల ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజా భూమి

పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే జూట్ బ్యాగుల తయారీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో మహిళలు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ అనంతరం ఏర్పాటు చేసిన జూట్ బ్యాగుల ప్రదర్శనశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రద ర్శన శాల ను సందర్శించి మహిళలు తయారు చేసిన వివిధ రకాల జూట్ బ్యాగులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ వారి పనితీరును అభినందించారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్ప న కు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలను మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయన స్వయంగా ₹500 చెల్లించి ఒక జూట్ బ్యాగును కొనుగోలు చేశారు. దీంతో అక్కడున్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, దానికి ప్రత్యా మ్నాయంగా జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. జూట్ బ్యాగులు పర్యావరణ హితమైనవే కాకుండా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. గుమ్మడిదూరు గ్రామంలో ఇలాంటి వినూత్న కార్యక్రమం ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు._మున్నేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు.మహిళలను సంఘటితం చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. యూనియన్ బ్యాంక్ సహకారంతో గ్రామీణ ఉపాధి స్వయం శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళలకు 15 రోజుల పాటు జూట్ బ్యాగుల తయారీపై ప్రత్యేక శిక్షణ అందించారు. ముడి పదార్థాల ఎంపిక, కుట్టు విధానాలు, డిజైనింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను




ప్రదర్శనకు ఉంచడం విశేషంగా నిలిచింది.జిల్లా సమైక్య మహిళా అధ్యక్షురాలు కందుల కల్పన సహకారంతో పాటు పొన్నం బాలాజీ, విజయలక్ష్మి ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ప్రదర్శనశాలను సందర్శించిన ప్రజలు మహిళలు తయారు చేసిన జూట్ బ్యాగులను కొనుగోలు చేసి ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఈ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో మార్కెటింగ్ చేసి మరింత మందికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం ఆర్డీవో

### మచిలీపట్నం డివిజన్ పరిధిలో 84 అర్జీల స్వీకరణ
### నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి చర్యలు
### ప్రజాభూమితో ప్రత్యేకంగా మాట్లాడిన ఆర్డీఓ సాంబశివరావు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం విజయవంతంగా సోమవారం ముగిసింది. జరిగిన క్లినిక్‌లో ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి.ఈ సందర్భంగా మచిలీపట్నం ఆర్డీఓ (RDO) సాంబశివరావు ప్రజాభూమి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ క్లినిక్ విశేషాలు మరియు భవిష్యత్తు కార్యాచరణ ఆయన మాటల్లోనే...84 అర్జీల స్వీకరణ.. తక్షణ చర్యలు సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో మొత్తం 84 అర్జీలను స్వీకరించడం జరిగింది. భూ సమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలపై ప్రజలు తమ వినతులను మాకు అందజేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం.— సాంబశివరావు, ఆర్డీఓఅధికారులకు కీలక ఆదేశాలుఅర్జీల పరిష్కారంపై ఆర్డీఓ స్పందిస్తూ, సంబంధిత రెవెన్యూ అధికారులతో ఇప్పటికే మాట్లాడామని తెలిపారు. సమస్యల తీవ్రతను బట్టి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.టైం బౌండ్ (నిర్ణీత కాలం) లోగా పరిష్కారంప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, నిర్దేశిత గడువు (Time Limit) లోపలే అన్ని అర్జీలను పరిష్కరిస్తామని ఆర్డీఓ సాంబశివరావు స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడమే ఈ రెవెన్యూ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పునరుద్ఘాటించారు.

# హెల్మెట్ ధారణ — ప్రాణ రక్షణకు మొదటి అడుగు

### బందరులో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక అవగాహన

మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి




రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించడం ఎంతో అవసరమని బందరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నున్నా రాజు అన్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు మచిలీపట్నం పట్టణంలో రోడ్డు భద్రత, హెల్మెట్ ధారణపై శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ పోలీసులు పలు సూచనలు చేశారు.రెండు హెల్మెట్లు తప్పనిసరి ద్విచక్ర వాహనం నడిపేవారే కాకుండా, వెనుక కూర్చునే వ్యక్తి (పిలియన్ రైడర్) కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.నో సెల్‌ఫోన్ – నో డ్రైవింగ్: వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరం.మద్యం సేవించి డ్రైవింగ్ నేరం: డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా నేరమని, దీనివల్ల భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించారు.నియంత్రిత వేగం: అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు.

ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి:"ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతా నియమాలను ప్రజలు స్వచ్ఛందంగా పాటించాలి. సురక్షిత ప్రయాణంతో మీ ప్రాణాలను, మీ కుటుంబాల నవ్వులను కాపాడుకోండి."ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నున్నా రాజుతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు.

# మద్యం తాగి బండి నడిపితే రూ. 10 వేల జరిమానా

### కోర్టు సంచలన తీర్పు.. ముద్దాయికి షాక్

మచిలీపట్నం/క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణాజిల్లా మచిలీపట్నం మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకునే వాహనదారులకు న్యాయస్థానం గట్టి హెచ్చరిక లాంటి తీర్పునిచ్చింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఒక వాహనదారుడికి కోర్టు రూ. 10,000 భారీ జరిమానా విధించింది.కేసు వివరాల్లోకి వెళ్తే...ఈ నెల 14వ తేదీన చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఒక వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేసి, సోమవారం నాడు న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.కేసును విచారించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో ముద్దాయికి పది వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ ఎస్.కె. అబ్దుల్ నబీఈ సందర్భంగా చిలకలపూడి సీఐ ఎస్.కె. అబ్దుల్ (మహమ్మద్) నబీ మాట్లా డుతూ.. ప్రజల ప్రాణాల రక్షణ కోసమే పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా ఇలాంటి కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యంనకు పలువురి అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



ఇబ్రహీంపట్నం సిఐ గా విధులు నిర్వహిస్తున్న ఎ.సుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా సోమవారం పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడ కొత్తపేట ఆంజనేయ వాగు సెంటర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు విన్నకోట శ్రీనివాస శర్మ ఈ సందర్భంగా ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు. స్వామివారి ప్రసా దాన్ని అందజేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనం అంద జేశారు. అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు వేముల వెంకట్రావు తదితరులు సుబ్రహ్మణ్యంను శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేముల వెంకట్రావు, విన్నకోట శ్రీనివాస శర్మ మాట్లాడుతూ విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేసిన సమయంలో సుబ్రహ్మణ్యం కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను చక్కగా పర్యవేక్షించారని కొనియాడారు. అలాగే పేద ప్రజలకు, బాధితులకు అండగా నిలిచారని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పోతిన శ్రీనివాసరావు, వేముల విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

**ఏలూరు, పశ్చిమగోదావరి** 4

మంగళవారం 16, జూన్ 2026


## ఎండల ఎఫెక్ట్.. అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఏలూరు జిల్లాలోని అన్ని మండలాల్లో రానున్న ఐదు రోజులపాటు ఉష్ణోగ్రతలు 42 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేప థ్యంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆగిరిపల్లి మండల అధికారులను అప్రమత్తం చేశారు. తీవ్ర మైన ఎండలు, వేడిగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే రద్దీ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, శీతలీకరణ కేంద్రాలు, నీడ కల్పించే ఏర్పాట్లు చేయాలని మండల అధికారులను ఆదేశించారు.

## గంగనమ్మతల్లి ఆలయ భోజనశాల నిర్మాణానికి మోతుకూరి నాని రూ.1 లక్ష విరాళం

ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు



శ్రీరామవరం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగనమ్మతల్లి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా నిర్మించనున్న భోజనశాల రేకుషెడ్డు నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దాత మోతుకూరి నాని రూ. 1,00,000 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి విచ్చేసే భక్తుల కు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు ఆయన తెలిపా రు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మోతుకూరి నాని సేవాభావాన్ని అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి ఆయన అందించిన సహకారం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భక్తులు మరియు గ్రామస్తులు కూడా ఆయనను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో మరింత మంది దాతలు ముందుకు రావాలని కమిటీ సభ్యులు కోరారు.

## కూటమి విజయాలను ఇంటింటికీ తీసుకెళ్తాం

### –ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథ కాలు, అభివృద్ధి కార్యక్రమాలను రానున్న 45 రోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లనున్నట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. సోమవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 16న ఏలూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'అన్నదాతా సుఖీభవ' కాన్సెప్ట్‌తో నిర్వహించే ఈ సభలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులే తమ అనుభవాలను పంచుకుంటారని చెప్పారు. రైతులు, ప్రజల సంక్షేమా నికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇదే సందర్భంగా వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేసిన బడేటి చంటి, ప్రజలు వాస్తవాలను గుర్తించి సరైన తీర్పు ఇవ్వాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం గోల్డ్ లోన్ బాధితుల చలో కలెక్టరేట్




ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

జంగారెడ్డిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ లోన్ బాధితులు సోమవారం ఏలూరు కలెక్ట రేట్ వద్ద ధర్నా నిర్వహించి, తాకట్టు పెట్టిన బంగారం తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధితులు ర్యాలీ చేపట్టి, గోల్డ్ గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు. వినతిపత్రం స్వీకరించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, విచారణను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

## బహిరంగసభను విజయవంతం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఏలూరులో జిల్లా బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ సభకు ఆగిరిపల్లి మండలం నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధి క సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సభ ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని ఇండోర్ స్టేడియంలో జరగనున్నట్లు తెలిపారు.

# చింతమనేనికి అండగా కూటమి నేతలు

## దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో సంఘీభావ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు మద్దతుగా కూటమి పార్టీలు బాసటగా నిలిచాయి. ఈ నేపథ్యంలో దుగ్గిరాలలోని చింతమనేని క్యాంపు కార్యాలయానికి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు చేరుకుని ఆయనతో భేటీ అయ్యారు. చింతమనేనికి సంఘీభావం ప్రకటించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు భారీ సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి తరలివచ్చాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, "మీ ఎమ్మెల్యే చింతమనేనికి మేమంతా అండగా ఉన్నాం. ఎప్పటికీ ఆయనకు మద్దతుగా ఉంటాం" అని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, "రాజకీయాల కంటే వ్యక్తిత్వానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే నాయకుడు చింతమనేని ప్రభాకర్" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దెందులూరు కూటమి శ్రేణులు మాట్లాడుతూ, కోవర్ట్ రాజకీయాలపై తొలిదశలోనే స్పందిస్తే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే, ఇటీవల చర్చనీయాంశమైన శ్రీనివాస్ అంశంపై స్పందించిన కామినేని శ్రీనివాస్, బడేటి చంటి మాట్లాడుతూ, "ఆ శ్రీనివాస్ కేవలం పేరుకు మాత్రమే టీడీపీ కార్యకర్త. పార్టీ కార్యక్రమాల్లో ఏనాడూ చురుకుగా పాల్గొనలేదు. అలాంటి వ్యక్తి గురించి ఇకపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని దెందులూరు టీడీపీ శ్రేణులకు సూచించినట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా చింతమనేని ప్రభాకర్‌కు కూటమి పార్టీల పూర్తి మద్దతు ఉందనే సంకేతం స్పష్టంగా వెలువడిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ రెండవ సమావేశం ఏర్పాటు చెయ్యాలి

### ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎమ్ఎఫ్) యూనియన్.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా



సోమవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి ను కలిసి, జిల్లాలో మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం జరిగి నాలుగు నెలలు దాటింది అని, ఇంకా చాలా మంది అర్హత కలిగిన పాత్రికేయులు అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారనీ, రెండవ విడత సమావేశం ఏర్పాటు చేసి వారందరికి అక్రెడిటేషన్లు మంజూరు చెయ్యాలని కోరారు. దీనికి కలెక్టర్ వెంటనే స్పందించి ఈ నెల 18 వ తేదీన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు యూనియన్ నాయకులు, దుద్దే. ఉదయ భాస్కర్, (స్టేట్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ మెంబర్). వేమూరి విద్యాసాగర్, సోడిశెట్టి శాంత కుమార్ (జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు) కోయ శ్యాం ప్రసాద్, ఆకుల క్రాంతి నాథ్, లక్ష్మయ్య, రామకృష్ణ, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, పలువురు మీడియా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లికార్జున స్వామివారికి విశేష పూజలు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, అధిక జ్యేష్ఠ మాస అమావాస్య తిథి సందర్భంగా ఆగిరిపల్లి శ్రీ శోభనాచల గట్టుపై వెలసిన బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృతాలు, ఫలరసామృతాలతో అభిషేకాలు, స్నపన, అలంకరణ, సహస్రనామార్చన తదితర విశేష సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ విషయాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. సాయి తెలిపారు.

## గోదావరిలో మునిగి యువకుడి మృతి

### శోకసంద్రంలో కుటుంబీకులు, గ్రామస్తులు.







ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

వేలేరుపాడు మండలం రుద్రం కోట గ్రామ సమీపంలో గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మునిగి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు హేమంత ఎనగంటి వెంకట్రావు అనే వ్యక్తులు ఆదివారం ఉదయం రాంబాబును తమ గేదెలు వెతికి తోలు కొచ్చేందుకై వెంటపెట్టుకొని వెళ్లడం జరిగిందని, గోదావరి దాటే సమయంలో ఈ ముగ్గురు వ్యక్తులు లోతు తక్కువగా ఉన్న ప్రాంతంలో అవతలకు దాటటం జరిగిందని, గేదెలు తోలుకొని యువతలకు వచ్చే తరుణంలో, లోతుగా ఉన్న గోదావరిలో కొద్దిగే కదా అని ఈదుకుని వెళ్లిపోవచ్చు అనే దిమాలో దిగినందువల్ల వెంకటరావు, హేమంతులు సురక్షితంగా యువతలకు దాటినప్పటికీ మృతుడు రాంబాబు ఈత కొట్టే సమయంలో అలసిపోయి మునిగిపోవడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల పడవలు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. గ్రామస్తులంతా సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వెలికితీస్తారేమోనని ఎదురుచూపుల్లో గంటలు తరబడి ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న తాసిల్దార్ శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బంది సైతం సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## మృతదేహం లభ్యం పోస్టుమార్టంకి తరలింపు

### –ఎస్సై నవీన్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి మృతి చెందిన కంటి రెడ్డి రాంబాబు మృతదేహాన్ని జాలర్లు, రుద్రంకోట ఈతగాళ్ళు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపులు చేపట్టి సోమవారం ఉదయానికి వెలికి తీయడం జరిగిందని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం తరలించి,, శవ పరీక్షలు నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించడం జరిగిందన్నారు. తదుపరి మృతికి సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు అధికారులకు ఆక్వా రైతులు వినతి పత్రాలు సమర్పించాలి

- మంత్రి అచ్చం నాయుడు సూచన మేరకు వారం రోజుల్లో మేత ధరలు తగ్గించాలి
- లేదంటే మళ్లీ రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేద్దాం
- రాష్ట్ర ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

రొయ్యల దాణా ధరలు ఏకపక్షంగా కిలోకి రూ. 12 వరకు పెంచడాని కి నిర్ణయించిన రొయ్యల కంపెనీల ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీ మంగళవారం నాడు ఉదయం 10: 00 కల్లా ఆక్వా రైతులు సంఘ నేతలతో కలిసి దగ్గర్లోని మండల రెవెన్యూ అధికారి, ఆర్ డివో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయాలని ఏపీ ఆక్వా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో గాంధీ భగవాన్ రాజు మాట్లాడారు. రైతు సంఘం రూ. 7 వరకు పెంచు కోడానికి అనుమతి ఇచ్చిన పట్టించుకోలేదని విమర్శించారు. తాను మంత్రి అచ్చం నాయుడుతో రొయ్యల దానధరలు పెంపు విషయమై మాట్లాడగా ఈ విషయమై త్రీ మెన్ కమిటీ వేశామని, ఫీడ్ కంపెనీ వారు వారం రోజులు టైం అడిగారని అంతవరకు ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టవద్దని తనకు చెప్పారని గాంధీ భగవాన్ రాజు తెలిపారు. అందువల్ల శాంతియుతంగా మంగళవారం నాడు అధికారులకు వినతి పత్రాలు మాత్రమే అందజేయాలని కోరారు. వారం రోజుల్లోగా మేతధరల పెంపును ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర సంఘం తరఫున కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపడుతామని గాంధీ భగవాన్ రాజు హెచ్చరించారు. సమావేశంలో మేడిది జాన్ డేవిడ్ రాజు, పి సత్యనారాయణ రాజు, శ్రీను రాజు, మేక పనింద్ర ప్రసాద్, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పరిష్కారంలో అధికార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### చెంతకు స్వయంగా వెళ్ళి అర్జీని స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకుని భరోసానిచ్చిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా



ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటులోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం. జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అధికారులు స్వీకరించిన ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా వ్యవహరించి, నిర్ణీత గడువు లోపుగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీలు నాణ్యత పరిష్కారంతో, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో వెళ్ళి లబ్ధిదారులుతో నేరుగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్‌లో అందిన అర్జీలుపై శాఖలు వారీగా అధికారులు సమీక్షలు నిర్వహించి, సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఓటరు మీ దగ్గరకు వచ్చే బిఎల్ఓలకు సహకరించండి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



ఓటు హక్కు జాబితా నవీనం కొరకు భారత ఎలక్షన్ కమిషన్ ప్రతి 20, 25 సంవత్సరాలకు ఒకసారి ఈ విధంగా వోటర్ జాబితాను సవరించడం జరుగుతుంది, ఈ యొక్క వోటర్ జాబితాలో ఎవరైతే 2002లో ఓటు హక్కు కలిగి ఉన్నారో వారి యొక్క ఓట్లను మీ దగ్గరకు వచ్చే బిఎల్ఓ యధావిధిగా మ్యాప్ చేస్తారు, వారికి ప్రతిఒక్క ఓటరు నమోదు జాబితా కార్యక్రమంలో సహకరించాలని, చిన్న మట్టపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టి సెల్ అధ్యక్షులు కోటం జయరాజు అన్నారు. సోమవారం చింతరేవుపల్లి గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమానికి వచ్చిన అధికారులతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి ఓటు కలిగిన వారి యొక్క పిల్లలను వారినీ ఆడ్ చేస్తారు, మన దగ్గరకు వచ్చే బిఎల్ఓ కి మనం, మన యొక్క పూర్వీకుల ఓటు ఎక్కడ ఉందో చెప్పాలి, కొన్ని సందర్భాల్లో మన తల్లిదండ్రులు మరణించిన ఎడల వారి ఓటు 2002లో లేకపోతే మన తాత నానమ్మ అమ్మమ్మ వీళ్ళ ఓట్లు ఉన్నా సరే వాళ్లకి మనల్ని మ్యాప్ చేస్తారు, వచ్చిన బిఎల్ ఓ కి వారి ఇచ్చిన ఫామ్ ఫిలప్ చేసి 2002లో మన ఓటు కానీ మన పూర్వీకుల ఓటుగానీ ఎక్కడ ఉందో చెప్తే వాళ్ళు మ్యాప్ చేస్తారు, అయితే ఇందులో కోడలుగా వచ్చిన వారికి ఇంటిపేరు మారుతుంది కాబట్టి వారు వారి యొక్క తల్లిదండ్రుల ఓటు వివరాలు వివరించి వాళ్ళ తల్లిదండ్రులు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన 11 డాక్యుమెంటులో ఏదో ఒకటి ఇస్తే ఆ ఓటు ఉంటుంది, తప్పకుండా ప్రతి ఒక్క ఓటరు మీ యొక్క ఓటుని గుర్తించాలని తెలిపారు. అలాగే మన గ్రామంలో ఓటర్ వెరిఫికేషన్ కోసం అధికారులు వస్తే ప్రూఫ్ తోటి అధికారులకు ఇస్తే మీ యొక్క ఓటుని గుర్తించి ఓటరికి న్యాయం జరుగుతుందని, కోరుతున్న అధికారులకి అందరూ సహకరించి మీ యొక్క అమూల్యమైన ఓటుని గుర్తిస్తారని ఓటరులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కుంజ సాయికుమార్, చిచ్చడి వెంకటేశ్వర్లు, బిఎల్ఏ సోడి రామరావు, గుటాల ముత్యాలరావు, గ్రామస్తులు ముత్యాల వెంకన్న, వడ్డానపు అంజన్ రావు, కోట్ల సత్యనారాయణ, వడ్డాణపు బుజ్జి, మడివి నాగరాజు, కట్టి రామారావు, సోనీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం

- విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ప్రశంసనీయం
- ట్రిపుల్ ఐటీ లకు ఎంపికైన విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే బండారు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గం నుంచి 39 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం రావులపాలెంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సమావేశాన్ని ఏర్పరిచారు. విద్యార్థులను అభినందించి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. 100 రోజుల ప్రణాళిక వారి విజయానికి ఏ విధంగా కారణమైందో, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు మొదలైనవి ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగారు. విద్యార్థులు మాట్లాడుతూ గతంలో కన్నా భోజనం బాగుందని, తమకు ఇచ్చిన విద్యార్థి మిత్ర కిట్లు బాగున్నాయని చెప్పి సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితో ప్రస్ఫుటంగా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం అపూర్వమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థులు మరింతమంది ఆదర్శవంతంగా ముందుకు వెళ్లాలన్నారు. ట్రిపుల్ ఐటీ లో చదువుకున్న వారందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందుతారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొత్తపేట మండలం నుంచి 15 మంది, రావులపాలెం మండలం నుంచి 5గురు, ఆత్రేయపురం మండలం నుంచి 11 మంది, ఆలమూరు నుంచి 8 మంది మొత్తం నియోజకవర్గ నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు తమ కృషిని మరింతగా కొనసాగించి భవిష్యత్తులో ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. తాను ఇప్పటికే నాలుగో సారి శాసనసభ్యునిగా పనిచేస్తున్నానని, మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు అప్పట్లో పాఠశాలలు, హాస్టళ్ల భవనాలు కూడా సరిగా లేని పరిస్థితి ఉండేదని, 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పాఠశాలలు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారన్నారు. కౌన్సిలింగ్ విధానంలో మార్పులు తెచ్చారన్నారు. విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆ విధంగా విద్యావ్యవస్థ ముందడుగు వేసిందన్నారు. మరలా ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతల స్వీకరించిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక గుణాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల నియామకాలతో పాటు, నాణ్యమైన బోధనను అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 రోజుల ప్రణాళిక అద్భుతాలు సృష్టించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరచాల్సిన అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఆయా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చూస్తానని వారితో అన్నారు.

## మిమ్స్ హాస్పటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

స్థానిక రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ కార్యాలయ సమావేశ మందిరం వద్ద, మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ భద్రాచలం వారు సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. దాదాపు 150 మంది రోగులకు ఆర్థోపెడిక్, జనరల్ కేసులకు వైద్యులు వైద్య పరీక్షలను చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు మిమ్స్ హాస్పిటల్ వారు అందించిన వైద్య సేవలు, పేద గిరిజన ప్రజలకు ఉపయోగ పడ్డాయని, మిమ్స్ హాస్పటల్ నిర్వాహికులు డాక్టర్ మోహనరావు ఈ మారుమూల గిరిజన ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వారి వైద్యసేవలను అందించి రోగులకు స్వస్థత చేకూర్చాలని ఆకాక్షించారు. ఈసందర్భంగా మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలోని మిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఎముకలు మరియు కీళ్ల సమస్యలకు మిమ్స్ హాస్పిటల్లో ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా జాయింట్ పెయిన్, ఫ్రాక్చర్స్, స్పైన్ సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని, అలాగే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన రోగులకు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడుతున్నాయని, గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను మరింతగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మోహనరావు, డాక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై విమర్శలు తెలంగాణ నేతలకు ఫ్యాషన్‌గా మారాయి

- విభజన తీరును ప్రశ్నించడం ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు – టీడీపీ నేతలు
- తెలంగాణ కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కొత్తపేట టీడీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన గత చరిత్ర అయినప్పటికీ, విభజన జరిగిన తీరు, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విభజనను కాకుండా, విభజన జరిగిన విధానాన్ని మాత్రమే ప్రశ్నించారని, ఆయన అభిప్రాయాలతో విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏకీభవిస్తారని తెలిపారు. ఇటీవల తెలంగాణలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో రాజకీయ వివాదం నెలకొంది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, ఆయనను కేవలం సినీ నటుడిగా సంబోధించడం అభ్యంతరకరమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఒక గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అధ్యక్షుడిగాను, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగాను కొనసాగుతున్నారని, అలాంటి నాయకుడిని చులకన చేసే విధంగా మాట్లాడటం తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేసినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. “నేషన్ ఫస్ట్” అనే భావనతో ముందుకు సాగుతున్న పవన్ కళ్యాణ్ మాటల్లో తప్పేముందని ప్రశ్నించిన టీడీపీ నాయకులు, దేశంలో ఎక్కడైనా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేశారు. ప్రాంతీయత కంటే జాతీయ సమైక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న పవన్ కళ్యాణ్ అభిప్రాయాలను వక్రీకరించి విమర్శించడం సరికాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే రాజకీయాలను తాను ఎప్పుడూ ప్రోత్సహించలేదని పవన్ కళ్యాణ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్ పట్ల వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, మండల ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, క్లస్టర్ కో–ఇన్‌చార్జి బూసి భాస్కరరావు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## రామచంద్రపురంలో మెగా జాబ్ మేళా.. 283 మంది ఉద్యోగాలకు ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురంలో వి.ఎస్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొన 283 మంది అభ్యర్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, బి.టెక్, ఎంబీఏ, ఐటీఐ, డిప్లొమా తదితర అర్హతలు కలిగిన యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఉందని, యువత అందుకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మెగా జాబ్ మేళాను సందర్శించి మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలకు స్వయం ఉపాధి కోసం వివిధ వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 4000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తూ రామచంద్రపురాన్ని సువర్ణ రామచంద్రపురంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్, పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు. మెగా జాబ్ మేళాలో 283 మందికి ఎంపిక కావడం జరిగింది. అమర్ రాజాకు 4, గ్రీన్ టెక్ 7 ,ఎంఆర్ఎఫ్ 15, అపోలో ఫార్మసీ 11 ,మెడిప్లస్ 6, హెటిరో 10, జీకే స్టాఫింగ్ 40, వి ఎల్ అర్ 15, సప్తగిరి ఎంటర్ప్రైజెస్ 57 , క్వెస్ కార్ 36, ఏడికో 16 ,టీవీఎస్ 15, బ్లూ ఓషన్ 34, సి ఐ ఐ 10, మదర్ సన్ 7 వెరసీ 283 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత.. రూ.3.65 లక్షల విలువైన 8 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

రెండు మినీ వ్యాన్లు సీజ్, నలుగురిపై 6ఏ కేసులు నమోదు





ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి అక్రమంగా తరలిస్తున్న రెండు మినీ వ్యాన్లను అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలంలో విజిలెన్స్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సీజ్ చేశారు. ఈ ఘటనలో సుమారు రూ. 3.65 లక్షల విలువైన 131 బస్తాల్లో ఉన్న దాదాపు 8 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నలుగురు వ్యక్తులపై 6ఏ కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ టి. నాగ వెంకటరాజు, రావులపాలెం మండల సరఫరా అధికారి (ఎంఎస్‌వో) పి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ఈ అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. రావులపాలెం జాతీయ రహదారిపై ఒక మినీ వ్యాన్‌ను, రావులపాడు గ్రామ పరిధిలో మరో మినీ వ్యాన్‌ను అధికారులు తనిఖీ చేసి పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 131 బస్తాల రేషన్ బియ్యంతో పాటు రెండు వాహనాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి, అక్రమ రవాణా వెనుక ఉన్న ముఠాపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఎస్సీ పేటకు అభివృద్ధి ఎప్పుడో? అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అసంపూర్తి భవనాలు





- ఎస్సీ పేటలో ఏ పని మొదలైనా అసంపూర్తే!
- గ్రామానికి దిష్టిబొమ్మల్లా నిలిచిన అసంపూర్తి భవనాలు
- అద్దె ఇంట్లోనే అంగన్వాడీ నిర్వహణ, నీటి సమస్యకు పరిష్కారం కరువు
- భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజల డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నా, ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామం ఎస్సీ పేటలో మాత్రం ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పని మధ్యలోనే ఆగిపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. శంకుస్థాపనలు ఘనంగా జరిగినా, నిర్మాణాలు మాత్రం అసంపూర్తిగానే మిగిలిపోతుండటంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2014–19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించినప్పటికీ, అవి పూర్తికాక అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించే అంగన్వాడీ కేంద్రం నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. నిర్మాణంలో ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకుని పునరావాస కేంద్రాన్ని తలపిస్తోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. అనంతరం 2019–24 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే అవి కూడా పూర్తికాక గ్రామ మధ్యలో అసంపూర్తి నిర్మాణాలుగా మిగిలిపోయాయి. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే స్థితికి తీసుకురాలేకపోవడం పట్ల గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**దాహార్తిని తీర్చని వాటర్ ట్యాంక్**

తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ పేట ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టినా, అది కూడా మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో వేసవి కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. శంకుస్థాపన రాయికే పరిమితమైన డ్రైనేజీ ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో సతమతమవుతున్న ఎస్సీ పేట ప్రజలకు గత ప్రభుత్వ హయాంలో ఆశలు కలిగించిన డ్రైనేజీ ప్రాజెక్టు శంకుస్థాపన రాయికే పరిమితమైంది. పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా.. ప్రజాప్రతినిధుల చిన్నచూపా?**

ప్రభుత్వాలు మారుతున్నా, పరిస్థితులు మారడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపమా, లేక గ్రామంపై చిన్నచూపా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన గ్రామ పంచాయతీగా ఉన్న ఎస్సీ పేటకు కనీస మౌలిక సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందకపోవడం విచారకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పూర్తి చేయండి – ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి**

అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రం, గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, వాటర్ ట్యాంక్ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్సీ పేట ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. శంకుస్థాపనలతో సరిపెట్టకుండా ప్రారంభించిన పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏఎంసి ఉద్యోగి పదవి విరమణ

సత్కారం చేసిన ఏఎంసీ చైర్మన్ & వైస్ చైర్మన్



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ యార్డులో యార్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన యార్లగడ్డ సత్యనారాయణ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆఫీసు స్టాంపు సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. యార్లగడ్డ సత్యనారాయణ 28 సంవత్సరాలుగా మార్కెట్ యార్డులో పనిచేస్తూ అనేక సేవలందించారని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను మెచ్చుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు వైస్ చైర్మన్ కంఠం శెట్టి శ్రీనివాసరావు లు యార్లగడ్డ సత్యనారాయణను అభినందిస్తూ శాలువ కప్పి సత్కరించారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి



తాళ్లపూడి మండల వ్యాప్తంగా ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో తహసీల్దార్ లక్ష్మీ లావణ్య బూత్ లెవల్ అధికారులతో (బీఎల్వోలు) కలిసి ఓటర్ల వివరాల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. వెరిఫికేషన్ సందర్భంగా బీఎల్వోలు అందజేసే పత్రాలను సక్రమంగా నింపి జూలై 15వ తేదీలోపు తిరిగి అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవడం ప్రజల బాధ్యత అని, ఓటు హక్కు వినియోగానికి సరైన వివరాలు నమోదు కావడం ఎంతో ముఖ్యమని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత బీఎల్వోలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన శ్రీ జి.ఎస్. రావు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కేశవరపు సూర్య భార్గవి నూజివీడు త్రిబుల్ ఐటీలో సీటు సాధించడం పట్ల కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తలారి వెంకటరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని స్వగృహానికి వెళ్లిన వారు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడం గర్వకారణమని, సూర్య భార్గవి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, పెద్దేవం మాజీ సర్పంచ్ తిరిగిపల్లి వెంకటరావు, బూత్ కన్వీనర్లు వేము రామారావు, కోడి గంగారావు, ఎండపల్లి కృష్ణార్జులు, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరరావు, వైఎస్సార్సీపీ నాయకులు నరాలశెట్టి వీర వెంకటరావు, ఎండపల్లి వీర వెంకట సత్యనారాయణ, బెజవాడ వీర్రాజు, ఇంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

## యోగాంధ్రలో భాగంగా వాడపల్లి దేవస్థానంలో యోగా శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “యోగాంధ్ర” కార్యక్రమంలో భాగంగా సోమవారం యోగా శిబిరం నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొని వివిధ యోగా ఆసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ, యోగా భారతదేశానికి ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. ఆలయ సిబ్బంది తమ విధి నిర్వహణలో మరింత చురుకుదనం, సామర్థ్యం కనబరచేందుకు యోగా ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరూ యోగా సాధనను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొని యోగా సాధన చేశారు.

## పదవి చిన్నది చేసే పనులు పెద్దవి

ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు



డి .సి చైర్మన్ ఒకప్పుడు ఇది ఒక అలంకారప్రాయమైన పదవి అసలు ఇటువంటి పదవి ఉందని కూడా చాలామందికి తెలియదు కానీ ఆ పదవి ద్వారా ఎన్నిపనులు చేయవచ్చు చూపిస్తున్నాడు ఓ వ్యక్తి .ఏలూరు జిల్లా నూజివీడు నాగార్జునసాగర్ వేంపాడు ఆయకట్టు రెగ్యులేటరీ ఎడమ కాలువ డీసీ చైర్మన్ రాపర్ల బాలకృష్ణ ముసునూరు మండలం కాట్రేని పాడు కు చెందిన ఈయన ఈ పదవి చేపట్టిన తొలి నిమిషం నుండి కాలువల పై నిత్యం సంచరిస్తూ ఎన్నో సంవత్సరాల నుండి నీళ్లు రాక గండులు పడి భూగర్భ జలాలు అడుగంటిపోయి ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను గుర్తించి ఇది అలంకార ప్రాయమైన పదవి కాదు ప్రజలు నన్ను గుర్తించి ఇచ్చిన పదవి అని నిత్యం కష్టపడుతూ వేంపాడు పరిధిలోని అన్ని మండలంలోని చెరువులు నింపుతూ గండ్లు పూడుస్తూ కాలువ కట్టలు సరి చేయిస్తూ అహర్నిశలు కష్టపడుతూ ఆ పదవికి వన్నెతెచ్చిన యువ నాయకుడు రాపర్ల బాలకృష్ణని అన్ని మండలాల ప్రజలు కొనియాడుతున్నారు. అదే నిబద్ధత కొనసాగిస్తూ తన పరిధిలోని అన్ని మండలాల భూములను సాగర్ నీటితో సస్య శ్యామలం చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 16 జూన్ 2026


# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## - : కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఎన్టీఆర్ పార్క్ దగ్గర బోటింగ్ మొదలుపెట్టాలన్నారు. అనంతపురం శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ చెక్ డ్యాంలో బోటింగ్, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని సైన్స్ సెంటర్, ఆర్కియాలజీ మ్యూజియం, శిల్పారామంలను రోజు రెండు మూడు పాఠశాలల విద్యార్థులు విజిట్ చేసేలా చూడాలని, సైన్స్ సెంటర్ లో సిఎస్ఆర్ నిధుల కింద సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయించాలని డిప్యూటీ డిఈఓకి సూచించారు. జిల్లాలో కొన్ని చారిత్రక ప్రాంతాలు, కట్టడాల గురించి ఆర్కియాలజీ శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రాచీన ప్రదేశాలలోని కోనేరులను ఆధునికరించి ప్రచారం కల్పించాలన్నారు.



కుందుర్పి కోటను అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటక హోటల్ లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గుత్తి కోటను అభివృద్ధి చేయాలని, కోటకు మెట్లు, గోకార్టింగ్ ఏర్పాటు చేయాలని, రోప్ వేను ఏర్పాటు చేయించాలని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. బుక్కరాయసముద్రం మండలం కొండమీదరాయుని దేవాలయం గిరి ప్రదక్షిణ కోసం రహదారిని ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని దేవాలయాల్లో, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని, దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఓబులమ్మ, డ్వామా పిడి సలీం భాష, ఆర్కియాలజీ ఏడి స్వామి నాయక్, నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, నగర పాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, మైన్స్ డిడి ఆదినారాయణ, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు నాగేశ్వర రెడ్డి, టూరిజం మేనేజర్ దీపక్, శిల్పారామం ఏఓ శివప్రసాద్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాళీఘాట్, జగజ్జనని ఆదిశక్తి మహాకాళీ అమ్మవారినీ దర్శించుకున్న: ఎంపీ అంబికా దంపతులు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



కోల్‌కతా నగరంలోని ప్రసిద్ధ పవిత్ర క్షేత్రం కాళీఘాట్ కాళీమాత ఆలయంలో అమ్మవారి దివ్య దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ. భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన మరియు పవిత్రమైన శక్తి పీఠాలలో ఒకటైన కాళీఘాట్, జగజ్జనని ఆదిశక్తి మహాకాళీ అమ్మవారి క్షేత్రంగా కోట్లాది మంది భక్తుల ఆరాధనను పొందుతోందన్నారు. ఆదివారం దంపతులు అమ్మవారి సన్నిధిలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ప్రార్థించానన్నారు. ఈ ఆలయం గురించి పురాణాల ప్రకారం, దేవి సతీదేవి కుడి పాదపు బొటనవేలు ఇక్కడ పడిందని విశ్వసిస్తారు. ఈ ప్రాంతం పేరు నుండే 'కలకత్తా' అనే పేరు వచ్చిందని కూడా అంటారు. ఇక ఆలయ నిర్మాణం విషయానికి వస్తే, ఇప్పుడున్న రూపం 19వ శతాబ్దానికి చెందినది. ముఖ్యంగా కాళీ పూజ సమయంలో ఇక్కడ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందుతారు.

# వయోవృద్ధులకు అన్ని విధాలా సహకరించాలి

## ఆర్టీసీ డిపో మేనేజర్ ముని రామయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులను ఆదరించి అన్ని విధాలా సహకరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ముని రామయ్య సూచించారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 60 ఏళ్లు దాటిన వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా వయోవృద్ధుల సంరక్షణ కోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత కుమారులు, కుమార్తెలపై ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఆస్తుల విషయంలోనే కాకుండా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత ఆయా కుమారులు, కుమార్తెలపై ఉంటుందని తెలిపారు. అలా ఎవరైనా చూసుకోని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. దీనికి తోడు తల్లిదండ్రుల ఆస్తులను పొందిన కుమారులు వారి బాగోగులు చూడకపోతే ఆయా ఆస్తులను రద్దు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని న్యాయ సేవకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఏవి ప్రసాద్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ తిరుమలేష్, స్టేషన్ మేనేజర్ ముస్తఫా, లోక్ అదాలత్ సిబ్బంది రాజా, పారా లీగల్ వాలంటీర్లు చంద్రకాంత్, మాళప్ప, గణేష్ కుమార్, గోపాలకృష్ణ, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీ తీర్థ స్వామీజీని దర్శించుకున్న వేణుగోపాలరావు

### -లేపాక్షికి రావాలని ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శృంగేరి శారద పీఠాధీశ్వరులు అనంత విభూషత జగద్గురువు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామిని సోమవారం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు స్వామీజీని లేపాక్షికి విచ్చేసి గ్రామ ప్రజలకు అనుగ్రహ భాషణం చేయాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఇందుకు భారతీ స్వామీజీ సానుకూలంగా స్పందించినట్లు వేణుగోపాలరావు తెలిపారు. ఇందులో భాగంగా సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి భవిష్యత్తులో కృషి చేయాలని స్వామీజీ జీ ఆశీర్వదించారు. కార్యక్రమంలో లేపాక్షి దేవాలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ,బ్రాహ్మణ సంఘం నాయకులు విద్యాసాగర్, కాశీ విశ్వనాథ్, పురోహితులు అనంత రామశర్మ, రత్నగిరి నాగేష్, సేవా మందిరం సతీష్ , సందీప్ కుమార్ శర్మ ,ఇంద్రగంటి మంజునాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం సబ్సిడీతో రైతులకు ఆర్బికేల ద్వారా విత్తనాలను అందించండి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు

ప్రజాభూమి, పుట్లూరు

వ్యవసాయ అవసరాలకు వినియోగించే డీజిల్, పెట్రోల్‌పై 90% సబ్సిడీ కల్పించాలని రైతులకు ఖరీఫ్ సీజన్లో 90% శాతం సబ్సిడీ తో వేరుశనగ విత్తనాల తో పాటు కందులు, కొర్రలు, రాగులు, ఆముదములు, మొదలగు అన్ని రకాల విత్తనాలు గ్రామ సచివాలయం పరిదిలోఉన్నటువంటి ఆర్బికేలలో ప్రభుత్వం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘాల తరఫున మా వినతి ఏమనగా, ప్రస్తుతం రైతులు వ్యవసాయం చేయడానికి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు నిరంతరం పెరుగుతుండటంతో ట్రాక్టర్లు, నీటి మోటార్లు, వ్యవసాయ యంత్రాల నిర్వహణ ఖర్చులు అధికమై రైతులపై భారంగా మారాయి. ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరిగి రైతాంగం సంక్షోభంలో ఉంది. ఈ పరిస్థితుల్లో రైతులకు ఊరటనిచ్చే విధంగా వ్యవసాయ అవసరాలకు వినియోగించే డీజిల్, పెట్రోల్‌పై 90 శాతం సబ్సిడీ అందించడం అత్యవసరంగా మారింది. కావున, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ అవసరాలకు వినియోగించే డీజిల్, పెట్రోల్‌పై 90 శాతం సబ్సిడీ కల్పించాలనే మా డిమాండ్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకునేలా చేయవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అద్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ, మండల కార్యదర్శి ఎస్. గోపాల్ యాదవ్, నియోజకవర్గం నాయకులు ఎం. చంద్రశేఖర్ యాదవ్,మండల గౌరవ అద్యక్షుడు. బుసగాని. చిన్ని కృష్ణుడు యాదవ్,మండల నాయకులు ఎం. పూలరంగడు, బి. ఓబుళరెడ్డి, రైతు సంఘం మహిళా నాయకురాలు కె.సబీనా,నాయకులు కె. చిన్న హుస్సేన్,రైతులు కుళ్ళాయిరెడ్డీ, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల యోగ ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రేపటి ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో దివ్యాంగుల కొరకు జిల్లా స్థాయికి థీమాటిక్ యోగ ప్రదర్శన కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సోమవారం మధ్యాహ్నం వివిధ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రేపటి రోజున మంగళవారం ఉదయం జరగనున్న దివ్యాంగుల యోగ ప్రదర్శన కు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నేటి సాయంత్రంలోగా పనులన్నీ ఆయా శాఖల ఆధ్వర్యంలో పూర్తి చేయాలని సూచించారు. సమాజంలో దివ్యాంగులకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని చేకూర్చడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే దివ్యాంగుల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వేదిక వద్దకు సులభతనంగా చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తాగునీరు వైద్య సదుపాయాలు కార్యక్రమం సిబ్బంది ఏర్పాటు, విద్యుత్ సరఫరా, ప్రాంగణంలో సరిపడే విధంగా తాగునీటి వసతులతో పాటు దివ్యాంగులకు చేదోడుగా సహకరించే విధంగా స్వచ్ఛంద సేవకులను తగినంతమంది వాలంటీర్లను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా భద్ర యుతంగా పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. యోగసనాలు చేసే వారికి అవసరమైన మేరకు మ్యాట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు యోగాంధ్ర - 2026 లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఒక గంట సేపు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు పారిశుధ్య పనులు చేపట్టాలని, వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా వికలాంగుల వసతి గృహాలు హోమ్స్ దివ్యాంగుల సంఘాల సభ్యులను, ఆర్డిటి విద్యార్థులను భాగస్వామ్యం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, ఆయుష్, ఐ అండ్ పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీ ఎస్పీడీసీఎల్, డీఈవో, డి ఆర్ డి ఏ, ఎస్ ఎస్ ఏ, తదితర శాఖ అధికారులకు కేటాయించిన పనులను సమన్వయంతో పూర్తిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. అనంతరం వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయంగా యోగ ప్రదర్శన కోసం పోలీస్ లైన్ లోని శ్రీ కోదండ రామాలయం కళ్యాణ మండపం, ముస్లిం కమిటీ ఫంక్షన్ హాల్ ను వివిధ శాఖ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ రామ్మోహన్, అహుడా సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్, డి ఐ పి ఆర్ ఓ బాల కొండయ్య, ఆయుష్ డా. లాల్య నాయక్, ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్, రూరల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్, డెమో నాగరాజు, ఆర్ ఐ లు తేజ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత ఓటర్ల సవరణ చేపట్టాలి

## -విధిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి -బి.ఎల్.ఓల అవగాహన సదస్సులో రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్






ఎన్నికల సవరణల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల పాత్ర ఎంతో కీలకమని, పారదర్శకంగా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ అధికారులు సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేక సవరణపై బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, బూత్ స్థాయిలో పనిచేసే అధికారులు జూలై 15వ తేదీ వరకు ఇంటింటా క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. అందులో బి.ఎల్.ఏల విధులు, బాధ్యతలు, ఎన్నికల ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాత్ర, బూత్ స్థాయి అధికారులతో సమన్వయం, ఓటరు జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్ల నమోదుకొరకు ఫారం-6 , ఫారం 7 తొలగింపులు, ఫారం 8 పోలింగ్ స్టేషన్‌లో మార్పు, ఫారం -8ఏ మార్పులు, అభ్యంతరాల పరిశీలన తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంలో బి.ఎల్.ఏల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బి.ఎల్.ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి బి.ఎల్.ఏలు, బి.ఎల్.ఓల మధ్య సమన్వయం అత్యంత అవసరమని తెలిపారు. ఎన్నికల జాబితా ఖచ్చితత్వం కోసం ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాటించాల్సిన ముఖ్యమైన నిబంధనలు, ఎన్నికల సంఘం సూచనలు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అంశాలపై వివరణ ఇచ్చారు. అనంతరం హిందూపురం అర్బన్ , రూరల్ మండలాలకు చెందిన బూత్ స్థాయి అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాలు, బి.ఎల్.ఓ.కిట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం. మహేష్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్, ఎన్నికల ఆపరేటర్ కందే బాబయ్య, నవీన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బాలయ్యను పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పోస్టల్ బాలయ్యను పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసానికి వెళ్లిన వైయస్ మనోహర్ రెడ్డి బాలయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాలయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏపీజీబీ బ్రాంచ్ ఆధ్వర్యంలో

## ప్రమాద బీమా క్లెయిమ్ పరిష్కారం: బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి

:శ్రీకాళహస్తి టౌన్




ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను విజయవంతంగా పరిష్కరించి, బాధిత కుటుంబానికి రూ. 5,00,000/- విలువైన చెక్కును అందజేశారు. కమ్మకొత్తూరు గ్రామానికి చెందిన గుడ్లూరు నరేంద్ర ఏపీజీబీ బ్యాంకులో వ్యక్తిగత ప్రమాద బీమా పథకానికి ఎన్రోల్ చేసుకోగా, ఇటీవల జరిగిన ఒక దురదృష్టకర ప్రమాదంలో ఆయన మరణించారు. దీంతో బ్యాంకు మరియు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, మృతుని నామినీ గుడ్లూరు సుమలతకు రూ. 5 లక్షల బీమా పరిహార చెక్కును ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ యన్. కామేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ యన్. కామేశ్వరరావుతో పాటు ఆర్వో స్టాఫ్ యం. శివకుమార్, హజరత్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ యం. వి. రమణయ్య, కేర్ హెల్త్ ఆఫీసర్స్ యం. లోకేశ్వర, యం. రవి మరియు స్థానిక బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను అవమానించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా ఆసుపత్రి ముందు ఆందోళన

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆశా వర్కర్లను అవమానిస్తూ, అనుచిత పదజాలంతో దూషించిన వైద్యులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సాంబశివ, జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, ప్రధాన కార్యదర్శి సౌభాగ్య, జిల్లా కోశాధికారి రమాదేవి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి రాము మాట్లాడుతూ, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముకలా పనిచేస్తున్న ఆశా వర్కర్లను అవమానించడం తగదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులను గుర్తించి, వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకొచ్చే ఆశా వర్కర్లను డాక్టర్లు బాబా బుడేన్, స్నేహ అందరి సమక్షంలోనే అవమానించారని ఆరోపించారు. మిమ్మల్ని ఇక్కడికి ఎవరు రమ్మన్నారు.. బయటకు వెళ్లండి.. మీరు తీసుకొచ్చే గర్భిణులను ఇకపై చూడము.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడటమే కాకుండా, మీ వెధవ ముఖాలు తీసుకుని వస్తే అనంతపురానికి రెఫర్ చేస్తామంటూ దుర్భాషలాడారని తెలిపారు. అంతటితో ఆగకుండా కోపోద్రిక్తులై ఎంసీహెచ్ బుక్‌ను ఆశా వర్కర్ ముఖంపైకి విసిరేశారని, ఇది ప్రభుత్వ ఉద్యోగుల గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలందించే బాధ్యత కలిగిన వైద్యులు ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు రావాల్సిన కేసులను ప్రైవేట్ ఆసుపత్రులకు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన ఆరోగ్య రంగంలో ఇలాంటి వ్యవహారాలు కొనసాగితే ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించారు. వైద్యుల అనుచిత ప్రవర్తనపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లను సమీకరించి భారీ స్థాయిలో చలో హిందూపురం కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజినమ్మ, మమత, వరలక్ష్మి తో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రాగులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం మలుగూరులో ఏర్పాటు చేసిన రాగుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నాణ్యత నిర్ధారణ విధానాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు పండించిన రాగులను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు నాణ్యమైన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కేంద్రంలో రైతుల నమోదు, తూకం, నాణ్యత పరీక్షలు, చెల్లింపుల విధానం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలను విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, సహకార సంఘం అధ్యక్షుడు శంకర్, సాగునీటి సంఘం అధ్యక్షులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గపోరుతో రగులుతున్న రాజంపేట..!

- స్థానిక సంస్థల ఎన్నికల వేళ పెరుగుతున్న అంతర్గత విభేదాలు • సీనియర్ల సాక్షిగా ఇంచార్జ్ పై అసంతృప్తి బహిర్గతం
- అధిష్టానం జోక్యం చేసుకోవాలని వినతి



ప్రజాభూమి, రాజంపేట: రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య విభేదాలు బహిర్గతమవుతుండటంతో కేడర్‌లో అయోమయం నెలకొంది. ఒకవైపు పార్టీ అంతర్గత వ్యవహారాలతో సతమతమవుతుండగా, మరోవైపు వైసీపీ గ్రామస్థాయిలో అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారిస్తూ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న అసంతృప్తి ఇప్పుడు బహిరంగ చర్చకు వస్తోంది. గతంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించడం లేదని ఒక వర్గం నాయకులు వాపోతున్నారు. ముఖ్యంగా వైసీపీ నుంచి పార్టీలో చేరిన వారికి పదవులు, అవకాశాలు ఎక్కువగా కల్పిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని ముందుండి నడిపిన నాయకులను పక్కనబెడుతున్నారని కొందరు సీనియర్లు ఆరోపిస్తున్నారు. అయితే మరో వర్గం మాత్రం పార్టీ అధిష్టానం నిర్ణయాలను గౌరవించి, నియమించిన నాయకత్వం కింద అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతోంది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని, వ్యక్తిగత విభేదాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని సూచిస్తోంది. 2019 ఎన్నికల తర్వాత ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం సమర్థంగా పనిచేసిన నాయకులకు బాధ్యతలు అప్పగించాల్సిందిగా కొందరు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే పార్టీ నియమించిన ఇన్‌చార్జి నాయకత్వంలోనే పనిచేయాలని అధిష్టానం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అసంతృప్తి వర్గం బహిరంగంగానే తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, అందరినీ కలుపుకుని వెళ్లగల సమర్థ నాయకుడికి బాధ్యతలు అప్పగించాలని కోరుతోంది. ఇదిలా ఉండగా, కూటమిలో భాగమైన జనసేన పార్టీ కూడా ప్రస్తుతం నిశ్శబ్ద వైఖరి అవలంబిస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీ కమిటీల ఏర్పాటు పూర్తయ్యే వరకు కీలక రాజకీయ నిర్ణయాలకు దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనసేనలో కూడా కొంతమేర అసంతృప్తి, నాయకత్వ లోపం వంటి అంశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి మొత్తంగా రాజంపేట టీడీపీలో కొనసాగుతున్న వర్గపోరు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పరిస్థితి మరింత ముదరకముందే పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని ఇరువర్గాల మధ్య సమన్వయం సాధిస్తేనే సమస్యకు పరిష్కారం లభించే అవకాశముందని కేడర్ అభిప్రాయపడుతోంది. ప్రస్తుతం తెలుగు తమ్ముళ్లలో మాత్రం "అధిష్టానం కలుగజేసుకుంటుందా.. లేక వర్గపోరు మరింత ముదురుతుందా?" అనే చర్చ జోరుగా సాగుతోంది.

# వైద్య రంగానికి వారధి: పారామెడికల్ కోర్సులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

సాధారణంగా 'వైద్యరంగం' అనగానే అందరికీ మొదటగా గుర్తొచ్చేవి డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్టులు మాత్రమే. కొద్దిగా అవగాహన ఉన్నవారికి ఒకరిద్దరు టెక్నీషియన్ల గురించి తెలుస్తుంది. కానీ, ఒక ఆసుపత్రి లేదా క్లినిక్ విజయవంతంగా నడవాలన్నా, రోగికి సరైన చికిత్స అందాలన్నా తెర వెనుక ఎంతో మంది పారామెడికల్ సిబ్బంది శ్రమ దాగి ఉంటుంది. వైద్యుడితో పాటు వైద్య సహాయకుడి పాత్ర కూడా నేటి కాలంలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.

వైద్యరంగంలోకి ప్రవేశించాలని ఆశ ఉండి, బైపిసి పూర్తి చేసి కూడా ఎంబిబిఎస్ లేదా బీడీఎస్ లో సీటు సాధించలేకపోయిన విద్యార్థులకు పారామెడికల్ రంగానికి మించిన అద్భుతమైన ప్రత్యామ్నాయం లేదు. ఇది ఎప్పటికీ 'రిసెషన్' (ఆర్థిక మాంద్యం) అనేదే దరిచేరని ఒక నిరంతర వృద్ధి కలిగిన రంగం.

పెరిగిన డిమాండ్ -- కోర్సులు ఎక్కడ లభిస్తాయి?

ప్రస్తుతం సమాజంలో అర్హత మరియు శిక్షణ పొందిన పారామెడికల్ సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాల్లోని కాళోజి నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (తెలంగాణ), డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (ఆంధ్రప్రదేశ్) డిగ్రీ స్థాయిలో వివిధ రకాల బీఎస్సీ పారామెడికల్ కోర్సులను అందిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో: వైజాగ్, కాకినాడ, గుంటూరు, కర్నూలు వంటి ప్రభుత్వ వైద్య కళాశాలలతో పాటు, బొల్లినేని మెడిసిన్స్ వంటి ప్రముఖ ప్రైవేట్ పారామెడికల్ కళాశాలల్లో ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

తెలంగాణలో: అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలతో పాటు కిమ్స్ , స్విమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ఈ కోర్సులు ఉన్నాయి.

అర్హత – కాలవ్యవధి: ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపుతో పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సులలో చేరడానికి అర్హులు. దాదాపు అన్ని పారామెడికల్ డిగ్రీ కోర్సుల కాలవ్యవధి నాలుగు సంవత్సరాలు ఉంటుంది.

ప్రముఖ పారామెడికల్ కోర్సులు -- కెరియర్ అవకాశాలు

వైద్యరంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కొన్ని ముఖ్యమైన పారామెడికల్ కోర్సుల వివరాలు ఇక్కడ చూద్దాం:

1. బీఎస్సీ ఆప్టోమెట్రీ టెక్నాలజీ

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అంటారు. మానవ శరీరంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన కళ్ళను పరీక్షించడంలో, దృష్టి లోపాలను గుర్తించడంలో ఈ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారు ఆసుపత్రులలో ఆప్టోమెట్రిస్ట్‌లుగా, అనుభవంతో ఆప్టోమెట్రీ టెక్నీషియన్లుగా స్థిరపడవచ్చు.



2. బీఎస్సీ కార్డియాక్ కేర్ / కార్డియో వాస్కులర్ టెక్నాలజీ

గుండె మరియు దానికి సంబంధించిన రక్తనాళాల పనితీరును పర్యవేక్షించడం ఈ కోర్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఓపెన్ హార్ట్ సర్జరీ, పేస్‌మేకర్ అమరిక, స్టెంట్లు వేసే సమయంలో ఈ నిపుణుల పాత్ర ఎంతో కీలకం. వీరు క్యాత్, ల్యాబ్ విభాగాల్లో, ఓటీ అసిస్టెంట్లుగా, కార్డియాలజీ టెక్నీషియన్లుగా మంచి ఉద్యోగాలు సాధించవచ్చు.

3. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బిపిటి)

ప్రమాదాలు జరిగినప్పుడు లేదా వృద్ధాప్యంలో శరీర భాగాల కదలికలు మందగించినప్పుడు ఫిజియోథెరపీ ద్వారా చికిత్స అందిస్తారు. ఎముకలు విరగడం, కండరాల నొప్పులు వంటి సమస్యలను వీరు నయం చేస్తారు. ఈ కోర్సు చేసిన వారికి మార్కెట్లో భారీ డిమాండ్ ఉంది. కార్పొరేట్ ఆసుపత్రులలో చేరడమే కాకుండా, సొంతంగా క్లినిక్ కూడా నిర్వహించుకోవచ్చు.

4. బీఎస్సీ అనస్తీసియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ

అనస్తీసియా టెక్నాలజీ: శస్త్రచికిత్స సమయంలో రోగికి ఎంత మోతాదులో మత్తుమందు ఇవ్వాలనే విషయంలో వైద్యునికి వీరు సహాయం చేస్తారు. మన దేశంలో లక్ష మంది జనాభాకు ఒకే ఒక మత్తుమందు వైద్యుడు ఉన్నారనే సర్వేల ప్రకారం, ఈ నిపుణులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ: ఆపరేషన్ థియేటర్‌ను సిద్ధం చేయడం, శస్త్రచికిత్సకు అవసరమైన పరికరాలను అమర్చడం, రోగిని జాగ్రత్తగా చూసుకోవడం వీరి బాధ్యత. వీరు ఓటీ టెక్నీషియన్లుగా స్థిరపడవచ్చు.

5. బీఎస్సీ ఇమేజింగ్ టెక్నాలజీ

వైద్యంలో రోగనిర్ధారణ (డయాగ్నసిస్) అత్యంత ముఖ్యం. ఎక్స్‌రే , సీటీ స్కాన్ , ఎమ్మారై వంటి ఆధునిక స్కానింగ్ ప్రక్రియలను వీరు నిర్వహిస్తారు. ఈ కోర్సు చేసిన వారు ఆసుపత్రులలో రేడియోగ్రాఫర్లుగా స్థిరపడటంతో పాటు సొంతంగా డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.

6. బీఎస్సీ రేడియో థెరపీ టెక్నాలజీ

క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో రేడియేషన్ అందించేందుకు ఈ నిపుణులు అవసరం. గ్రాడ్యుయేషన్ తర్వాత ఉన్నత చదువులు (ఎమ్మెస్సీ ,పీహెచ్డీ) చదివి మెడికల్ ఇమేజింగ్ సాంకేతిక నిపుణులుగా, రేడియేషన్ అంకాలజీ టెక్నీషియన్లుగా, మెడికల్ డోసిమెట్రిస్ట్‌లుగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడవచ్చు.

7. బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ

రోగి రక్త, మూత్ర నమూనాలను పరీక్షించి వ్యాధి తీవ్రతను, కారణాలను కనుగొనేది మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లే. శాంపిల్స్ సేకరించడం, వాటిని విశ్లేషించడం ఇందులో భాగం. ఈ రంగంలో నిరంతరం ఉద్యోగ అవకాశాలు లభిస్తూనే ఉంటాయి.

8. బీఎస్సీ రేనాల్ డయాలసిస్ టెక్నాలజీ

ప్రస్తుత కాలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. మూత్రపిండాలు చెడిపోయిన వారికి రక్తాన్ని శుద్ధి చేసే 'డయాలసిస్' ప్రక్రియను నిపుణుల పర్యవేక్షణలోనే చేయాలి. అందువల్ల ఈ కోర్సు పూర్తి చేసిన వారికి డయాలసిస్ సెంటర్లు, కిడ్నీ కేర్ ఆసుపత్రులలో విపరీతమైన డిమాండ్ ఉంది.

9. ఇతర ఆధునిక కోర్సులు

బీఎస్సీ న్యూరో ఫిజియాలజీ టెక్నాలజీ: నరాలు, కండరాల పనితీరును పర్యవేక్షించడం, న్యూరాలజిస్టులకు సహాయకులుగా పనిచేయడం.

బీఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్ టెక్నాలజీ: ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడే క్లిష్టమైన పద్ధతులపై శిక్షణ.

బీఎస్సీ రెస్పిరేటరీ థెరపీ టెక్నాలజీ: శ్వాసకోశ ఇబ్బందులు ఉన్నవారికి, వెంటిలేటర్లపై ఉన్న రోగులకు చికిత్స అందించడం.

బీఎస్సీ ట్రాన్స్‌ఫ్యూజన్ టెక్నాలజీ: బ్లడ్ బ్యాంకులు, ల్యాబ్‌లలో రక్త సేకరణ, నిల్వ, సేఫ్టీ ప్రోటోకాల్స్ మరియు రక్త మార్పిడి విధానాలను పర్యవేక్షించడం.

వీటితో పాటు బీఎస్సీ మెడికల్ రికార్డ్ టెక్నాలజీ, బీఎస్సీ ఫిజిషియన్ అసిస్టెంట్, బీఎస్సీ పెర్ఫ్యూజన్ టెక్నాలజీ వంటి మరికొన్ని కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి.

ముగింపు: గ్లోబల్ అవకాశాలు

పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వెంటనే కేవలం మన దేశంలోనే కాకుండా, విదేశాలలో (ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, యూరప్, అమెరికా) కూడా భారీ జీతాలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మానవ సేవతో పాటు సమాజంలో మంచి గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం లభించే పారామెడికల్ రంగం, నేటి యువతకు ఒక అద్భుతమైన కెరియర్ మార్గం అనడంలో ఎలాంటి సందేహం లేదు.

వ్యాస రచన: బొల్లు రామమోహన్, పోరుమామిళ్ల.

## ఎయిడ్స్ నివారణ సంస్థ మేరకు స్టెప్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు



ప్రజాభూమి ప్రతినిధి :తొట్టంబేడు

మండల కేంద్రంలోని మామిడిగుంట గ్రామం నందు ప్రజలకు ఆరోగ్యం పట్ల దీర్ఘకాలిక వ్యాధులు గురించి అవగాహన కల్పిస్తూ మొబైల్ ఐసీటీసీ క్యాంపు ద్వారా బీపీ, షుగర్, సిఫిలిస్, హెచ్ఐవి మరియు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవ్, ప్రాజెక్టు మేనేజర్ భాస్కర్ మరియు ఆరోగ్య సిబ్బంది, ఔట్రీచ్ వర్కర్స్, ఆశా వర్కర్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దేశ సమైక్యతే జనసేన లక్ష్యం - అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం: దేశ సమగ్రత, జాతీయ సమైక్యత పరిరక్షణే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ పేర్కొన్నారు. ఢిల్లీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "సేన ప్రస్థానం.. జాతీయ సమైక్యత కోసం" కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగం దేశభక్తి, జాతీయతకు అద్దం పట్టిందని ఆయన అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి అధికారం, పదవుల కోసం కాకుండా దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ముందుకు సాగుతోందని తెలిపారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే విభజన వాదాలను జనసేన ఎప్పటికీ ప్రోత్సహించదని, జాతి ఐక్యతకు విఘాతం కలిగించే శక్తులను పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీలో సమావేశం నిర్వహించడం వెనుక దేశ రాజధానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యత, రాజ్యాంగ విలువల పట్ల గౌరవం ప్రతిబింబిస్తోందని చెప్పారు. జనసేన భావజాలం రాష్ట్రాల సరిహద్దులు దాటి దేశ వ్యాప్తంగా విస్తరిస్తోందని, వివిధ రాష్ట్రాల నుంచి యువత, మేధావులు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ ప్రజల సమస్యలపై జనసేన గళం వినిపిస్తుందని, దేశ ప్రయోజనాలే పార్టీకి అత్యంత ముఖ్యమని అతికారి క్రిష్ణ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జాతీయ సమైక్యత, దేశభక్తి, ప్రజా సంక్షేమం కోసం జనసేన మరింత బలంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.

## కోడిగుడ్లపాడు గ్రామానికి బస్ సౌకర్యం కల్పిస్తాం డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశినాయన మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన పసుపులేటి సాయి ప్రసాద్ ఆహ్వానం మేరకు విందుకు హాజరైన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం టిడిపి నాయకులు కర్నాటి వెంకటరెడ్డి హాజరయ్యారు. కోడిగుడ్లపాడు గ్రామస్తులు వీరికి ఘన స్వాగతం పలికారు. మొదట సూర్యనారాయణ రెడ్డి నరసాపురంలోని తెలుగుదేశం నాయకులు కర్నాటి వెంకట రెడ్డి ఇంటికి వెళ్లి ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. అనంతరం కాశినాయన జ్యోతిక్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోడిగుడ్లపాడు గ్రామంలో పసుపులేటి సాయిప్రసాద్,గుర్రాల బాలవెంకటరెడ్డి, పిచ్చపాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పసుపులేటి సాయిప్రసాద్ మంచూరు సూర్యనారాయణరెడ్డి దృష్టి కి కొన్ని సమస్యలు తీసుకొచ్చారు. అందులో కోడిగుడ్లపాడుకు గతంలో ఆర్టీసీ బస్సు నడుస్తుండేదని, కొంత కాలం క్రితం ఆర్టీసీ అధికారులు రద్దు చేశారన్నారు. అందుకు సూర్యనారాయణరెడ్డి త్వరలో కోడిగుడ్లపాడుకు బస్సు సౌకర్యం కల్పించేలా ఆర్టిసి అధికారులతో చర్చిస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సిద్ధంగా ఉండాలని,అన్ని స్థానాలను కూటమి ప్రభుత్వం కైవాసం చేసుకునేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పామూరి బాలిరెడ్డి,చెరుకూరి రవికుమార్,కల్లూరి దుగ్గిరెడ్డి ప్రహల్లాద రెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, ఎదురు భాస్కర్ రెడ్డి, బిజీవేముల నారాయణరెడ్డి టిడిపి కోడిగుడ్లపాడు నాయకులు పిచ్చిపాటి రామకృష్ణారెడ్డి, పిచ్చపాటి యోగేశ్వరరెడ్డి, పోతుగంటి చిన్న పీరయ్య, పోతుగంటి శ్రీనివాసులు,గుర్రాల రమణారెడ్డి, అయ్యులూరి రాజారెడ్డి,తలపురెడ్డి రామగురిరెడ్డి,అయ్యులూరి చంద్రశేఖరరెడ్డి,ఆయలూరి చెన్నారెడ్డి,నల దేశి నారాయణ,నలిదేశి లక్ష్మయ్య, నవదీసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ధ్యాన మందిర నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరా పురంలోని జయమ్మ కాలనీ రింగ్ రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ధ్యాన మందిర నిర్మాణానికి హైదరాబాద్ కు చెందిన మాడెం లక్ష్మణ్ రెడ్డి, కల్పన దంపతులు సోమవారం శ్రీకృష్ణ దేవాలయంలో చైర్మన్ ఆర్ వి రమణ చేతికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ ధ్యాన మందిర నిర్మాణానికి డబ్బులు ఇవ్వడం మాకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




## చాణక్యా, నవోదయ మరియు సైనిక్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఆప్కాస్ -బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి





ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ళ స్థానిక బ్రాహ్మణ వీధిలో చాణక్య నవోదయ కోచింగ్ సెంటర్ ను మంగళవారం నాడు మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్ ద్వారా సీటు సంపాదిస్తే మంచి భవిష్యత్ ఉంటుంది అని, ఈ కోచింగ్ సెంటర్ ద్వారా భవిష్యత్ లో మరింత మంది విద్యార్థులు సీటు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ రంగాచారి, వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్ రామక్రిష్ణ, వెంగమాంబ స్కూల్ కరెస్పాండెంట్ పుల్లపు నాయుడు, పోరుమామిళ్ళ ఆర్మీ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, ప్రతాప్, మురళి, నాగరాజు, కొండయ్య, ఓబయ్య, గుండ్లూరు అహమ్మద్, రామయ్య, అల్లం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మాచుపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి -- 8 మంది అరెస్టు - రూ2.79 లక్షల నగదు స్వాదీనం

ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచుపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి నిర్వహించి 8 మందిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడిలో రూ. 2,79,060 నగదు, 52 పేక ముక్కలు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్, ప్రత్యేక పోలీసు బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పరారీలో ఉన్న అమర్నాథ్ రెడ్డి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా నిరంతరం దాడులు నిర్వహిస్తున్నామని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



## ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కడప మెయిన్ రోడ్డు లోని సుజుకి షోరూం సమీపంలో సోమవారం ఆటో డ్రైవర్ ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. అక్కడున్న స్థానిక ప్రజలు వెళ్లి బోల్తా పడిన ఆటోను పైకి లేపారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. దీనికంతటికి కారణం ద్విచక్ర వాహనాలు ఇష్టానుసారంగా నడపడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు.

## శ్రీ మానసాదేవి ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై భాకరాపేట సమీపంలోని శ్రీ మానసాదేవి ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ పూజారి శర్మ మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా శ్రీ మానసాదేవిని కొలుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మయ్యతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ వ్యాసమహర్షి పురస్కారాలకు ఎంపికయిన కాకర్ల సదాశివరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

వేముల మండలం చాగలేరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తు న్న కాకర్ల సదాశివారెడ్డి వ్యాస మహర్షి పురస్కారా నికి ఎంపిక అవ్వడం జరిగింది. హిందువుల ఆది గురువు అయినా వేద వ్యాసుని స్మరిస్తూ హిందూ ఉపాధ్యాయ సమితి గత కొన్ని సంవత్సరాలుగా వ్యాసమహర్షి పురస్కారాలు ఇస్తుంది.రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కా రాలు ఇవ్వబడతాయి. అయన ఈ అవార్డును జులై 26వ తేదీ రాజమండ్రి లో స్వీకరిస్తారు. ఈ అవార్డుకు ఎన్నికైన సదాశివా రెడ్డికి తోటి ఉపాధ్యాయులు బంధుమిత్రులు సహచరులు ఆయనకు శుభాభినందనలు తెలియజేశారు .

## ఆధార్ సంబంధించిన సేవలను వినియోగించుకోవాలి



ప్రజాభూమి,పులివెందుల

ప్రతి ఒక్కరూ ఆధార్ కు సంబంధించిన సేవలను వినియోగించుకోవాలి అని మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్, బ్యాక్ మెన్స్ అప్డేషన్ పెండింగ్లో ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు, అలాగే 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 16 17 వ తేదీలలో వై ఎస్ వి ఆర్ ఎం జూనియర్ కళాశాల, 18వ తేదీ భాష్యం ఇంగ్లీష్ మీడియం పాఠశాల, 22 వ తేది బెస్తవారిపల్లె లో ఉన్న ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ హెచ్ ఎస్ జూనియర్ కళాశాల, 23 24వ తేదీ న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రంలో నిర్వహించబడతా యని కావున ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు, ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నేషనల్ విజేత నుంచి ఇంటర్నేషనల్ క్రికెటర్‌గా డి. తేజ

ప్రజాభూమి ప్రతినిధి దొరవారిసత్రం



దొరవారిసత్రం అబాక గ్రామానికి చెందిన డీ. తేజ (19) ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నాడు. ఇటీవల నిర్వహించిన్‌ఫ్రూా నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచి తన సత్తా చాటిన తేజ, ఇప్పుడు థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ వేదికపై అడుగుపెడుతున్న తేజ విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. యువతకు ఆదర్శంగా నిలిచిన తేజ మరింత ఉన్నత స్థాయికి చేరాలని పలువురు ఆకాంక్షించారు.

## అందరివాడు పంతగానిపై ప్రజలందరి ఆశలు

ప్రజాభూమి ప్రతినిధి రైల్వేకోడూరు



రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంతగాని నరసింహ ప్రసాద్‌పై ప్రజల్లో ప్రత్యేకమైన ఆదరణ కనిపిస్తోంది. సామాజిక, సాంస్కృతిక, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, యువతకు ప్రోత్సాహం అందించడం, సామాజిక కార్యక్రమాలకు అండగా నిలవడం వంటి సేవలతో పంతగాని నరసింహ ప్రసాద్ మంచి గుర్తింపు పొందారు. ఆయన సేవలకు తగిన గుర్తింపు లభించి, మరింత బాధ్యతాయుతమైన స్థానం దక్కాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

## రేణిగుంటలో మొబైల్ డ్రగ్స్ స్క్రీనింగ్ బస్సు ద్వారా ప్రత్యేక తనిఖీలు: అవగాహన కల్పించిన పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట





యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ రోజు (సోమవారం) ఉదయం 07:20 గంటలకు రేణిగుంట మండలం తారకరామా నగర్ పోలీస్ ఔట్‌పోస్ట్ వద్ద ప్రత్యేక డ్రగ్స్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రేణిగుంట డి.ఎస్.పి. వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మొబైల్ డ్రగ్స్ స్క్రీనింగ్ బస్సు ద్వారా గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగాన్ని గుర్తించేందుకు ఈ తనిఖీలు చేపట్టారు.

## గంగమ్మ తల్లి పొంగుబాలు వేడుకల్లో కొరముట్ల శ్రీనివాసులు


ప్రజాభూమి ప్రతినిధి రైల్వేకోడూరు



రైల్వే కోడూరు మైసూరువారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో వైఎస్సార్సీపీ యువ నాయకుడు రాజబోయిన కిరణ్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన గంగమ్మ తల్లి పొంగుబాలు వేడుకల్లో వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## చంద్రగిరి లో ప్రవేటు పాఠశాలలో ఫీజుల మోత

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి




తమ పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి చదివిస్తున్న తల్లి తల్లిదండ్రులు. ప్రవేటు పాఠశాలలకు అర్హత(మౌళిక వసతులు) లేని పాఠశాలలు కూడా అధిక ఫీజులు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలు.నిబంధనలకు విరుద్దంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నా స్కూల్స్ పై చర్యలు చేపట్టకుండా నిద్రావస్థలో ఉన్న విద్యాశాఖ.ఫీజుల పట్టిక ప్రవేటు పాఠశాలల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ .ఫ్రైవేట్ పాఠశాలలు కంటే మెరుగ్గా విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాల లు.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు వారి పిల్లలను ఎందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివించలేకపోతున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువు చెప్పించే టీచర్లు పిల్లలే ఫ్రైవేట్ స్కూల్ ల లో చదువుతుంటే ఇంక మన పిల్లలకు ఎలా చెబుతారో అని కొంతమంది ఫ్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు.

## కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి విరాళం

ప్రజా భూమి ప్రతినిధి ఐరాల



పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారపు గోపి జన్మదిన సందర్భంగా ఆయన సోదరుడు టిడిపి ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు గారు 1,00,116/- రూపాయలు విరాళం చెక్కు దేవస్థానం అధికారులకు అందజేశారు.వీరికి దేవస్థానం అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## స్విమ్స్ కు రూ.1,00,116/- లు విరాళం..!

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి:



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రికి స్విమ్స్ శ్రీ బాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకానికి బెంగుళూరు నగరానికి చెందిన యస్.బి. నరేష్ బాబు మరియు బి.యన్.గణేష్ బాబు గార్ల కోరిక మేరకు స్విమ్స్ హాస్పిటల్ పేద రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిగణలోనికి తీసుకొని విరాళం అందించినట్టు తెలిపారు. దాత తరపున తిరుపతి వాస్తవ్యులు వై.రాఘువేంద్ర చేతుల మీదుగా 1,00,116/- లు విరాళాన్ని డి.డి. రూపంలో సోమవారం ఉదయం 10 గంటలకు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయంలో స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ కి అందజేశారు..స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులవతి డా॥ ఆర్.వి. కుమార్ విరాళ దాతలు యస్.బి.నరేష్ బాబు మరియు బి.యన్.గణేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఇచ్చిన విరాళాన్ని పేద రోగుల వైద్య సేవలకు ఉపయోగిస్తామని తెలియజేశారు.

## శ్రీకాళహస్తిలో కుమ్మర సత్రం, సంక్షేమ భవనానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతిపత్రం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



శ్రీకాళహస్తిలో కుమ్మర (శాలివాహన) సత్రం మరియు సంక్షేమ భవన నిర్మాణానికి దేవస్థానం లేదా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రతినిధులు తిరుపతి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం తిరునామలి రూపేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, పూర్వకాలంలో శ్రీకాళహస్తిలో కుమ్మర సమాజానికి చెందిన పెద్దలు తమ సొంత స్థలంలో అన్నదాన సత్రాన్ని నిర్వహిస్తూ భక్తులకు సేవలు అందించేవారని తెలిపారు. అనంతరం వివిధ కారణాల వల్ల ఆ సత్రం దేవస్థానానికి అప్పగించడం జరిగిందన్నారు. కుమ్మర సమాజానికి చెందిన భక్తులు, యాత్రికులకు సేవలందించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా సత్రం, సంక్షేమ భవనం అవసరమని పేర్కొన్నారు. ఈ అంశంపై రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులు సమావేశమై చర్చించి స్థానిక ప్రజాప్రతినిధులు, దేవస్థానం పాలక మండలి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేయాలని తీర్మానించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తిలోని శ్రీశ్రీ పొన్నాలమ్మ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, కుమ్మర సత్రం మరియు సంక్షేమ భవన నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించేలా దేవస్థానం పాలక మండలికి జిల్లా యంత్రాంగం సిఫార్సు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకర్ శెట్టి, నాగరాజు రెడ్డి, మోహన్, లేబాకు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: పులివర్తి సుధా రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గంలోఓటర్ల, జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ )కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు.గతంలో నియోజకవర్గంలో దొంగ ఓట్లు, నకిలీ నమోదులు, అక్రమ ఓటర్ల వ్యవహారాలపై తాము పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించామని ఆమె గుర్తు చేశారు.ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు, ఈ-మెయిల్స్, సందేశాలు పంపుతూ నిరంతరం సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి ఓటర్ల పరిశీలన కార్యక్రమంలో ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.బూత్ లెవల్ అధికారులకు సరైన సమాచారం అందించి, ఓటర్ల జాబితా ప్రక్షాళనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అందుబాటులో లేని ఓటర్లు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫారమ్ సమర్పించవచ్చు అని అన్నారు.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. చిరునామా మార్పులు, పేరు సవరణలు లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే నిర్దేశిత గడువులోపు సరిచేసుకోవాలని తెలిపారు.దొంగ ఓట్లు, ద్వంద్వ నమోదులు, అర్హత లేని ఓటర్ల నమోదు వంటి అక్రమాలకు చంద్రగిరి నియోజకవర్గంలో తావులేకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఓటర్లు అందరూ భాగస్వాములు కావాలని పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు.

## స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములు అవ్వండి..!

### -కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి..

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి:





స్వచ్ఛ తిరుపతి లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వివేకానంద కూడలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. కాలువల్లో, రోడ్ల పక్కన, కూడళ్ళలో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి నగర పరిశుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ వేదిక -తహసీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వినిపించిన భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలు, ధ్రువపత్రాల జారీ తదితర సమస్యలను తహసీల్దార్ లక్ష్మీనారాయణ శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపడుతున్నామని, ప్రతి అర్జీని నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి, నాగరాజు ఆర్ఐ నల్లయ్య, ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం పలువురు మండలంలోని ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సార్ అవగాహన సదస్సు

### - కూటమి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన చైర్మన్ మరియు జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వం ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అలానే కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ . తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప. మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు. గ్రంథాలయ చైర్మన్ గురువారెడ్డి. పట్టణ అధ్యక్షులు విజయకుమార్. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అమలులో అవగాహన లోపం.. బీఎల్ఓలు, ఓటర్లకు ఇబ్బందులు..?

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు సమాచారం. పలువురు బూత్ లెవల్ అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయి అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.కార్యక్రమం ప్రారంభానికి ముందు బీఎల్ఓలకు సమగ్ర శిక్షణ, ప్రాక్టికల్ అవగాహన, సందేహాల నివృత్తి కార్యక్రమాలు నిర్వహించి ఉంటే మరింత సమర్థవంతంగా అమలు జరిగేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇంటింటి సర్వే సమయంలో వృద్ధులు, నిరక్షరాస్యులు, అనారోగ్యంతో ఉన్నవారు లేదా పూర్తి వివరాలు తెలియని కుటుంబ సభ్యులు మాత్రమే ఇంట్లో ఉండే పరిస్థితుల్లో సరైన సమాచారం నమోదు కాకపోయే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఓటర్ల వివరాల్లో చిన్న పొరపాట్లు జరిగినా భవిష్యత్తులో సవరణల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశముందని కొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కొన్ని సంక్షేమ పథకాల అమలు సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన సిబ్బందికి తగిన అవగాహన లేకపోవడం వల్ల డేటా నమోదు, నవీకరణల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తున్నారు.ఆ పొరపాట్ల కారణంగా కొంతమంది లబ్ధిదారులు పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాల అర్హత విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇదే తరహా పొరపాట్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో జరిగితే అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి ఫారమ్‌ను నింపేటప్పుడు ఓటర్ల పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, మొబైల్ నెంబర్లు వంటి అంశాలను అవసరం ఉందని సూచించారు.బీఎల్ఓలకు దశలవారీగా శిక్షణ ఇచ్చి, స్పష్టమైన మార్గదర్శకాలు అందించి, తరచూ పర్యవేక్షణ చేపడితే పొరపాట్లను గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే ప్రజలకు కూడా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, ఓటర్ల జాబితాలో తమ వివరాలను స్వయంగా పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, పొరపాట్లకు తావులేకుండా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, బీఎల్ఓలకు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చిన అనంతరమే క్షేత్రస్థాయిలో విధులు అప్పగించాలని పలువురు కోరుతున్నారు.

## వెలుగు కార్యకలాపాల్లో అవకతవకలు.. సమగ్ర విచారణకు డిమాండ్

**పేదల సొమ్ము దోపిడీ జరుగుతోందంటూ ఎంపీడీవోకు టీడీపీ మండలాధ్యక్షుడి ఫిర్యాదు**

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలంలో వెలుగు కార్యకలాపాలు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని, పేదల సొమ్మును దోచుకుంటున్నారంటూ సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని టీడీపీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో సాయిప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.తూపిలి పంచాయతీలోని పొదుపు సంఘాల్లో జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఉద్యోగులు మరియు సంఘ సభ్యుల మధ్య ఎంపీడీవో సమక్షంలోనే తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఘర్షణ జరుగుతున్న సమయంలో ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న టీడీపీ మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వెలుగు కార్యకలాపాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పేద మహిళల పొదుపు సొమ్ము విషయంలో నిర్లక్ష్యం, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, జరిగిన ఆర్థిక లావాదేవీలపై స్పష్టత ఇవ్వాలని కోరినట్లు సమాచారం.

## ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింత మోహన్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో గిరిజన విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, హాస్టల్ గదులు, భోజనశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులతో మమేకమై వారి విద్యా పురోగతి, భవిష్యత్ లక్ష్యాలు, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ వసతి, ఆధునిక సౌకర్యాలు అందించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎకలవ్య పాఠశాలలు గిరిజన ప్రాంతాల విద్యార్థులకు వరంగా మారాయని, ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించే కార్యక్రమాలను మరింతగా చేపట్టాలని సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రహిత తిరుపతి జిల్లా లక్ష్యంగా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

● "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో యువతలో చైతన్యం. ● మాదక ద్రవ్యాల సమాచారానికి ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ -- 1972. ● డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు -- బాధితులకు పునరావాసం. ● బయో చెక్ కిట్లతో వేగవంతమైన పరీక్షలు -- ప్రజల భాగస్వామ్యంతో నిర్మూలనకు నాంది. ● గంజాయి రహిత తిరుపతి జిల్లానే లక్ష్యం -- ప్రజల భాగస్వామ్యంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా పోలీస్ శాఖ గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఏ. శ్రీనివాసులు పర్యవేక్షణలో, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రేణిగుంట సీఐ జయచంద్ర నాయకత్వంలో ఎస్సై శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది కరకంబాడి పంచాయతీ పరిధిలోని తారకరామనగర్‌లో భారీ స్థాయిలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై తిరుపతి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువతను మత్తు వ్యసనాల బారిన పడకుండా కాపాడడం, కుటుంబాలను రక్షించడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

– "మత్తుకు దూరం... ఆరోగ్యంగా ఉందాం"

కార్యక్రమంలో పాల్గొన్న యువత, విద్యార్థులు, మహిళలు మరియు స్థానిక ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో యువతలో చైతన్యం తీసుకువస్తూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు.

–ఈగల్ వ్యవస్థ -- ప్రజలకు భరోసా.

మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ గురించి ప్రజలకు వివరించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1972కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, వారికి తగిన రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

– అవగాహనతో పాటు కార్యాచరణ.

కేవలం అవగాహన కల్పించడమే కాకుండా, మత్తు పదార్థాల వినియోగదారులను గుర్తించి వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మత్తు పదార్థాలకు బానిస కావద్దని, అవసరమైతే స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకుని విముక్తి పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

– బయో చెక్ కిట్లతో వేగవంతమైన పరీక్షలు.

మత్తు పదార్థాల వినియోగాన్ని త్వరితగతిన గుర్తించేందుకు బయో చెక్ వంటి ఆధునిక స్క్రీనింగ్ కిట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా డ్రగ్స్ వినియోగదారులను వేగంగా, కచ్చితంగా గుర్తించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

– సరఫరాదారులపై ఉక్కుపాదం.

డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వ్యక్తుల ద్వారా మాదక ద్రవ్యాల సరఫరా వ్యవస్థను గుర్తించి, వాటి వెనుక ఉన్న సరఫరాదారులు, మధ్యవర్తులు, విక్రేతలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతోందని వెల్లడించారు.






– పునరావాసం -- కొత్త జీవితానికి మార్గం.

మత్తు పదార్థాలకు బానిసలైన వారిని శిక్షించడం మాత్రమే కాకుండా, వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడంపై కూడా పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గుర్తించిన బాధితులను డీ–అడిక్షన్, రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలించి, అవసరమైన వైద్య చికిత్స, మానసిక కౌన్సెలింగ్ మరియు పునరావాస సేవలు అందిస్తున్నారు. చికిత్స అనంతరం బాధితులను కుటుంబ సభ్యులతో తిరిగి అనుసంధానం చేసి, వారు సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేలా చర్యలు చేపడుతున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు.

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., సందేశం ఇస్తూ

"గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు వ్యక్తుల జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. తిరుపతి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. మాదక ద్రవ్యాల సరఫరా, రవాణా, విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు. యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునే వ్యసనాలకు దూరంగా ఉండాలి. ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించి మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి. అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి."

చివరిగా, "మత్తును వదిలిద్దాం -- ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం", "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాలతో ప్రజలు, యువత, తల్లిదండ్రులు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పూడి గ్రామంలో మూడు రోజులుగా ట్రాక్టర్ల నిర్బంధం

ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు

గతంలో ఇప్పుడు ట్రాక్టర్లు ఆపిన వ్యక్తులే ముందు ఇసుక రీచ్ లు నడిపిన వైనం అప్పట్లో భారీగా ప్రమాదాలు జరిగాయి కానీ అప్పుడు లేవని గొంతు చెయ్యి ఇప్పుడు ఎందుకులేస్తున్నాయి అని గ్రామస్తులు ట్రాక్టర్ యాజమాన్యం స్థానిక నాయకులను నిలదీస్తున్నారు

ఈ విషయంపై జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్లు జోక్యం అవసరం

శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల వ్యవహారం కలకలం రేపుతోంది. గత మూడు రోజులుగా స్థానిక టీడీపీ నాయకులుగా చెబుతున్న కొందరు వ్యక్తులు అనధికారికంగా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లను అడ్డుకుని నిర్బంధించారు.



ఏం జరిగింది: పూడి గ్రామ సమీపంలో ఇసుకతో వెళ్తున్న సుమారు 20బి25 ట్రాక్టర్లను స్థానిక నాయకులు నిలిపివేశారు. ఫోటోల్లో కనిపిస్తున్నట్లు ట్రాక్టర్లు రోడ్డు పక్కన బారులు తీరి ఉన్నాయి. ట్రాక్టర్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మేము తప్పు చేస్తే ఫైన్ వేయండి, కట్టి తీసుకెళ్తాం. కానీ ఇలా మూడు రోజులుగా ఎవరూ పట్టించుకోకుండా నిలిపేయడం ఏంటి?" అని పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులను బ్రతిమాలుకుంటున్నారు. అయితే పోలీస్ శాఖ, ఎమ్మార్వో కార్యాలయం మాత్రం "మాకు ఈ ట్రాక్టర్లతో ఎలాంటి సంబంధం లేదు. మేము కేసులు నమోదు చేయలేదు" అని సమాధానం ఇస్తున్నట్లు సమాచారం.

స్థానికుల ఆందోళన: ఒకవైపు గ్రామ నాయకులు ట్రాక్టర్లను అడ్డుకోవడం, మరోవైపు ప్రభుత్వ శాఖలు మాకు సంబంధం లేదని చేతులెత్తేయడంతో పూడి గ్రామంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇసుక అక్రమ రవాణా జరుగుతోందా, లేక అధికారిక అనుమతులు ఉన్నా ట్రాక్టర్లను అడ్డుకుంటున్నారా అనే దానిపై స్పష్టత కొరవడింది.

ట్రాక్టర్లను అనధికారికంగా నిర్బంధించే అధికారం ప్రైవేటు వ్యక్తులకు ఎవరిచ్చారు అనే ప్రశ్న స్థానికంగా వినిపిస్తోంది. రెవెన్యూ, పోలీస్ శాఖలు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, ట్రాక్టర్లు అక్రమమైతే కేసులు నమోదు చేయాలని, లేకపోతే వదిలేయాలని బాధిత యజమానులు కోరుతున్నారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.?

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం: ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో సి ఆర్ వై –బెంగళూరు వారి సహకారంతో ఏర్పేడు మండలంలో మల్టీ స్టేక్ హోల్డర్ కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న బాలకార్మికులు, బాల్య వివాహాల గురించి ప్రస్తావించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తిలో శివరాత్రి సందర్భంగా జరిగే సామూహిక వివాహాలలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రగతి సంస్థ 2009 నుంచి విశేష కృషి చేసింది. ఆ కృషి ఫలితంగా అన్ని ప్రభుత్వ శాఖల సహకారం ద్వారా గడిచిన మూడేళ్లలో ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాలేదు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం, అధికారులు అన్ని వసతులు కల్పిస్తున్న తల్లిదండ్రులలో చైతన్యం రావడం లేదు అన్నారు. వాస్తవ లెక్కలను ప్రభుత్వాల ముందు బహిర్గతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ వలసలే బాలకార్మిక వ్యవస్థకు ప్రధాన కారణం. బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా సమిష్టిగా కృషి చేద్దాం అన్నారు. లేబర్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉన్న బాలకార్మికులను రక్షించడంలో చట్టంలో పరిమితులు ఉన్నప్పటికీ అవగాహన కార్యక్రమాల ద్వారా అన్ని రంగాలలో ఉన్న బాలకార్మికులను రక్షించడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, బాలకార్మికుల సమాచారం తెలిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంపిడివో సౌభాగ్య మాట్లాడుతూ గత పాతికేళ్ళుగా ప్రగతి సంస్థ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న బాలల హక్కులకు ఎలాంటి భంగం కల్గిన ప్రగతి సంస్థ ముందుండి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తుంది అన్నారు. బడికి దూరం అవుతున్న పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. బాలల హక్కుల పరిరక్షణలో తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. మండల విద్యాధికారి దయాకర్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, విద్యాభివృద్ధి కోసం విద్యాశాఖ అమలు చేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్, తల్లికి వందనం మొదలగు పథకాల గురించి వివరించారు. ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో తమ వద్దకు ఎక్కువగా టీనేజ్ ప్రెగ్నెన్సీలు వస్తున్నాయని కేవలం మే నెలలోనే ఇలాంటివి నాలుగు కేసులు తమ వద్దకు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె నారాయణ మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో ప్రాజెక్టు పరిధిలో గత సంవత్సరం 50 మంది బాలకార్మికులను, 240 మంది డ్రాపౌట్ పిల్లలను పాఠశాలలో చేర్పించాము. 75 బాల్య వివాహాలను అడ్డుకున్నాము. ఈ ప్రాసెస్ లో సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఏర్పేడు ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాలల రక్షణలో పోలీస్ శాఖ ఎక్కడా రాజీ పడదని, తక్షణమే కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు సి ఆర్ వై – రూపొందించిన ప్రతిజ్ఞతో సమావేశాన్ని మిగించడం జరిగింది. ఈ కార్యక్రంలో ప్రగతి సంస్థ ఎమ్ ఐ ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఏర్పేడు మండల కోఆర్డినేటర్లు శిరీష, సుభాష్ చంద్రయ్య, సిబ్బంది వెంకటేష్, మురగయ్య, రాజేశ్వరమ్మ, సుమలత, కోటయ్య, లత, మోహన్ బాబు, ఏపీఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

## సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 37 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి,

ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని, నాన్-కేడర్ ఎస్పీ రాజశేఖర్ రాజు ని మరియు ఇలాగా చిత్తూరు జె.వెంకటనారాయణ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 37 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...

చీటింగ్ -- 2, కుటుంబ తగాదాలు -- 4, భర్త వేదింపులు -- 1, వేధింపులు - 4, భూ తగాదాలు -- 14, డబ్బు తగాదాలు -- 2, చిన్న గొడవలు -- 6, ఆస్తి తగాదాలు -- 4.





# గంజా, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం -రేణిగుంట,డి,ఎస్పి , శ్రీనివాసరావు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు అర్బన్ (డి.ఎస్.పి) శ్రీనివా సరావు పర్యవేక్షణలో రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీ పరిధిలోని తారకరామానగర్ లో, సోమవారంఉదయం గంజాయి,ఇతర మాదకద్రవ్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా( డీ.ఎస్పీ) శ్రీనివాసరావు,మాట్లాడుతూ యువతను నాశనం చేసే గంజాయి ,డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలపై తిరుపతి జిల్లా పోలీసులు కఠిన వైఖరిని అవలంబిస్తున్నారని తెలిపారు. యువత తప్పు ద్రోవ,పడకుండా వారి భవిష్యత్తును, కాపాడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు, విద్యార్థులకు, స్థానిక ప్రజలకు మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుష్పరినామాల గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో యువతను చైతన్యవంతులుగా ఉండాలన్నారు. డ్రగ్స్ టెస్టులో పాజిటివ్,గా నిర్ధారణమైన వ్యక్తుల ద్వారా మాదకద్రవ్యాల సరఫరా వ్యవస్థను గుర్తించి, వారి వెనుక ఉన్న సరఫరాదారులు , విక్రయదారులపై కఠిన చట్టపరమైన, చర్యలకు శిక్షఅర్హులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది , యువకులు, తారక రామానగర్,గ్రామప్రజలు పాల్గొన్నారు.




# బిజెపి,కేంద్రమంత్రి మురుగన్,తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్రన్,లను కలిసి, సత్కరించిన,బిజెపి,యువ నాయకులు.

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.

కేంద్ర మంత్రివర్యులు మురుగన్ , మరియు తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు. నాగేంద్రన్. తిరుమల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో రేణిగుంట రేణిగుంట చెక్ పోస్ట్ సర్కిల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట మండల బిజెపి ఉపాధ్యక్షులు. రాజా రాయల్ రేణిగుంట పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్. ఈ కార్యక్రమంలోజిల్లా బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి. యువ మోర్చా నాయకుడు వేణు గోపాల్ , తదితరులు పాల్గొన్నారు.



# మాజీ కౌన్సిలర్ గంగాధర మొదలియార్ చిన్న కోడలు వెన్నెల భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఆర్కే రోజ

ప్రజా భూమి ప్రతినిధి నగరి

నగరి మున్సిపాలిటీ పరిధిలోని కె.వి.ఆర్ పేట నందు మాజీ కౌన్సిలర్ గంగాధర మొదలియార్ చిన్న కోడలు వెన్నెల ఆకస్మికంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తుదిశ్వాస విడిచిన విషాద సందర్భంగా, మాజీ మంత్రి ఆర్కే రోజా వారి నివాసానికి చేరుకొని వెన్నెల భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గంగాధర మొదలియార్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెన్నెల అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# కమ్మకొత్తూరు శ్మశాన సమస్యను పరిష్కరించండి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

మండలంలోని కమ్మకొత్తూరు గ్రామానికి అనాదిగా ఉన్న శ్మశాన సమస్యను పరిష్కరించాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద కమ్మ కొత్తూరు గ్రామ ప్రజలతో కలిసి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు వీరికి మద్దతు తెలిపిన అనంతరం గంధం మణి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్ళు కావస్తున్నా నేటికీ దళితవాడలు శ్మశానాలకు నోచలేదని వాపోయారు. కమ్మకొత్తూరు గ్రామం ఏర్పడి 150 ఏళ్ళు దాటిపోతున్నా శ్మశాన స్థలం, దారి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 200 కుటుంబాల వారు అంత్యక్రియల సందర్భంగా అంతిమ కష్టాలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద స్థలాన్ని సమీకరించి, అన్ని రకాల మౌలిక వసతులు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కేవీపీఎస్ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, బాలగురవయ్య, కృష్ణయ్య, టీ.గురవయ్య, గురునాధం, రాజా, సుబ్రమణ్యం, గున్నయ్య, శివప్రసాద్, హరేరామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి మిత్రకెట్లను సరఫరా చేయాలి -ఎస్ఎఫ్ఐ

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వబడుల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే విద్యా మిత్ర కిట్లను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి చుట్టు గురవయ్య విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్ఐ నేతలు సోమవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బాబూ అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పూర్తి స్థాయిలో విద్యామిత్ర కిట్లు పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేవలం పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు మాత్రమే 50 శాతం మేర పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా యూనీ ఫామ్, బెల్టు, షూల సరఫరాకు మరో నెల రోజుల సమయం పట్టే పరిస్థితి ఉందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించాలని సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టే స్మార్ట్ కిచెన్ లకు వ్యతిరేకంగా ప్రజలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఇస్కాన్ లాంటి సంస్థలకు స్మార్ట్ కిచెన్ వ్యవస్థ అందిస్తే పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందడం కల్లేనని స్పష్టం చేశారు. గంగాధర్, భువనేష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 461 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

### -:జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ 270, సర్ఫ్ 20, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్



14, హోం 16, పంచాయతీరాజ్ 19, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ 01, ఎస్ ఎస్ ఎల్ ఆర్ 19, రూరల్ డెవలప్మెంట్ 03, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 05, ఏపీ ఎస్పీడీసీఎల్ 4, ఏపీఎస్ఆర్టీసీ 02, సివిల్ సప్లై 11, తుడా 02, ఫారెస్ట్ 03, స్కూల్ ఎడ్యుకేషన్ 09, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ 23, వాటర్ రిసోర్సెస్ 05, ఎల్ డి ఎం 01, టూరిజం 01, ఫ్యామిలీ వెల్ఫేర్ 04,



ఏపీఐఐసి 02, ఫిషరీస్ 02, ట్రైబల్ వెల్ఫేర్ 04, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 01, మెటర్నరీ హాస్పిటల్ 01, సమగ్ర శిక్ష అభియాన్ 01, టీటీడీ 01, రుయా 01, నేషనల్ హైవేస్ 02, ఆర్డబ్ల్యూఎస్ 01, హౌసింగ్ 01, ఎండోమెంట్ 07, ఎంజెపిఏపిబిసిడబ్ల్యు ఆర్ 02 మొత్తం 461 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలి - ఏపీ రైతు సంఘం



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

అన్నదాతల నడ్డి విరుస్తున్న యూరియా యాప్(ఏపీఎయిమ్స్)ను తక్షణమే రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండు చేశారు. యూరియా యాప్ కు వ్యతిరేకంగా స్థానిక ఏడిఏ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పంటల సాగులో నత్రజని లోటును భర్తీ చేస్తున్న యూరియా సరఫరాలో కేంద్రం కోత పెట్టడం సిగ్గు చేటన్నారు. కార్పొరేట్లకు వేల కోట్లు రాయితీ ఇస్తున్న మోడీ రైతులకిచ్చే యూరియాపై ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే యాప్ ను రద్దు చేసి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ఎరువుల దుకాణాల వద్ద ఎరువులు, పురుగు మందుల ధరల పట్టికను ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. నకిలీ మందులు, విత్తనాలను నిరోధించి రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలనీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీఏ రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాధం, రాజా, కే.చంద్ర, కే. సుబ్రమణ్యం, విజయమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఓటరు జాబితాల సవరణలో ప్రజలు సహకరించాలి

### -ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న బీఎల్వోలు



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని సక్రమంగా పూరించి నిర్ణీత గడువులోగా తిరిగి సమర్పించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఓటరు జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి అంశాల కోసం ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన మార్పులు ఉంటే ఫారాల్లో నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు. మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగాయాత్రి, సువిధా దివస్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో భారత విమానాశ్రయాల సంస్థ (ఏఏఐ) ఆధ్వర్యంలో యాత్రి సువిధా దివస్ కార్యక్రమాన్ని రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా నిర్వహించారు. ప్రయాణికులకు తిలకం పెట్టి ఆహ్వానం పలికిన అధికారులు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, పలు వేషధారణ,కళారూపాలతో ప్రత్యేక స్వాగతం అందించారు. రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఆటో--టాక్సీ డ్రైవర్లకు వైద్య, నేత్ర పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు విమానాశ్రయ సందర్శనతో పాటు విమానయాన,రంగంలో (కెరీర్) అవకాశాలపై అవగాహన కల్పించారు.

# సెయింట్ మేరీస్ జూనియర్ కాలేజ్ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాలలో అర్ధశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న కోటి ప్రహ్లాద్ కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో డాక్టరేట్ తో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో చాన్సలర్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకున్నారు. అర్ధశాస్త్రంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండ్ అండ్ ఫుడ్ సెక్యూరిటీ ఏ కేస్ స్టడీ ఇన్ నెల్లూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో గైడ్ ప్రొఫెసర్ కే రాధిక ఆధ్వర్యంలో పరిశోధనా పత్రం అందించినందుకు గాను డాక్టరేట్ తో గోల్డ్ మెడల్ కూడా అందుకున్నారు. గూడూరు పట్టణంలోని పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఎంతో అనుభవం ఉన్న అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఇప్పటికే ఆయన తెలుగు యూనివర్సిటీ నుండి ఎం ఏ ఆస్ట్రాలజీ, ఎంఏ ఎకనామిక్స్ లో విద్యను అభ్యసించారు. గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా జ్యోతిష్కుడుగా మంచి పేరు పొందిన వ్యక్తిగా గుర్తించబడ్డారు. ఈయనకు డాక్టరేట్, గోల్డ్ మెడల్ సాధించడంతో సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు శాలువాలతో సత్కరించి అభినందించారు.. అంతేకాకుండాఆయన అభిమానులు కూడా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సిసిలియా మాట్లాడుతూ అర్థశాస్త్రంలో పి పి హెచ్.డితో పాటు గోల్డ్ మెడల్ సాధించడం మా కళాశాలకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.




# అటెండర్ల అనుమతి లేకుండా ప్రిన్సిపల్‌ను కలవలేమా? - ఎస్‌వీ హైస్కూల్‌లో తల్లిదండ్రుల ఆవేదన

- ఎస్‌వీ హైస్కూల్‌లో అటెండర్లదే ఆధిపత్యమా?
- తల్లిదండ్రుల ఫిర్యాదులు
- ప్రిన్సిపల్‌ను కలవాలంటే అటెండర్ల అనుమతి తప్పనిసరా?
- అడ్మిషన్ల సమయంలో తల్లిదండ్రులకు ఇబ్బందులు --
- చర్యలు కోరుతున్న పేరెంట్స్
- పాఠశాలలో సందర్శకుల పట్ల వ్యవహార శైలిపై ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలోని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్.వి. హైస్కూల్ (పీపీ చావడి వీధి)లో అడ్మిషన్ల సమయంలో తల్లిదండ్రులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలకు వచ్చే తల్లిదండ్రులు ప్రిన్సిపల్‌ను లేదా ఉపాధ్యాయులను కలవాలంటే ముందుగా అటెండర్లకు తాము ఏ పని మీద వచ్చామో పూర్తిగా వివరించాల్సి వస్తోందని, అనంతరం మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్నిసార్లు సంబంధిత అధికారులను కలిసే అవకాశం లేకుండానే వెనక్కి పంపుతున్నారని కూడా చెబుతున్నారు. అడ్మిషన్ల వంటి కీలక సమయంలో ఈ తరహా పరిస్థితులు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, కొందరు తమతో అవమానకరంగా మాట్లాడుతున్నారని ఫిర్యాదులు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, తల్లిదండ్రులకు




సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నగరపాలక సంస్థకు 37 వినతులు.కమిషనర్ (ఎఫ్.ఏ.సి)-శారదా దేవి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 37వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 14మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా శివజ్యోతి నగర్ దోభిఘాట్ లో మోటార్, షెడ్ మరమ్మతులు చేయాలని, కైకాల చెరువు, శ్రీపురం కాలనీ కి రోడ్లు, భూగర్భ డ్రైనేజి ఏర్పాటు చేయాలని, రాయల్ నగర్ లో పారిశుధ్య భద్రత చర్యలు చేపట్టాలని, నీటి కనెక్షన్ లేకున్నా పన్ను వస్తోంది పరిష్కరించాలని, తిమ్మినాయుడుపాలెం, బృందావన్ కాలని లో డ్రైనేజీ కనెక్షన్లు ఇప్పించాలని, మ్యాన్ హోల్ తొలగించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, జూపార్కు రోడ్డులో తన షాపు తొలగించారు నాకు గుండె జబ్బు ఉంది ఎక్కడైనా బండి పెట్టుకుని జీవించేందుకు మార్గం చూపాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, అన్నారావు





కూడలి, సంజీవయ్య నగర్ వద్ద భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేపట్టాలని, తుడా అపార్ట్మెంట్ నందు కామన్ ఏరియా ఆక్రమించారు పరిష్కరించాలని, అమ్మ ఒడి నగదు జమ కాలేదు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# ఫిన్లాండ్ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో బాలుకు అరుదైన అవకాశం

ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లకు అంతర్జాతీయ శిక్షణ ఇచ్చే లక్ష్యంలో భాగంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఫిన్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో అమరావతిలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమం లో బాలు పాల్గొన్నారు. మూడు దశల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు శిక్షణ శిబిరంలో తెలిపారు .వెళ్లేందుకు ఎంపిక చేసిన టీచర్లకు విజయవాడలో శుక్రవారం ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. మొదటి దశలో విజయవాడలో తూర్పు విశ్వవిద్యాలయం సాంకేతిక నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నారు.రెండోదశలో ఆగస్టు 17 నుంచి 26 వరకు టీచర్లు ఫిన్లాండ్ లోని తుర్కు, రౌమా నగరాల్లో పర్యటించి అక్కడి బోధన విద్యా విధానాలను వీరు పరిశీలిస్తారు. మూడో దశలో పాఠశాలల్లో అమలు చేసే ప్రాజెక్టుల కోసం యూనివర్సిటీ ఆఫ్ తుర్కు ప్రొఫెసర్లు ఆన్లైన్లో పర్యవేక్షిస్తూ టీచర్లకు మార్గదర్శకం చేస్తారని ఎస్పీడీ వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి బాలు ధన్యవాదములు తెలిపారు. ఈ శిక్షణా లక్ష్యాలను నూరు శాతం సాధించే దిశగా కృషి చేస్తానని బాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్ట్ కోఆర్డినేటర్ వి. సతీష్ రెడ్డి, ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయండి-కలవగుంట భరత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు:

ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయండి కలవగుంట భరత్ రెడ్డి అన్నారు .మండలంలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని మార్చాలని, విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతూ సోమవారం ఆయన తొట్టంబేడు మండల విద్యాశాఖాధికారిణి భారతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ అందరి నిర్లక్ష్యం కారణంగా నేడు పేద విద్యార్థులు పాడుబడిన పాఠశాలల్లోనే చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.అధికారులు తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి, ఆగిపోయిన పాఠశాలల నిర్మాణాలను పూర్తి చేయాలి" అని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి డిమాండ్ చేశారు. "పాఠశాలల విలీనం పేరుతో విద్యాసంస్థలను మూసి వేసే పరిస్థితులు తీసుకురావడం అత్యంత విచారకరం అని అన్నారు .దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేద, నిరుపేద విద్యార్థులు చదువుకు పూర్తిగా దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. విలీన ప్రక్రియను పక్కనపెట్టి, స్థానికంగా ఉన్న పాఠశాలలను బలోపేతం చేయాలి. గత ప్రభుత్వ హయాంలో కొన్ని పాఠశాలలకు మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణాలు చేపట్టినప్పటికీ.. ఆ తర్వాత నిధుల విడుదల నిలిచిపోవడంతో ఆ పనులన్నీ అర్థాంతరంగా ఆగిపోయాయి. అసంపూర్తిగా ఉన్న ఈ నిర్మాణాల వల్ల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఉదాహరణకు మా గ్రామం రాంబట్ల పల్లి లోని ప్రభుత్వ పాఠశాల కూలిపోయే స్థితిలో ఉన్నది ..నూతన పాఠశాల మంజూరు చేసుకున్నాము ..సగం పనులు మాత్రమే పూర్తయ్యాయి ..మూడు సంవత్సరాలుగా నిర్మాణానికి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు.కావున కూలిపోయే స్థితిలో ఉన్న పాఠశాలలోనే విద్యార్థులు చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది .దీనికి తోడు పాఠశాలల విలీనం పేరుతో గొట్టిపూడి, రాంబట్లపల్లి గ్రామాలలో చదువుతున్న 3,4,5 తరగతి విద్యార్థులను ఏడు కిలోమీటర్ల దూరం ఉన్న చియ్యవరం ప్రభుత్వ పాఠశాలకు విలీనం చేశారు .అంత దూరం వెళ్లి చదువుకోలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు .ట్రాన్స్పోర్ట్ కూడా సరిగ్గా లేకపోవడంతో వారు చదువుకి ఆటంకం ఏర్పడుతుంది అని అన్నారు.ఇదే అదునుగా చూసుకొని ప్రైవేట్



పాఠశాలలు పల్లెల్లోని పేద విద్యార్థులను ఆకర్షించి తమ ప్రైవేట్ పాఠశాల చదివేలాగా ఉపయోగించుకుంటున్నారు .ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సంఖ్య ఎందుకు తగ్గిపోతుంది అని ఎంఈఓ అడిగారు .మా గ్రామంలోనే ఐదో తరగతి వరకు పాఠశాలలో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, తక్షణమే నిధులు మంజూరు చేసి ఈ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలి." అన్నారు. పేద విద్యార్థుల విద్యా హక్కును కాపాడేందుకు, వారికి సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని భరత్ రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శీను, రామ్ ,గోపి ,సతీష్ మరియు భరత్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగా జోరుగా రింగ్ రోడ్డు పనులు



ప్రజా భూమి ప్రతినిధి :పుత్తూరు

పుత్తూరు మండలంలోని తడుకు పంచాయతీలోని తడుకు, చిరుగు రాజు రాజుపాలెం రింగ్ రోడ్డు తారు రోడ్డు పనులు జోరుగా జరుగుతున్నది . ఈ సందర్భంగా రోడ్డు పనులను పర్యవేక్షించడానికి పంచాయతీ రాజ్ డి ఈ చంద్రశేఖర్ రెడ్డిగారు, ఏఈ సరవణ్య, వారి బృందం వచ్చి పరిశీలన చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీపుత్తూరు కార్యదర్శి ఆర్ వెంకటేష్,దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేసి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు, పంచాయతీరాజ్ డి ఈగారు స్పందించి త్వరలో ఈ రింగ్ రోడ్డు పనులను నాణ్యతమైన రోడ్లు వేయించి ప్రజలకు సౌకర్యంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. సిరుగు రాజుపాలెం రాజుపాలెం లో కూడా బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని ఎగువులూరు కూడా దళితవాడలో సిమెంట్ రోడ్లు వేస్తామని, త్వరలో తారు రోడ్లు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కారం సంఘం మండల కార్యదర్శి బాబు, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతు బజార్ల బలోపేతం, కొత్త రైతు బజార్ల ఏర్పాటుకు కలెక్టర్‌కు వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

రాష్ట్రంలో రైతు బజార్లను బలోపేతం చేయడం, కొత్త రైతు బజార్లను ఏర్పాటు చేయడం, మౌలిక వసతులు కల్పించడం మరియు రైతులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జనతా వారధి టీమ్ ప్రతినిధులు తిరుపతి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతు బజార్లు రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అయితే రాష్ట్రంలో రైతు బజార్ల సంఖ్య తక్కువగా ఉండటం, మౌలిక వసతుల కొరత, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాల లేమి, మధ్యవర్తుల జోక్యం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రతి మున్సిపాలిటీ, ప్రధాన మండల కేంద్రంలో రైతు బజార్లు ఏర్పాటు చేయడం, ప్రస్తుతం ఉన్న బజార్లను ఆధునీకరించడం, డిజిటల్ చెల్లింపులు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు కల్పించడం, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను అనుసంధానం చేయడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. రైతు బజార్ల విస్తరణ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు న్యాయమైన ధరలు లభించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మండలంలోని ఎస్సీ హాస్టల్ ఎదురుగా ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఓ యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు, సోమవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మొదట మృతుడి వివరాలు తెలియకపోయినా, అనంతర దర్యాప్తులో అతడిని నగరి ఉమాశంకర్ (35) గా గుర్తించారు. అతను కేవీబీ పురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారుడని పోలీసులు నిర్ధారించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ:జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవసరమైన సహాయక ఉపకరణాలను అందించడం ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక పట్టణంలోని బైరాగి పట్టెడ ఎంజీఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో సమగ్ర శిక్ష, తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల జాలి చూపడం కంటే వారిలోని ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మూడు నుండి 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవిత కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరంలో 2,056 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వివిధ రకాల భత్యాలను సమగ్ర శిక్ష ద్వారా అందించినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. అలింకో సంస్థ సహకారంతో రూ.45 లక్షల విలువైన వివిధ రకాల ఉపకరణాలను 499 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకొని తమ అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఉచిత ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం సుమారు రూ.65 లక్షల వ్యయంతో వివిధ రకాల భత్యాలను అందిస్తున్నట్లు తెలిపారు.

పంపిణీ చేసిన ఉపకరణాలు:
బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్ -- 1
హియరింగ్ ఎయిడ్స్ -- 236
సీపీ వీల్‌చైర్ విత్ కమోడ్ -- 11
క్రచ్ ఎల్బో (లార్జ్) -- 32
క్రచ్ ఎల్బో (స్మాల్) -- 4
రోలేటర్ (అడల్ట్) -- 45
రోలేటర్ (చైల్డ్) -- 27
వీల్‌చైర్ (మీడియం) -- 47
వీల్‌చైర్ (అడల్ట్) -- 65
వీల్‌చైర్ (మమత) -- 20
ట్రై వీలర్ సైకిల్ (కన్వెన్షనల్ సింగిల్) -- 11
బ్రెయిల్ కిట్స్ -- 3
టీఎల్ఎమ్ కిట్స్ (4 విభాగాలు) -- 272
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.. సి.ఐ.టి.యు డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని, సోమవారం రోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గూడూరు పట్టణం లోని లేబర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో గెలిచి రెండు సంవత్సరములు కాలం పూర్తి కావస్తున్నా,సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడంలేదని, కార్మికుల కంటి తుడుపు కోసం నాలుగు పథకాలు అమలు చేసి,చేతులు దులుపు కుశీదని, వెల్ఫేర్ బోర్డులో కార్మికులకు, ఇవ్వవలసిన డబ్బులు ఇప్పటికీ 18 లక్షల కోట్ల రూపాయలు ఖజానాలో ములుగుతూ ఉందని, ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా తీసి కార్మికులకు ఖర్చు చేసిన పాపాన పోలేదని, ప్రమాదాలు జరిగి మరణించిన వారు, వికలాంగులుగా మారిన వారు, కార్మికుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్న వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని, వెంటనే బిల్డింగ్ వర్కర్స్ అందరికీ చట్ట ప్రకారంగా రావలసిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు హామీ ఇచ్చి ఈ మాట తమ ఉమ్మడి పార్టీల "మేనిఫెస్టోలో "భద్రంగా పొందుపరిచారని,అయినప్పటికీ ఇప్పటివరకు సంక్షేమ పథకాలు గురించి ఊసేలేదులని, భవన నిర్మాణ సంఘ కార్మికులు పలుసార్లు సంక్షేమ పథకాలు ఇవ్వమని అడిగినా వాటి గురించి పట్టించుకునే నాధుడే లేరని,మరొక పక్క పరుగు రాష్ట్రాలైన తమిళనాడు,కర్ణాటక, తెలంగాణ,కేరళ రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేస్తున్నారని, మరియు అదనంగా కొత్త పథకాలు కూడా ప్రారంభించడం జరిగింది. గతంలో భవన నిర్మాణ కార్మికుల సెప్టెంబర్ నెల ముందు ప్రమాదంలో మరణించిన వారికి ఐదు లక్షల ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు అనారోగ్యం అంగవైకల్యం చెందిన కార్మికులకి రెండు లక్షల ఇవ్వాలని, గతంలో అమలు చేసిన ప్రమాద మరణానికి ఇచ్చే ఆర్థిక సహాయం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు ఇవ్వాలి,వాటితో పాటు సహజ మరణానికి మట్టి ఖర్చులు కుమార్తె పెళ్లి, కానుక ప్రసూతి ఖర్చులు ఇవ్వాలని,60 సంవత్సరాల నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేలు రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం లేబర్ కార్యాలయం సీనియర్ సహాయకులు ఈ.లక్ష్మీప్రసన్నకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం గౌరవాధ్యక్షులు పుట్టా శంకరయ్య, కార్యదర్శి ఎస్.డి.రఫీ,కమిటి సభ్యులు గండికోట మధు,పి.రాజు,బి.లక్ష్మయ్య, డి.సుధాకర్, డి.మునిరెడ్డి,ఎస్.డి.హాసిన్, పి.శ్రీనివాసులు నాయకులు జోగి శివకుమార్,బి.వి.రమణయ్య, ఎంబేటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెచ్. పి. వి. టీకా పంపిణీ గడువు మరో 3 నెలల పొడిగింపు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
విద్యా సంస్థల పునః ప్రారంభం దృష్ట్యా ఇంకా మిగిలిన వారికి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం(హెచ్ పి వి) వాక్సినేషన్ కార్యక్రమాన్ని 3నెలలు పొడిగించినందున 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు పూర్తి కానటువంటి బాలికలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేణిగుంట హెల్త్ సూపర్వైజర్ కామరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ తేజస్విని ఆదేశాలమేరకు రేణిగుంటలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు (హెచ్ పి వి)వాక్సిన్ పై హెల్త్ సూపర్వైజర్ కామరాజు అవగాహన కల్పిస్తూ ఎటువంటి భయం,ఆందోళన అక్కర్లేదని, సంకోచం లేకుండా ముందుకు రావాలని అర్హులైన బాలికలు తమ తల్లి తండ్రులకు కూడా తెలియజేసి వాక్సినేషన్ పొందాలని విజ్ఞప్తి చేశారు.గర్భాశయ ముఖ ద్వార కాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) కేసుల నిరోధానికి చేపట్టిన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్. పి. వి.) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మూడు నెలల పాటు ఆగస్టు నెల వరకు ప్రభుత్వం పొడిగించినందున, 14 ఏళ్ల (14వ పుట్టినరోజు పూర్తి చేసుకుని 15వ పుట్టిన రోజులోనికి ఇంకా అడుగుపెట్టని) బాలికలకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి (హెచ్ పి వి)టీకా వేస్తున్నామని తెలిపారు. ఈ కేటగిరిలో రేణిగుంట మండలంలో సుమారు 410 మంది అర్హులైన బాలికలు ఉండగా 355 మందికి టీకాలు వేసి 87% సాధించినట్లు సూపర్వైజర్ కామరాజు వెల్లడించారు.విద్యా సంస్థలు ప్రారంభం అయినందున మిగిలిన బాలికలకు త్వరగా టీకా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశించారని,టీకా వేయించుకునేందుకు సందిగ్ధంలో ఉన్న వారికి అవగాహన కల్పించాలని స్పష్టంచేశారని, రియాక్షన్ కేసులేవీ నమోదు కాలేదని, ప్రభుత్వం పొడిగించిన గడువు ప్రకారం ఆగస్టులోగా టీకా పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. టీకా వేయించుకున్న వారిలో ఎటువంటి అనారోగ్య సమస్యలు కనిపించలేదని వేయించుకున్న బాలికలచేత వేయించుకోని బాలికలకు చెప్పించి (హెచ్ పి వి)వాక్సినేషన్ పై అవగాహన కల్పించారు.టీకా ఇచ్చిన అనంతరం బాలికలు సదరు కేంద్రాల్లోనే 30నిమిషాలు పాటు వేచి ఉంటున్నారని, ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసులు నమోదు కాలేదని కూడా పేర్కొన్నారు.ఈ టీకా అత్యంత సురక్షితమని, ప్రభావవంతమైనదని బాలికల భవిష్యత్ కు బంగారు బాటగ హెల్త్ సూపర్వైజర్ కామరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శ్రీమతిశ్యామల, ఎఎన్ఎం రేవతి, హెల్త్ అసిస్టెంట్ మునివెంకటప్ప, ఆశాకార్యకర్తలు శివమ్మ, శాంతి,శివనాగలక్ష్మి, విమల,సులోచన ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 'సార్' ప్రక్రియపై సమీక్ష సమావేశం

### - ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ గురుమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 'సర్' ప్రక్రియ పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అంశాలు మరియు పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,సార్ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, దీనిని క్షేత్రస్థాయిలో పూర్తి పారదర్శకతతో, సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ''నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ఈ ప్రక్రియ సజావుగా సాగడానికి నిరంతరం అందు బాటులో ఉండాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుంది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఎంతో చురుగ్గా పనిచేస్తున్నాయి. ఇదే ఉత్సాహంతో ఈ ప్రక్రియను విజయ వంతం చేసి, ప్రజలకు పూర్తి స్థాయిలో అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశీలకులు మరియు రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గున్నేరి కిషోర్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, నాగార్జున రెడ్డి, బత్తి శెట్టి, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ కోగిలి సుబ్రహ్మణ్యం, కాపులూ రి వెంకీ కంట ఉదయ్ కుమార్, మున్నా రాయల్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, అస్లాం, పసల కృష్ణయ్య, జనార్దన్ యాదవ్, మధు మోహన్ రెడ్డి, మునిరాజ, వెంకటేశ్వరులు నాయుడు, గురునాధం అంకయ్య, వేణు తదితర వైయస్సార్సీపీ శ్రేణులు, లీగల్ సెల్ టీం. రిటైర్డ్ టీచర్ పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ యువ నాయకుడు ఊరందూరు బాలాజీ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్
తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) యువ నాయకులు ఊరందూరు బాలాజీ జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకుల మధ్య అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఊరందూరు బాలాజీ సమక్షంలో ముఖ్య నాయకులు, యువత మరియు అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సోషల్ మీడియా వేదికగా కూడా టీడీపీ శ్రేణులు, పార్టీ ముఖ్య నేతలు ఆయనకు శుభాకాంక్షల వర్షం కురిపించారు.బాలాజీ పుట్టినరోజును పురస్కరించుకుని కేవలం హంగామాకే పరిమితం కాకుండా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.స్థానిక టీడీపీ నాయకులు , రాష్ట్ర బీసీ సంక్షేమ నాయకులు ఈ వేడుకల్లో స్థానిక తెలుగు యువత, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బాలాజీ కి గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు రాజకీయాల్లో ఆయన మరింత చురుకైన పాత్ర పోషించాలని అందరూ ఆకాంక్షించారు.

# లింగనిర్ధారణ నిషేధ చట్ట ఉల్లంఘనపై సమాచారం కొరకు టోల్ ఫ్రీ నంబర్

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. వి బాలకృష్ణ నాయక్



ప్రజాభూమి ప్రతినిధి: తిరుపతి
ఆడ శిశువుల సంరక్షణ కొరకు భ్రూణహత్యల నివారణకై అమల్లో ఉన్న పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 18002332447 ను ఏర్పాటు చేసిందని ,పీసీపీఎన్డీటీ చట్టాన్ని ఉల్లంఘించేవారి గురించి సమాచారం ఇచ్చేందుకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తి గోప్యనంగా ఉంచుతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా, వీ.బాలకృష్ణనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.గర్భంలో పెరిగే శిశువు ఆడా, మగా అని చెప్పడం, లింగనిర్ధారణ సేవలను ప్రచారం చేయడం, ప్రోత్సహించడం చట్ట విరుద్ధం.ఇటువంటి కార్యకలాపాలు సమాజంలో లింగ అసమానత్వాన్ని పెంచి ఆడ శిశువుల జనన నిష్పత్తిని తగ్గిస్తాయి.ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అమల్లో ఉన్న పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయుడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. కావున పై చట్ట ఉల్లంఘన గురించి ప్రజలెవరైనా 18002332447 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని ,అందిన ప్రతి ఫిర్యాదును అధికారులచే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ తెలిపారు.

# గమల్లపాలెంలో అంగన్వాడీ కేంద్రం పిలుస్తోంది కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
జూన్ ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఈరోజు గూడూరు ప్రాజెక్టు పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్ నందలి గమళ్ళపాలెం అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ యస్.కె. మహబూబి అంగన్వాడీ కేంద్రాలు పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడీ కేంద్రాలని మూడు సంవత్సరాల నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలని పిలుపునిచ్చారు. పునాది బాగుంటే పిల్లలు భవిష్యత్తులో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని,అదే విధంగా పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అనుబంధ పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ నిర్వహిస్తారని తల్లులకు అవగాహన కలిగించారు. సూపర్వైజర్ సుజన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సురక్షితమైన ప్రేమపూర్వకమైన వాతావరణం లో పిల్లల సర్వతో ముఖ అభివృద్ధి జరుగుతుందని, ఈ సేవలు ఉచితంగా అందించబడతాయని, కావున మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అంగన్వాడీలో చేర్పించాలని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త సాలిరత్నం సహాయకురాలు శోభ, తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంకమ్మగుడి అంగన్వాడీ కేంద్రం లో కార్యకర్త ఉమ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
,గూడూరు పట్టణంలోనే రాజా వీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, జూన్ 24 తేదీ నుంచి జులై 4వ తేదీ వరకు జరగబోయే,28వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గూడూరు శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి ,డాక్టర్ పాశం సునీల్ కుమార్ నివాసంలో వారి చేతుల మీదగా బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రిక,విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతో దేవస్థానం, చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులు ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా జరిపించవలసిందిగా, దేవస్థానంలో జరిగే కార్యక్రమాలు దగ్గరుండి పర్యవేక్షించవలసిందిగా,, చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులకు తెలియజేశారు,, ఈ సందర్భంగా చైర్మన్, మరియు ధర్మకర్త మండలి సభ్యులు మాట్లాడుతో,, దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలకు శాసనసభ్యులు ని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని చెప్పారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కంటి రామ్మోహన్ రావు, కార్యనిర్వహణాధికారి రవికృష్ణ,ధర్మకర్త మండలి సభ్యులు, పేపళ్ల అమరయ్య నాయుడు , మంగళపూర్ గోపాల్ ,పర్వతాల నాగేంద్ర, కొమ్మా రవీంద్రబాబు, ఓబిలి బాబు,సాయి కృష్ణ, మునికోటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారులి

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి,
గూడూరు,
నెల్లూరు జిల్లాలోని గూడూరు మరియు నెల్లూరు డిస్ట్రిక్ట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం గూడూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం నందు గూడూరు ఎతీజూం నాయకులు, రాష్ట్ర కార్యద ర్శి వంగపురి పెంచలయ్య మాదిగ ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఆ యొక్క కార్యకర్త సమా వేశం జరుపుటకు కారణం జూలై7 ఎతీజూం పురుడు పోసుకున్నటువంటి ప్రకాశం జిల్లా ఈధుముడి గ్రామం నందు 32వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయడంలో భాగంగా ఆ యొక్క కార్యక్రమానికి గూడూరు నుండి వేలాదిగా తరలి రావాలని పిలుపునిస్తూ ఎమ్మార్పీఎస్ గూడూరు డివిజన్ కమిటీ తెలియజేస్తుంది.పై కార్యక్రమానికి హాజరైనటువంటి వారు నెల్లూరు జిల్లా బెల్లంకొండ గోపి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలగట్ల రమేష్ మాదిగ.ఎతీజూం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల సుధాకర్ మాదిగ.గూడూరు డివిజన్ స్థాయి అధ్యక్షులు గోవిందు వినోద్ కుమార్ మాదిగ. వీతీజూం గూడూరు నియోజకవర్గ ఇంచార్జి బట్టేపాటి వంశీ మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ మాదిగ..ఎతీజూం సీనియర్ నాయకులు ధార రమణయ్య మాదిగ, కుంచం లక్ష్మయ్య పాల్గొన్నారు.

# భూములకు హద్దులు చూపించాలి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
నెల్లూరు జిల్లా గూడూరు ఆర్డీవో కి ఏపీ ప్రజా కుల సంఘాల ఐక్యవేదిక మరియు బీఎస్పీ పార్టీ. ఆధ్వర్యంలో చిల్లకూరు మండలం కడివేడు రెవెన్యూ పరిధిలోని చుట్టుగుంట. పట్రగుంట తెలుగుగంగకాలువపరిదిలో 13 మంది లబ్ధిదారులకు గతంలో సాగుభూములు ఒక్కొక్క లబ్ధిదారులకు రెండున్నర ఎకరాల చొప్పున మంజూరు చేశారని అర ఎకరా చొప్పున టోల్గేట్ పక్కన తూర్పు దిక్కున మంజూరు చేశారని అవి హద్దులు కూడా చూపించారని మొత్తం ఒక్కొక్కరికి మూడు ఎకరాలు చొప్పున తమ పెద్దల కాలంలో మంజూరు చేసి ఉన్నారని 2012 సంవత్సరం నుంచి నేటి వరకు తమకు పూర్తి హద్దులు చూపించలేదని సర్వే రాళ్లు నాట లేదని ఏపీ లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా ఫైల్ నెంబర్ 2911/2012/2017.ఎ1 ప్రకారం ఏపీ లోకాయుక్త వారు హద్దులుచూపిన ఎనిమిదిమందీ లబ్ధిదారులకు పట్టాలు పాస్ పుస్తకాలు మంజూరు చేయమని వాళ్ళకి పూర్తి హద్దులు చూపించమని అలాగే మిగిలిన ఐదు మందికి భూములు గాని తెలుగు గంగ కాలవలో కోల్పోయి ఉంటే అదే ఏరియాలో ఖాళీ భూములు మంజూరు చేసేందుకు గైరవ గూడూరు ఆర్డీవోకీ దరఖాస్తు చేసుకొవాలనీ మిగిలిన 5 మందికి భూములు చూపించి పట్టాలు పాస్ పుస్తకాలు మంజూరు చేయమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది కానీ జిల్లా కలెక్టర్ గారు గూడూరు ఆర్డీవో మండల తాసిల్దారు చిల్లకూరు వారు మండల సర్వేయర్ గారికి ఈ 13 మందికి లబ్ధిదారులకు భూములు పూర్తిస్థాయి హద్దులు చూపించమని భూకబ్జాదాలను తొలగించమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందికానీ. మండల సర్వేయర్ గానీ కడివేడు సచివాలయం సర్వేయరు గానీ గత రెండు నెలలుగా ఈ 13 మంది లబ్ధిదారులకు హద్దులు చూపించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం గా ఉన్నారని కావున దయచేసి ఈ 13 మందికి పూర్తిగా భూములు హద్దులు చూపించి పట్టాలు పాస్ పుస్తకాలు మంజూరు చేయవలసిందిగా ఆర్డీవో కీ మనవి చేయడం జరిగింది గూడూరు ఆర్డీవో గారికి మనవి చేసిన వారిలో ఎల్వి సుబ్బయ్య ఏపీ ప్రజా కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బీఎస్పీ పార్టీ గూడూరు టౌన్ అధ్యక్షులు జి వెంకటేశ్వరరాజు భూముల లబ్ధిదారులు నాసిన కేశవులు పి చెంచు రత్నం సుండు పద్మమ్మ మంగలపూర్. రత్నయ్య మందా రమణయ్య సూళ్లూరు సంపూర్ణమ్మ కంటేపల్లి రమణయ్య ఎల్లసిరి సుబ్బయ్య శ్రీపతి శ్రీనివాసులు తదితరులు గూడూరు ఆర్డీవో గారికీ తమకు న్యాయం చేయమని కోరటం జరిగిందీ.

ప్రజాభూమి

జనరల్

మంగళవారం, జూన్ 16, 2026

12

# రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయంతో పని-చేయాలి

**–జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**
**కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం**
**ప్రాణాలు కాపాడేందుకు అన్ని శాఖలు నడుం బిగించాలి**
**బ్లాక్‌స్పాట్లను గుర్తించి, తక్షణమే సరిదిద్దండి**
**వచ్చే సమావేశం నాటికి జాతీయ రహదారులపై లైట్లు వెలగాల్సిందే**
**అధికారులకు కలెక్టర్ సీరియస్ హెచ్చరిక**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లాలో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే తాటిపైకి వచ్చి, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను గట్టిగా ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 'జిల్లా రహదారి భద్రత కమిటీ' సమీక్షా సమావేశం అత్యంత ప్రాధాన్యతతో జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలో 2026 జనవరి నుండి మే నెల వరకు జరిగిన రహదారి ప్రమాదాల గణాంకాలను కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. పోలీసు శాఖ సమర్పించిన నివేదికల ప్రకారం.. ఈ ఏడాది మొదటి ఐదు నెల్లలో జరిగిన ఘోరాల వివరాలు ఇలా ఉన్నాయి:ప్రమాదాల 'చిట్టా'.. కలవరపెడుతున్న గణాంకాలు!ప్రమాదాల రకంసంఖ్య మొత్తం రహదారి ప్రమాదాలు277ప్రాణాంతక ప్రమాదాలు115ప్రాణాంతకం కాని ప్రమాదాలు 162 మరణించిన వారి సంఖ్య121గాయపడిన బాధితులు305మే నెలలోనే 66 ప్రమాదాలు.. 30 మంది మృతి!ఒంటరిగా మే నెలలోనే జిల్లా వ్యాప్తంగా 66 రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా, 30 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. ద్విచక్ర వాహనాలు, కార్లే ప్రధాన శత్రువులు! వాహనాల వారీగా ప్రమాదాలను విశ్లేషించగా షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. నమోదైన ప్రమాదాల్లో ద్విచక్ర వాహనాలు 113 ప్రమాదాలతో టాప్‌లో నిలిచాయి. కార్లు, జీపులు, ట్యాక్సీలు, వ్యాన్లు 73 ప్రమాదాలతో రెండో స్థానంలో ఉన్నాయి.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చూడాలని, అతివేగాన్ని అడ్డుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.జాతీయ రహదారులపైనే 'మృత్యుపాశాలు'!రోడ్ల వారీగా చూస్తే జాతీయ రహదారులే రక్తసిక్తమవుతున్నాయి.జాతీయ రహదారులు: 138 ప్రమాదాలు – 64 మంది మృతి – 167 మందికి గాయాలు.ఇతర రహదారులు: 90 ప్రమాదాలు.రాష్ట్ర రహదారులు: 49 ప్రమాదాలు.జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 'బ్లాక్‌స్పాట్లను' గుర్తించి తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల అథారిటీ (NHAI), రోడ్లు భవనాల (R&B) శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.లైట్లు వెలగకపోతే ఉపేక్షించేది లేదు! కలెక్టర్ సీరియస్ హెచ్చరికరాత్రివేళల్లో జాతీయ రహదారులపై చీకటి కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదంటూ ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు."రాత్రి వేళ ప్రమాదాల నివారణకు అవసరమైన వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు, రిఫ్లెక్టివ్ సిగ్నేజ్, హెచ్చరిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలి. వచ్చే సమావేశం నాటికి జాతీయ రహదారులపై చీకట్లు తొలగి, లైట్లు వెలగకపోతే అధికారులను ఉపేక్షించేది లేదు." అని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న ముఖ్య అధికారులు:ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ వీవీ నాయుడు, జిల్లా రవాణా అధికారి ఎస్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, మచిలీపట్నం నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జాతీయ రహదారుల అథారిటీ ప్రతినిధులు, రాష్ట్ర రహదారులు, పోలీసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.







రైతులకు గుడ్ న్యూస్

## యూరియా నిల్వలు పుష్కలం.. ఆందోళన వద్దు!

**ఎఫ్.ఎఫ్.ఎస్ (FFS) రైతు యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ**
**కృష్ణా జిల్లాను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన కేంద్రం**
**తోట్లవల్లూరు రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ డి.కె. బాలాజీ**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లాలో రైతులకు అవసరమైనంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం రైతులెవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ స్పష్టం చేశారు. సోమవారం మధ్యా హ్నం ఆయన తోట్లవల్లూరు మండలంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 'ఎఫ్.ఎఫ్.ఎస్ రైతు యాప్' ద్వారా ఎరువుల వాడకంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని, రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెల్లడించిన ముఖ్యమైన అంశాలు:పైలట్ ప్రాజెక్ట్‌గా కృష్ణా జిల్లా: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే తొలిసారిగా కృష్ణా జిల్లాను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి, ఎఫ్.ఎఫ్.ఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీని ప్రారంభించింది.నమోదు తప్పనిసరి: ఏపీఎఫ్ఆర్ (APFR) పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ జరుగుతుంది. రైతులు తమకున్న అన్ని సర్వే నంబర్ల వివరాలను కలిపి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. కొత్త యాప్ విధానానికి అలవాటు పడేవరకు రైతులు ఓపిక పట్టాలని కలెక్టర్ కోరారు.ముందస్తు కొనుగోళ్లకు నో: ప్రస్తుత సీజన్‌తో పాటు వచ్చే సీజన్‌కు కూడా ఇప్పుడే ముందస్తుగా యూరియా కొనుగోలు చేయడానికి వీల్లేదు. అందరికీ ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తాం.లంక, దేవాలయ భూముల సమస్యపై స్పందన:లంక భూములు, దేవాలయ భూములను ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నామని, యజమాని ఓటీపీ (OTP) రావడం లేదనే సమస్యను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ.. పూర్వం జమీందారుల ఆధీనంలో ఉన్న ఈ భూముల జాబితాకు సంబంధించి ప్రత్యేక వెసులుబాటు కోసం ఢిల్లీకి (కేంద్ర ప్రభుత్వానికి) వివరాలు పంపామని, అక్కడి నుంచి అనుమతి రాగానే సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు.నానో ఎరువులకు, యూరియాకు లంకె పెట్టొద్దు!రైతులకు నానో ఎరువులను, యూరియాను ముడిపెడుతున్నారన్న ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించారు. నానో ఎరువులకు, యూరియాకు ఎలాంటి సంబంధం లేదని, రెండింటినీ లంకె పెట్టవద్దని యూరియా కంపెనీ ప్రతినిధులను హెచ్చరించారు. అలాగే పసుపు, కంద, చెరకు, అరటి తోటలకు కాంప్లెక్స్ ఎరువులు ఇవ్వాలన్న రైతుల విజ్ఞప్తిపై స్పందిస్తూ.. శాస్త్రవేత్తల సిఫారసుల మేరకు ఎకరాకు ఎంత అవసరమో అంత మేర అర్హత గల ఎరువులను తప్పకుండా పంపిణీ చేస్తామన్నారు.అధిక యూరియాతో ముప్పు: కలెక్టర్ హెచ్చరిక"రైతులు యూరియాను అధికంగా వాడితే భూసారం తగ్గిపోయి, పంటలు దెబ్బతింటాయి. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి."— డి.కె. బాలాజీ, జిల్లా కలెక్టర్ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి మణి, మార్క్‌ఫెడ్ డీఎం మురళీ కిషోర్, తహసిల్దారు కుసుమకుమారి, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, విఏఏ బెన్నీ ఎమన్యుల్ తదితర అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని చిన్ని సమక్షంలో ఘనంగా పిళ్ళా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కార్యా లయంలో ఎంపీ కేశినేని చిన్ని సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ పేరిట ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ ను కట్ చేయగా ఎంపీ ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి శ్రీనివాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా పిళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ నాయకుడు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలు జరగడం తనకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. తమ నాయకుడు కేశినేని చిన్ని ఆశీస్సులు అందజేయడం సాక్షాత్తు ఆ పరమేశ్వరుని అనుగ్ర హం కలిగినంత ఆనందం తనకు కలిగినట్లు చెప్పా రు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ బొప్పన భవ కుమార్, పొలిటికల్ ఎంపీ పర్సన్ నరసింహ చౌదరి, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకట్, బీసీ నాయకులు నాని , రెల్లి యూత్ నాయకులు వడ్డాది రవి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీరు

**సమాధుల చర్చి వద్ద లీకేజీ సమస్యకు తక్షణ పరిష్కారం**
**రంగంలోకి దిగి పనులను వేగవంతం చేసిన మున్సిపల్ అధికారులు**
**45వ డివిజన్ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ పర్యవేక్షణ**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

నగర ప్రజలందరికీ పరిశుభ్రమైన, స్వచ్ఛమైన మంచినీరు అందించడమే మంత్రి కొల్లు రవీంద్ర ప్రధాన లక్ష్యమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ అన్నారు.45వ డివిజన్‌లోని సమాధుల చర్చి వద్ద మంచినీటి పైప్‌లైన్లు లీక్ కావడం వల్ల నీరు వృథాగా పోతూ, బురద నీరు వస్తోన్న విషయాన్ని ఫణి కుమార్ వెంటనే మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి తక్షణమే స్పందించారు. మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజుతో ఫోన్‌లో మాట్లాడి, యుద్ధప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో సోమవారం మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. మున్సిపల్ ఏఈ పి. జ్వాలా దీప్తితో కలిసి పి.వి. ఫణి కుమార్ ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నగరంలో కనీసం మంచినీటి పైప్‌లైన్ల నిర్వహణను కూడా పట్టించుకోలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. మంచినీటి చెరువులతో పాటు, బురదతో నిండిపోయిన ఓవర్ హెడ్ ట్యాంకులను పెద్ద ఎత్తున క్లీన్ చేయించారు. ఎక్కడికక్కడ లీకేజీలను అరికడుతూ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారు.సమాధుల చర్చి వద్ద మరమ్మత్తులు జరుగుతున్న ఈ పైప్‌లైన్ ద్వారా సుమారు 7, 8 వార్డులకు మంచినీటి సరఫరా జరుగుతుందని, అందుకే ఇక్కడ అత్యంత నాణ్యమైన పైపులు వేసి పనులు పూర్తి చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ డివిజన్ సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించినందుకు మంత్రి కొల్లు రవీంద్రకు 45వ డివిజన్ ప్రజల తరఫున ఫణి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నగరంలో మున్సిపాలిటీ ద్వారా శాశ్వతంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా మంత్రి అధికారులతో కలిసి చక్కటి ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన కొనియాడారు.



## 60 ఏళ్ల వయసులో ఏపీ లాసెట్‌లో 9వ ర్యాంకు సాధించిన బొప్పన నాగమల్లేశ్వరరావు

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



చదువుకు వయసు అడ్డుకాదని మరోసారి నిరూపిస్తూ, 60 ఏళ్ల వయసులో ఏపీ లాసెట్-2026లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించి బొప్పన నాగమల్లేశ్వరరావు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెద్దపాలపర్రు గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరరావు ఇటీవల ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్‌గా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం నరసాపురంలో ఉంటున్నారు. పదవీ విరమణ అనంతరం తనకు ఉన్న న్యాయ విద్యపై ఆసక్తితో మూడు సంవత్సరాల ఎల్ఎల్‌బీ కోర్సులో ప్రవేశం కోసం ఏపీ లాసెట్ పరీక్షకు హాజరయ్యారు.ఏపీఎస్‌సీహెచ్ఈ తరఫున తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ పరీక్షలో 100 మార్కులు సాధించి రాష్ట్రంలో 9వ ర్యాంకు పొందారు. వేలాది మంది అభ్యర్థులతో పోటీపడి సాధించిన ఈ విజయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నాగమల్లేశ్వరరావు విజయంపై విద్యావేత్తలు, న్యాయవాదులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తున్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏ వయసులోనైనా లక్ష్యాలను సాధించవచ్చని ఆయన నిరూపించారు. తదుపరి న్యాయ విద్యను విజయవాడలోని సిద్ధార్థ లా కళాశాలలో అభ్యసించే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కలెక్టర్ డీకే బాలాజి ఆదేశం

**'మీకోసం' వేదికలో అర్జీల స్వీకరణ..**
**స్పందనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**



**జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వినతుల పరిశీలన**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ప్రజల నుంచి అందే ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, ఇంచార్జ్ డిఆర్ఓ పి. పోతురాజు, డీఎస్పీ జి. శ్రీనివాసరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత శాఖల అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి అర్జిదారులకు న్యాయం చేయాలని ఆదేశించారు.మీకోసం వేదికకు వచ్చిన కొన్ని ముఖ్యమైన వినతులు1. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై చర్యలు తీసుకోండి: ఎస్ఎఫ్ఐప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, స్టేషనరీని అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై మోపుతున్న ఆర్థిక భారంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణా జిల్లా కమిటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది.స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేయాలి: ఫిట్‌నెస్ లేని బస్సులు నడపడం, పరిమితికి మించి విద్యార్థులను తరలించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు బి. పూజిత, కార్యదర్శి ఎస్. సమరం కలెక్టర్‌ను కోరారు.

2. భర్త వేధింపుల నుండి నా ఇల్లు, కుటుంబాన్ని కాపాడండిప్రభుత్వం 2005లో తన పేరున మంజూరు చేసిన డి-పట్టా నివేశన స్థలంలో ఇల్లు కట్టుకుని జీవిస్తున్నట్లు బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన వేముల తిరుపతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త దుర్వ్యసనాలకు బానిసలై, ఆ ఇంటిని విక్రయించేందుకు ప్రయత్ని స్తూ వేధిస్తున్నారని కలెక్టర్ ఎదుట వాపోయారు. ఇంటి పన్నును తన పేరుకు మార్చి, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని ఆమె వేడుకున్నారు.3. లీజు చెరువుపై అధికారుల వేధింపులు.. రక్షణ కల్పించండిబాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన బొకినాల సాంబశివరావు రంగన్నగూడెం పంచాయతీ పరిధిలోని రెండు చెరువులను మూడేళ్ల కాలానికి పబ్లిక్ టెండర్ ద్వారా దక్కించుకున్నట్లు తెలిపారు. లీజు సొమ్ము చెల్లించినా పంచాయతీ అధికారులు రశీదులు ఇవ్వలేదని, లీజు కాలం డిసెంబర్ 2026 వరకు ఉన్నప్పటికీ కొందరు అధికారులు ఇబ్బంది పెడుతున్నారని వివరించారు. ప్రస్తుతం చెరువులో రూ.10 లక్షల విలువైన చేపలు ఉన్నందున తనకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అధికారులు:ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:వైద్య, పంచాయతీ, రవాణా శాఖలు: డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, డిపిఓ ధనలక్ష్మి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ రమణరావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్.అభివృద్ధి, సంక్షేమ శాఖలు: డ్వామా, డీఆర్డీఏ పీడీలు ఎన్. శివప్రసాద్ యాదవ్, హరిహర నాథ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, హౌసింగ్ పీడీ వెంకట్రావు.ఆహార, వ్యవసాయ, బ్యాంకింగ్ శాఖలు: ఎల్డిఎం రవీంద్రారెడ్డి, డిఎస్ఓ జి. మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, మత్స్య, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు అయ్యా నాగరాజా, జ్యోతి రమణి, జే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



**ఢిల్లీ లో నిర్వహించిన "సేన ప్రస్థానం –జాతీయ సమైక్యత కోసం" కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులుసామినేని**

## దేశ ప్రయోజనాలు జాతీయ సమగ్రతకు జనసేన ఎల్లప్పుడు ప్రాధాన్యత

**ఉదయభాను**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

ఢిల్లీ వేదికగా సేన ప్రస్థానం -జాతీయ సమైక్యత కోసం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన "సేన ప్రస్థానం – జాతీయ సమైక్యత కోసం" కార్య క్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను రాష్ట్ర జనసేన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.దేశ సమగ్రత,



జాతీయ ఐక్యత మరియు జనసేన పార్టీ భావజాల విస్తరణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి, జాతీయ సమైక్యత అంశాలపై పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగాన్ని ఉదయభాను ఆసక్తిగా ఆలకించారు. కార్య క్రమంలో రాష్ట్రంలోని





వివిధ జిల్లాలకు చెందిన జనసేన నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని జాతీయ సమైక్యతకు జనసేన పార్టీ కట్టుబాటును చాటిచెప్పారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలు మరియు జాతీయ సమగ్రతకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుం దని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక త్వంలో జనసేన భావజాలాన్ని ప్రజల్లోకి మరిం త బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# ఘనంగా ప్రపంచ వయో వృద్ధుల వేదింపుల నివారణ అవగాహన దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

యవ్వనదశ లో తన శక్తి యుక్తులు అన్నిటిని తమపిల్లల ఎదుగుదల కే వెచ్చించి తమ సుఖ సంతోషాలు ఆ పిల్లల ఉన్నతిలో చూసుకొని మురిసిపోయిన తల్లిదండ్రులు వృద్ధాప్యం లో తమ పిల్లల ఆదరణ కు కరువై పోతున్నారని, ఆరు పదులు వయసు దాటిన లేక అనారోగ్యం పాలైన, గుక్కెడు బువ్వకు, ఆరడుగులనీడకు వెతుకులాడుతున్నారని,ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు అందరూ ఉన్నా ఎవరూ లేని అనాదులుగా మార్చివేస్తున్నాయని,కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా వారిజీవితాలుధైనీయంగా మారుతున్నాయనిఆరు పదులు దాటితే ఇంట్లో ను సమాజం నుంచి వెలివేసినట్లు కాదు వారికి హక్కులు ఉన్నాయని సీనియర్ సిటీజెన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం అన్నారు.జూన్ 15న ప్రపంచ వయో వృద్ధుల వేదింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా ఇంట్లో, సమాజం లో వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, దూషణ, శారీరక, మానసిక లైంగిక వేధింపులు మరియు ఆర్థిక దుర్వినియోగం లాంటివి వివిధ రూపాలలో నిత్యం జరుగుచున్నందున వయో వృద్ధుల భద్రత, శ్రేయస్సు దృష్ట్యా వేధింపులు నివారణ కు తగుచర్యలు తీసుకొనాలని పాలకొల్లు పట్టణం లో ర్యాలీ నిర్వహించి ఎం ఆర్ ఓ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ కి స్థానిక తహసీల్దార్ యడ్ల దుర్గా కిషోర్ ద్వారా వినతి పత్రం సమర్పించడమైనది.తదనంతరం సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘ సభ్యులు దివంగత కీ.శే.అనిశెట్టిఆదియ్యానాయుడు జయంతి సందర్భం పురస్కరించుకొని కుమారుల సౌజన్యం తో విశ్వమానవ వేదిక ఉచిత వృద్ధాశ్రమం లో భోజనాలు, స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమం లో నిత్యావసర దినుసులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి జి. ఎస్. ఎన్. మూర్తి కోశాధికారి డా. పేరిచర్ల సత్య ప్రతాప్ రాజు, ముక్కు బాబు, సలాది సత్యనారాయణ మూర్తి, అనిశెట్టి బొజ్జబాబు, కానూరి ప్రభాకర్ జి బాబు, మల్లుల సురేష్కంచర్ల సూర్య నారాయణ (గౌరి) కంచి సత్యనారాయణ,పిల్లా బాలాజీ, గోపరాజు శేష సత్య నారాయణ( గోపి) కొండ్రేడ్డి సూరిబాబు,గుడాల శ్రీనివాస్, మాఘం బాల కొండలరావు,అత్యం ఆదిశేషారావు, అడ్డాలవాసుదేవ రావు,అల్లూరి లక్ష్మిపతి రాజు,గుబ్బలసత్యనారా యణ,యర్రమిల్లినరసింహరావు, గెద్దాడ పనీంద్రుడు, గోడి మోహన రావు,గంజి రామారావు వి. పాలేశ్వరిదేవి,కొమ్మోజు మధు సూదనరావు పన్నాసనాగేశ్వరరావు అశ్వానీకుమార్, గూడూరికోటేశ్వరరావు,మానెం ధనకొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజరం కెనాల్ వెంబడి అక్రమకట్టడాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**వ్యర్థాలకు కలుషితమౌతున్న నీరు అనారోగ్యాల బారినపశువులు.**



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

ఉప్పుమిల్లి, దుగ్గుదురు కుయ్యేరు గ్రామాల్లోని ప్రధాన పంటకాలువ అయిన ఇంజరం కాలువ గట్టుపై ఆక్రమణలు తొలగింపు కాలుష్య నివారణ కోరుతూ ఆయా గ్రామాల రైతులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.ఈమేరకు సోమవారం ఈ మూడు గ్రామాల పరిధిలో సుమారు 1500 ఎకరాల సాగుకు ప్రధాన ఆధారం 'యర్రపోతవరం నుంచి గొప్పరేపు వరకు ఉన్న వంటకాలువ వెంబడి గత 15 సంవత్సరాలుగా ఈ కాలువ గట్టుపై పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయిని పేర్కొన్నారు.కాలువ గట్టు వెంబడి హటరీటళ్లు, వైన్స్, పాన్ షాపులు, మాంసం దుకాణాలు, పశువుల పాకలు ఇతర అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లావెలిశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటి నుండి వచ్చే వ్యర్థాలను నేరుగా పంట కాలువలోకి వదలడం వల్ల కాలువ పూడికతో నిండిపోతోందని కాలువ పూడికతీత పనులు చేపట్టినప్పుడు ఈ వ్యర్థాలలో గాజు డ్రింక్ సీసాలు, మద్యం సీసాలు వంటివి తగిలి రైతులుకు , కూలీలుకు కాళ్లు, చేతులు తెగి రక్తాలు కారిపోతున్నాయి. ఇలాంటి సందర్భాలు కోకొల్లలు అంతేకాకుండా ఈ చెత్త కారణంగా తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కాలుష్య ప్రభావంతో వంట నీరు కలుషితమై, పంటల నాణ్యత, , దిగుబడి తగ్గడమే కాకుండా, పలశువుల ఆరోగ్యానికి కూడా ముప్పు వాటిల్లుతోంది తెలిపారు.ఉప్పుమిల్లి, దుగ్గుదురు గ్రామాలు చిట్ట చివారిఆయుకట్టు వల్ల, ఆ వ్యర్థాలు అన్ని మా పంట పాలలోకి వస్తున్నాయని,దీనివల్ల భవిష్యత్తులో మా పొలాలు అన్ని భూసారం లేకుండా నిస్సారం అయ్యి పోతాయని ఇప్పటికేఆ ప్రభావం కనబడుతుంది పేర్కొన్నారు. గ్రామాల్లోని చెత్తాచెదారాన్ని కాలువ గట్లపైనే వేస్తూ, వాటిని దంప్యర్థులుగా మారుస్తున్నారని. దీనివల్ల కాలువలు పూర్తిగా కలుషితమై, రైతులు ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు పేర్కొన్నారు. ఈ సమస్యపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా కోరుతున్నామని కోరారు.ఈ సమస్యపై రైతులు ఆక్రమణ కట్టడాలు దుకాణందారులుతో పలుమార్లు, దుకాణందారులు ప్రశ్నిస్తే ఇక్కడే కలుషితమవుతుందా? రాజమండ్రి గోదారి మొదలుకొని మీరు వంటకాలువ కాలుష్యాని అడ్డుకొండి అప్పుడు వరకు మమ్మల్ని అడగకండి అనిచెప్పి మాపై పలు మార్లు గొడవకు దిగుతున్నారని ఫిర్యాదలో పేర్కొన్నారు. ఇటీవల జరుగుతున్న ఆక్రమ దుకాణందారులుతో వాదించడంతో ముందు పాతదుఖనాలు తీయిస్తే మేమూతీస్తామని అంటున్నారని పేర్కొన్నారు. ఇలా ఒకరిని చూసి ఒక్కరు కట్టుకుంటూ పోతే మొత్తం దుకాణాలు కాలువ గట్టు అన్ని దుకాణాలే అయిపోతాయని దీనికంటూ అడ్డుకట్ట వేయాలని కోరారు. ఒకప్పుడు తూర్పుగోదావరి జిల్లా మొత్తం వల్లెలు పచ్చిదనం, ఆహ్లాదంతో నిండిఉండేది. గోదావరి నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఎంతో మనోరంజకంగా ఉండేది. పిల్లలు స్నానాలు, ఈతలు, ఆటలు ఆడుతూ రైతులు పశువులు నిద్రించేస్తు, స్త్రీలు బట్టలు ఉతుకుతూ ఎంతొకొలాహలంగా ఊరి కాలువలు ఉండేవి. మరి ఇప్పుడు ఎందుకు లేవు. కేవలం కాలుష్యమే కారణం. ఇకనైన దయచేసి కాలుష్క నిర్మూలన ఆలోచన చేయండి రైతులు కోరారు.ఈ సమస్యపై స్థానిక అధికారులకు నాయకులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని దీంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు యాళ్ళ రఘు రామ్ ,యాళ్ళ సత్తిరాములు,యాళ్ళ చంటి ,యాళ్ళ సత్తిబాబు,మల్లిపూడి లొవనందికొళ్ళ శామిలు తదితర రైతులు పేర్కొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఐఏఎస్ సోమవారం నూజివీడు పట్టణంలోని ఆర్.ఆర్.పేట అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో అందిస్తున్న అల్పాహార నాణ్యత, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, టిఫిన్ తయారీ, పంపిణీ విధానాన్ని పరిశీలించి ప్రజలకు నాణ్యమైన ఆహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి సేవలపై వివరాలు తెలుసుకుని, నిరంతర పర్యవేక్షణ ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలను కుదించవద్దు



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం.

మండలంలోని పులిరామన్నగూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను కుదించడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తుల ఆందోళన చేపట్టారు. గ్రామస్తులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల గేటుకు తాళాలు వేసి, గేటు ముందు బైటాయించారు. రోడ్డుమీద గ్రామస్తులతో విద్యార్థి ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలను కుదించవద్దు పాత పద్ధతి లోనే పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని వంట వార్పుతో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన పులిరామన్నగూడెం మాజీ ఎంపీటీసీ ఉద్దండం యేసు బాబు మాట్లాడుతూ ప్రభుత్వం కుట్రపూరితంగా గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఎనిమిది,తొమ్మిది, పది తరగతులను ఎత్తివేయడం, మూడు నుంచి ఏడవ తరగతి వరకు కుదించి వేయడం సరి కాదని విమర్శించారు. బుట్టాయిగూడెం వైస్ ఎంపీపీ గుగ్గులోతు మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యార్థులను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోకుండా రేషనలైజేషన్ పేరుతో తరగతులను తగ్గిస్తూ పాఠశాలలను మూసివేసే చర్యలు చేపట్టడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన గ్రామాలలో దగ్గరగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి వీలు లేకుండా 8, 9, 10 తరగతిలో విద్యార్థులను దూరంగా వేరొక చోట పాఠశాలకు తరలించడం దుర్మార్గం అన్నారు.

విద్యార్థులు విద్యకు దూరం అవు తారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో పులిరామన్నగూడెం మాజీ సర్పంచ్ మడి శ్రీరాములు, ఎంపీటీసీ మడకం వెంకటలక్ష్మి, పి వై ఎల్ నాయకులు లక్ష్మీనారాయణ,జాతీయ మానవ హక్కుల నాయకులు పోట్టా మంగరాజు, వార్డు మెంబర్ మూలేం రామ తులసి, గ్రామస్తులు మూలేం రమేష్, సురేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూజివీడులో డ్రైనేజీ పనుల ముసుగులో దోపిడీ?

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణంలో డ్రైనేజీ శుభ్రపరిచే పనుల సందర్భంగా కొందరు కాంట్రాక్ట్ సిబ్బంది, కార్మికులు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని డ్రైనేజీల శుభ్రత కోసం సుమారు రూ.19 లక్షలతో కాంట్రాక్ట్ కేటాయించినప్పటికీ, కొందరు వ్యాపారుల వద్ద నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వ్యాపారుల ఆరోపణల ప్రకారం, షాపుల ముందు ఉన్న సిమెంట్ పలకలను తొలగించకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని, ఇవ్వనివారి వద్ద మాత్రం ఇష్టానుసారంగా పలకలు తీసి అక్కడే వదిలేస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే కాంట్రాక్ట్ నిధులు ఉన్నప్పుడు మళ్లీ వ్యాపారులపై ఆర్థిక భారం ఎందుకు మోపుతున్నారని ప్రశ్నిస్తున్నారు.సామాజికవేత్తల అభిప్రాయం ప్రకారం, ముందస్తు సమాచారం ఇచ్చి, వ్యాపారుల సహకారంతో నిర్ణీత సమయాల్లో డ్రైనేజీ శుభ్రపరిచే పనులు నిర్వహిస్తే ఇలాంటి సమస్యలు తలెత్తవని సూచిస్తున్నారు. అలాగే కాంట్రాక్టర్లు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారా? లేదా అధికారుల ఆశీస్సులతో ఈ వ్యవహారం కొనసాగుతోందా? అనే సందేహాలు కూడా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, పాఠశాలలు ప్రారంభమైన సమయంలో, పట్టణంలో రద్దీ






ఎక్కువగా ఉండే వేళల్లో డ్రైనేజీ పనులు చేపట్టడం వల్ల ట్రాఫిక్ తీవ్రంగా దెబ్బతింటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ చెత్తను ట్రాక్టర్లలో ఎక్కించే సమయంలో రహదారులు పూర్తిగా దిగ్బంధనానికి గురవుతున్నాయని చెబుతున్నారు.వానాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీల శుభ్రత అవసరమే అయినప్పటికీ, ట్రాఫిక్ తక్కువగా ఉండే ఉదయం వేళల్లో లేదా రాత్రి సమయంలో పనులు చేపడితే ప్రజలకుఇబ్బందులు తగ్గుతాయని స్థానికులు సూచిస్తున్నారు.ప్రజల ప్రశ్నలు,కాంట్రాక్ట్ నిధులు ఉన్నప్పుడు వ్యాపారుల నుంచి డబ్బులు ఎందుకు?ట్రాఫిక్ రద్దీ సమయంలోనే పనులు ఎందుకు?పనుల పర్యవేక్షణలో మున్సిపల్ అధికారుల పాత్ర ఏమిటి,ఈ అంశాలపై మున్సిపల్ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీకి అనూహ్యమైన స్పందన

ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి.



చింతలపూడి పట్టణం లో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన రెండేళ్ల కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు చాటిచెప్పేందుకు నిర్వహించిన విజయోత్సవ సభ శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్, పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ముందుగా బోయగూడెం నుంచి విజయోత్సవ ర్యాలీ నీ నిర్వహించారు, నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీకి ప్రజలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారు.నియోజకవర్గం నలు మూలల నుంచి తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఉత్సా హంతో ర్యాలీ విజయోత్సవ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇది కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం

## ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంటిని వదిలి వెళ్ళిన వ్యక్తి గుర్తింపు

ఎస్సై పద్మ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసులో అదృశ్యమైన వ్యక్తిని తడికలపూడి పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై పద్మ చెప్పారు.కామవరపుకోట గ్రామానికి చెందిన గుండుమోగుల దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె భర్త గుండుమోగుల దుర్గాప్రసాద్, తండ్రి సాంబయ్య, వయస్సు 40 సంవత్సరాలు, జూన్11 తేదీన ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో కామవరపుకోట పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయబడినది.కేసు నమోదు అనంతరం పోలీసులు చేపట్టిన గాలింపు చర్యలలో భాగంగా, ఈరోజు విజయవాడ నగరంలో గుండుమోగుల దుర్గాప్రసాద్ ఆచూకీని గుర్తించి అదుపులోకి తీసుకున్నరు. అనంతరం అతనిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా, కుటుంబ ఆర్థిక సమస్యలు మరియు మనస్థాపం కారణంగా ఇంటి నుండి వెళ్లినట్లు తెలిపినాడు.

## భక్తురాలి బంగారు మంగళసూత్రం అప్పగింత

-నిజాయితీ చాటిన వాడపల్లి దేవస్థాన సిబ్బంది.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అధికారులు, సిబ్బంది నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. ప్రదక్షిణలు నిర్వహిస్తున్న సమయంలో జారవిడిచికున్న భక్తురాలి బంగారు మంగళసూత్రాన్ని గుర్తించి, భద్రపరిచి తిరిగి అప్పగించారు. రంగంపేట మండలం పెద్ద దొడ్డిగుంట గ్రామానికి చెందిన కడిం నూకరత్నం అనే భక్తురాలు శనివారం స్వామివారి దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ మాడ వీధుల్లో ప్రదక్షిణలు నిర్వహిస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు మంగళసూత్రం జారిపోయింది. కొంతసేపటి తర్వాత విషయం గుర్తించిన ఆమె ఆలయ సమాచార కేంద్రంలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆలయ సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆలయ పరిసరాల్లో గాలింపు చేపట్టారు. అనంతరం మంగళసూత్రాన్ని గుర్తించి భద్రపరిచి ఆలయ అధికారుల వద్ద ఉంచారు. సోమవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు చేతుల మీదుగా భక్తురాలు కడిం నూకరత్నంకు ఆమె మంగళసూత్రాన్ని తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా తనకు అత్యంత విలువైన మంగళసూత్రాన్ని తిరిగి అప్పగించిన ఆలయ అధికారులు, సిబ్బందికి భక్తురాలు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల వస్తువుల భద్రత విషయంలో ఆలయ సిబ్బంది చూపిన బాధ్యతా యుతమైన వైఖరిపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు మొదలు 19వ తేదీ వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– తాసిల్దార్ శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

ఈనెల 19వ తేదీ వరకు ఎండ తీవ్రత ప్రమాద భరితంగా ఉంటుందని అప్పటివరకు ప్రజలు అవసరానికి మినహా బయటికి రావద్దని తాసిల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉష్ణోగ్రతలు తీవ్రంగాను ప్రమాద భరితంగా మారే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దీనితోపాటు తగు జాగ్రత్తలు తీసుకో వాలని తహసిల్దార్ తెలిపారు.

## ఉండి డిప్యూటీ ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తున్న సి హెచ్ వెంకటరెడ్డికి కొవ్వూరు ఎంపీడీవో గా పదోన్నతి.

-నియామక ఉత్తర్వులు అందించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఆధీనంలో మండల పరిషత్ కార్యాలయం , ఉండి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్. వెంకట రెడ్డికి పదోన్నతి కల్పిస్తూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొవ్వూరుగా నియామక ఉత్తర్వులను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అందజేశారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పదోన్నతి పొందిన వెంకట రెడ్డితమ అనుభవం, నిబద్ధతతో కొవ్వూరు మండల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికా పి. జగదాంబ , పరిపాలనాధికారి కె.వి. జాన్సన్ పదోన్నతి పొందిన అధికారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ సమైక్యవాదం కార్యక్రమంలో పాల్గొన్న బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టిన "జాతీయ సమైక్యత కోసం సేన ప్రస్థానం" కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .దేశ రాజధాని ఢిల్లీ లో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత కోసం సేన ప్రస్థానం కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ భావజాల పరిరక్షణ లక్ష్యంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, దేశ సమైక్యత మరియు జాతీయత భావనను బలోపేతం చేయాలనే సంకల్పంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సామాజిక సామరస్యం, జాతీయ ఏకత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 18,19 తేదీల్లో నమ్మకం సభలను విజయవంతం చేద్దాం

-మంత్రి నిమ్మల రామానాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, కూటమి ప్రభుత్వం రెండేళు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ఆధ్వర్యంలో ఈనెల 18,19 తేదీల్లో జరగబోయే నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమ సభల్లో పాల్గొని విజయవంతం చేద్దామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో ముఖ్య కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 18వ తేదీన పాలకొల్లులో నియోజకవర్గ స్థాయిలో జరుగుతుందన్నారు. పూలపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి కూటమి శ్రేణులతో ర్యాలీగా రైల్వే గేట్ సెంటర్, లాకుల ప్రాంతం, కెనాల్ రోడ్డు, పెద్ద గోపురం సెంటర్, ఎడ్ల బజార్ ప్రాంతం, పెనుమదం రోడ్డు గుండా బ్రాడీపేట బైపాస్ రోడ్డు రామచంద్ర గార్డెన్ ప్రాంతానికి చేరుకుంటామన్నారు. అక్కడ సభను నిర్వహిస్తామని చెప్పారు. 19వ తేదీన భీమవరంలో జిల్లా స్థాయిలో జరుగుతుందని, ముఖ్య నాయకులు పాల్గొనాలని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకు వెళుతున్నారని , అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబుకు తోడుగా పవన్ కళ్యాణ్ ఈ ఇరువురికి అండగా మోడీ ముగ్గురు కలయికతో సుపరిపాలన సాగుతుందన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని చిన్నబిన్నం చేసి ఆర్థిక పరిస్థితిని అప్పుల పాలు చేసిన గొడ్డలి పార్టీ ప్రభుత్వం అరాచకాన్ని, విధ్వంసాన్ని సృష్టించింది అన్నారు. నాడు రాక్షస పాలన జరిగితే నేడు మంచి పాలన జరుగుతుందని ప్రజలందరూ ఆశీర్వదించేలా మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెచ్చెట్టి వెంకట నరసింహారావు ( బాబు)గండేటి వెంకటేశ్వరరావు, మామిడి శెట్టి పెద్దిరాజు, పాముల రజనీ కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఉన్నమట్ల కబర్ధి, బోనం వెంకట నరసయ్య, జక్కంపూడి కుమార్, తుల రామలింగేశ్వరరావు, వర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో కీలక భాగస్వాములుకండి..

- దోషరహిత ఓటర్ల జాబితాకు విశిష్ట కార్యక్రమం
- జిల్లాలో ప్రారంభమైన ఇంటింటి సర్వే ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**



ఎన్నికల వ్యవస్థ పరిఢవిల్లేందుకు దోషరహిత ఓటర్ల జాబితా కీలకమని.. ఇందుకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రజలు కీలకభాగస్వాములై, కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలని, జిల్లా వ్యాప్తంగా సోమవారం బీఎల్‌వోల ఇంటింటి సందర్శన కీలక దశ ప్రారంభమైందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా జులై 14వ తేదీ వరకు బీఎల్‌వోలు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్‌లు) అందిస్తారని.. నింపిన వాటిని తిరిగి సేకరిస్తారని, ఇందుకు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లనున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరిగేందుకు అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,792 మంది బీఎల్‌వోలు ఉన్నారని.. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఇవ్వాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో ఓటర్లకు బీఎల్‌వోలు సహకరిస్తారన్నారు. ఇంటింటి సర్వే ముగిసిన అనంతరం జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అబ్జెక్షన్ల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చైతన్యవంతంగా కార్యక్రమంలో పాల్గొని బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలన్నదే వైకాపా లక్ష్యం

-ఇంటింటికి వెళ్లి ఓట్లు తనికి చేసిన బిఎల్ఓ, వైకాపా నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల**

పులివెందుల పట్టణంలోని 83 పోలింగ్ బూత్ లో బి ఎల్ ఓ , వైకాపా నాయకులు మధుసూదన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రమౌళి లు సోమవారం ఇంటింటికి వెళ్లి ఓట్లను వారి ఓట్లు ఓటర్ లిస్టులో ఉన్నాయా, లేవా అని తనిఖీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓట్లు ఓటర్ లిస్టులో ఉండే విధంగా చూడాలన్నదే వైకాపా లక్ష్యం అన్నారు. ఎవరైనా ఓట్లు లేకుండా బి ఎల్ వోలు వచ్చినప్పు డు వారి ఓట్లను ఎక్కించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ కు ఎరిమిలేషన్ ఫామ్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఫోటోను కూడా కచ్చితంగా ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాల నిండిన వారి ఓట్లు కూడా ఎక్కించడం జరుగుతుందన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటలు

- **2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఆహ్వానం.**
- **నాలుగు దశాబ్దాలుగా నాణ్యమైన విద్య అందిస్తున్న విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల.**





**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

గ్రామీణ, పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందిస్తున్న కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం విద్యార్థులను ఆహ్వానిస్తోంది. 1979లో స్థాపించబడిన ఈ విద్యాసంస్థ గత 47 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తూ విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం కళాశాలలో బీఏ (ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీకాం జనరల్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, జువాలజీ, మ్యాథమెటిక్స్ తదితర ఎనిమిది సబ్జెక్టుల్లో సింగిల్ మేజర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సాధారణ తరగతులతో పాటు డిజిటల్ క్లాసులు, కెరీర్ గైడెన్స్, పోటీ పరీక్షల కోచింగ్, పీజీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ, ప్రత్యేక స్టడీ అవర్స్, ఉచిత ఫైనల్ పరీక్షలు నిర్వహించడం కళాశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. విద్యార్థుల సమగ్ర వికాసానికి క్లాస్‌రూమ్ సెమినార్లు, డిబేట్లు, గ్రూప్ డిస్కషన్లు, పోస్టర్ ప్రదర్శనలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేస్తూ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులు, పరిశ్రమలలో శిక్షణ, ప్రాక్టికల్ ట్రైనింగ్ అవకాశాలు కల్పిస్తున్నారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత ఆన్‌లైన్ కోర్సులు, వివిధ విభాగాల ద్వారా సర్టిఫికేట్ కోర్సులు నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. కళాశాలలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్, సురక్షిత తాగునీటి సదుపాయం, విశాలమైన గ్రంథాలయం, రీడింగ్ రూమ్, యోగా తరగతులు, క్రీడా శిక్షణ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. 16 వేలకుపైగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది.

**తల్లిదండ్రులతో నిరంతర అనుసంధానం**

టీచర్-పేరెంట్ సమావేశాలు, మెంటార్‌షిప్ విధానం ద్వారా విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు. స్టడీ ప్రాజెక్టులు, ఫీల్డ్ విజిట్ల ద్వారా విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర. ఎన్‌ఎస్‌ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్ఆర్‌సీ) ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, జాతీయ మహిళా దినోత్సవం, సంక్రాంతి సంబరాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. పెద్దిరాజు విజ్ఞప్తి చేశారు.

## భద్రమైన భారతావని సృష్టికర్త ప్రధాని నరేంద్ర మోదీ

- **పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**
- **వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాని మోదీ సుపరిపాలన.. దేశాభివృద్ధే జనసేనాని పవన్ కళ్యాణ్ ధ్యేయమని పేర్కొన్న మంత్రి దుర్గేష్**
- **ప్రధాని మోదీ, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలలో, ఆలోచనల్లో అద్భుత సారూప్యత ఉందని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**





**ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి/ఢిల్లీ**

'వికసిత్ భారత్ నినాదంతో, సుస్థిర అభివృద్ధి ప్రస్థానంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వేసిన అడుగులు ఈ రోజు పూర్తి భద్రతతో కూడిన సురక్షిత భారతావనిని ఆవిష్కరించాయని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన "సేన ప్రస్థానం" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మెన్లు మరియు పార్టీకి చెందిన వివిధ రాష్ట్రాల నాయకులతో కలిసి ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ ను సందర్శించి దేశ రక్షణకై ప్రాణాలర్పించిన వీరజవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. సుపరిపాలన, సాధికారత ప్రధాని మోదీ ఆయుధాలని కొనియాడారు. ప్రధాని మోదీ హయాంలో గడచిన 12 ఏళ్లలో దేశంలో శాంతి భద్రతలు అద్భుతంగా పునరుద్ధరించబడ్డాయన్నారు. బహు ముఖ ప్రగతి దిశగా ప్రణాళికలు రూపొందిస్తూ, రైతులు, మహిళలు, యువతకి సమప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాల ఫలంగా స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే నాటికి భారత దేశాన్ని అన్ని రంగాల్లో నంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్ 2047కి శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రతి పౌరుడి ఆర్థిక ప్రగతి లక్ష్యంగా ముందడుగు వేశారని అన్నారు.. ప్రధాని మోదీ పాలనలో డిజిటలైజేన్ లో ప్రపంచంలో అగ్రగామిగా పురోగమిస్తున్నామని, ఆయన అడుగు జాడల్లో జాతీయ వాదం దిశగా జనసేనాని పవన్ కళ్యాణ్ వేసిన అడుగులు అద్భుతం అని అభివర్ణించారు. గడచిన 12 ఏళ్ల ప్రధాని మోదీ పాలన అద్భుతమని, అద్భుత సైద్ధాంతిక బలంతో ప్రజల చేతిలో అధికారం ఉండాలన్న లక్ష్యంతో పార్టీని పవన్ కళ్యాణ్ ముందుకు తీసుకువెళ్లిన అంశాల్లో ఇరువురు నేతల సారుప్యత ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి.. దేశం అభివృద్ధి చెందాలి.. ప్రజలు అభివృద్ధి చెందాలి. అదే సమయంలో ప్రతి ఒక్కరిలో మనమంతా భారతీయులం అన్న భావం పెంపొందాలన్న జాతీయ వాదాన్ని నిలబెట్టిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని మంత్రి దుర్గేష్ అన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- **జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
- **ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిగా సమావేశం నిర్వహణ**



**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**

జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వివిధ ఉద్యోగ సంఘాల నేతలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను, అభిప్రాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు 92 అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా ఏఎన్ఎం (గ్రేడ్-3)లపై పని ఒత్తిడి, అన్ని శాఖల్లో నాలుగో తరగతి ఉద్యోగ ఖాళీల భర్తీ, ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ పటిష్ట అమలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం, అర్హులైన వారికి కారుణ్య నియామకాలు, సరైన విచారణ లేకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం, జిల్లాస్థాయిలో క్రీడల నిర్వహణ, బస్సు డిపోల్లో మహిళా ఉద్యోగులకు సౌకర్యాల కల్పన తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ అనేది ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సామరస్య పూర్వకమైన సంబంధాలను పెంపొందించడానికి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటైన ఒక అధికారిక వేదికని.. ఉద్యోగుల సమస్యలపై చర్చించి పరిష్కారాలను కనుగొనడానికి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మిగిలిన అంశాలను సమావేశ మినిట్స్ రూపంలో రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్‌వో లక్ష్మీనరసింహంతో పాటు ఏపీ ఎన్‌జీజీవోస్ అసోసియేషన్, స్టేట్ టీచర్స్ యూనియన్, ఏపీ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఏపీ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్, ఏపీ టీచర్స్ ఫెడరేషన్-1938, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఏపీ గవర్నమెంట్ వెహికల్స్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్, ఆల్ ఏపీ గవర్నమెంట్ క్లాస్ - 4 ఎంప్లాయీస్ సెంట్రల్ అసోసియేషన్, ఏపీ కోపరేటివ్ సర్వీస్ అసోసియేషన్, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేష న్, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియే షన్, ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యునిటీ అసోసియేషన్, ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

## ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా నిర్వహించండి


- **తహశీల్దార్ మధుసూదన్ రావు.**
- **పీ జి ఆర్ ఎస్ లో సమస్యలపై 10 వినతులు**
- **స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశం.**



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ) కార్యక్రమాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా చేపట్టాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలకు బి ఎల్ ఏ లు, తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓ లతో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లు 2022 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసి ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలకు చెందిన బి ఎల్ ఎ లు కూడా ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన కొత్తవారికి ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పది సమస్యలపై ప్రజలు ఎన్నికలు సమర్పించారని ఆయన తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పులిరాం సింగ్, ఎంఈఓ లు వి మార్కండేయ నాయుడు, జయ వేలు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, డిప్యూటీ తహశీల్దార్లుఎం అన్వర్ భాష, అమృత, వీఆర్వో శ్రీనివాసులు, ప్రదీప్ నాయుడు, రాజశేఖర్, నరసింహులు, మల్లికార్జున్ రెడ్డి, ఝాన్సీ రాణి, వెంకటరమణ, వంశీకృష్ణ, బిఎల్వోలు, బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేష్ ను పరామర్శించిన జనసేన నాయకులు దండి నరేంద్ర



**ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్**

జనసేన పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న హార్డ్‌కోర్ జనసేన నాయకుడు బొమ్మి వెంకటరమణ తండ్రి వెంకటేష్ గుండెపోటుకు గురై తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిసి, వెంటనే ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులు (బొమ్మి బుజ్జమ్మ)మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నాము.ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స సానుకూలంగా కొనసాగుతోంది. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అవసరమైన అనుమతులు పూర్తయిన వెంటనే ఒకటి లేదా రెండు రోజుల్లో శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు.బొమ్మి వెంకటేష్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, వారి కుటుంబానికి జనసేన పార్టీ తరఫున పూర్తి సహకారం వుంటుంది అని చెప్పడం జరిగింది.జనసేన పార్టీ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, ఒక కుటుంబం. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి జనసైనిక్ కుటుంబానికి అవసరమైన ప్రతి సందర్భంలో అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను. శ్రీ కాళహస్తి జనసేన ముఖ్య నాయకులు ధన, రవి, భాను, చందు, జయ శంకర్ పాల్గొన్నారు.

## ఇన్నోవా వాహనంతో 8 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**సిద్ధవటం**

సిద్ధవటం బీటు పరిధిలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన దాడుల్లో ఇన్నోవా వాహనంతో పాటు 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ బి. కళావతి తెలిపారు. కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు నల్లబండల రస్తా ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు తరలిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించగా, నిందితులు పరారయ్యారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న దుంగలు, వాహనాన్ని అటవీశాఖ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ దాడుల్లో డిప్యూటీ రేంజర్ మక్తర్ బాషా, సెక్షన్ ఆఫీసర్ సురేష్ బాషా, ఎఫ్‌బీఓ ఆది విశ్వనాథ్, ఏబీఓ హైమావతి తదితరులు పాల్గొన్నారు.